మన సమగ్ర

ప్రజావాణి

RNI NO:TGTEL/25/A5443

తెలుగు డైలీ

MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY

రాజన్న సిరిసిల్ల	బుధవారం	29.07.2026	సంపుటి : 01	సంచిక : 208	పేజీలు : 12	వెల : 2/-
RAJANNA SIRICILLA	WEDNESDAY	29.07.2026	Volume : 01	Issue :208	Pages : 12	Cost : 2/-

ప్రశ్నపత్రాల లీకేజీలకు కారకులను
కఠినంగా శిక్షించాలి

- అప్పట్లో గ్లోబరీనాపై చర్యలు తీసుకోకపోవడంతో సమస్య
- గ్లోబరీనా అక్రమాలు సీబీఎస్ఈకీ విస్తరించాయి
- కేసీఆర్ పెట్టిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ.8 వేల కోట్లు
- ఇకనుంచి సకాలంలో ఫీజుల చెల్లింపునకు చర్యలు
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడి

న్యూఢిల్లీ,జూలై 28): ప్రశ్నపత్రాల లీకేజీలకు కారణమైన వాళ్లను కఠినంగా శిక్షించాలని ముఖ్యమంత్రి .రేవంత్ రెడ్డి అన్నారు. పరీక్షలను ఆన్‌లైన్‌లో నిర్వహించినప్పుడు పెద్దగా సమస్యలు లేవని, ఆఫ్‌లైన్‌లో నిర్వహించినప్పుడే సమస్యలు వస్తున్నాయన్నారు. కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను కలిసిన అనంతరం సీఎం రేవంత్ రెడ్డి విలేకరులతో మాట్లాడారు. అనుమతి లేకుండానే దేశంలో కోచింగ్ కేంద్రాలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయని, అవి ప్రశ్నాపత్రాలు లీక్ అవ్వడానికి వేదికలుగా మారుతు న్నాయని సీఎం విమర్శించారు. ఈ విషయంలోజాతీయస్థాయిలో ఒక విధానాన్ని రూపొందించాల్సిన అవసరమున్నదని సీఎం అభిప్రాయపడ్డారు. యూనివర్సిటీల మీద ఆధిపత్యం చెలాయించాలనే ప్రయత్నాన్ని కేంద్రం మానుకోవాలని సీఎం సూచించారు. విద్యను వీలైనంతవరకు రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోనే ఉంచితే తప్పిదాలకు అవకాశం తక్కువగా ఉంటుందని, ఈ అంశంపై పార్లమెంట్ చర్చ జరగాల్సి ఉందన్నారు. సభలో చర్చ జరిగితే రాహుల్ గాంధీ అన్ని అంశాలపై మాట్లాడతారని సీఎం తెలిపారు. ప్రశ్నా పత్రాలలీకేజీల నివారణకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం చేసే చట్టాన్ని

మిగతా2లో...

2లో

హామీల అమలులో కమిటీలదే కీలక పాత్ర

- హామీలు అమలయ్యేలా చూడాల్సిన బాధ్యత వారితే
- హామీల అమలు కమిటీల సమావేశంలో స్పీకర్ ప్రసాద్ కుమార్

భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి

- జిల్లా కలెక్టర్లతో సి.ఎస్ టెలీ కాన్ఫరెన్స్

2లో

నిరసనకారులపై
చర్యలు వద్దు

- మైనర్లు, నేరచరిత లేని వారిని వదిలేయండి
- విద్యార్థులపై ఎలాంటి కఠిన చర్యలు తీసుకోవద్దని ఆదేశం

న్యూఢిల్లీ,జూలై 28 : పరీక్ష పేపర్ లీకేజీలపై దేశవ్యాప్తంగా జరిగిన నిరసనల్లో అరెస్టయిన విద్యార్థుల విషయంలో సుప్రీంకోర్టు మంగళవారం కీలక ఆదేశాలు జారీ చేసింది. 18 ఏళ్లలోపు మైనర్లు, అలాగే ఎలాంటి నేరచరిత్ర లేని విద్యార్థులను వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది. కాక్రోచ్ జనతా పార్టీ నేతృత్వంలో ఢిల్లీలోని జంతర్ మంతర్ సహా పలు రాష్ట్రాల్లో జరిగిన ఆందోళనల్లో పాల్గొన్న విద్యార్థులపై నమోదైన ఎఫ్ఐఆర్‌లకు సంబంధించి, వారిపై ఎలాంటి కఠిన చర్యలు తీసుకోవద్దని అత్యున్నత న్యాయస్థానం తన తాత్కాలిక ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది నీట్ పరీక్ష పేపర్ లీక్ అంశంపై దేశవ్యాప్తంగా సాగిన నిరసనల సమయంలో, విద్యార్థులపై పోలీసులు జరిపిన లాఠీఛార్జ్, దౌర్జన్యాలపై సుప్రీంకోర్టు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ ఘటనలకు మిగతా2లో...

రైతుకు సాంకేతికత చేరవేయడమే లక్ష్యం

- వందఎపిసోడ్లు పూర్తి చేసుకున్న రైతునేస్తం
- వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

హైదరాబాద్,జూలై 28 : రైతు చెంతకు నూతన సాంకేతికతే 'రైతునేస్తం' లక్ష్యమని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మిగతా2లో...

పరీక్షల సంస్కరణల బిల్లుకు మద్దతు ఇస్తాం

- గతంలో జరిగిన తప్పులపై వివరణ ఇవ్వాల్సిందే
- మహిళా బిల్లుతో డీలిమిటేషన్ చేర్చి గందరగోళం చేస్తున్నారు
- అధికారంలోకి రాగానే హైడ్రాను బంగాళాఖాతంలో వేస్తాం
- మీడియా సమావేశంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్

న్యూఢిల్లీ,జూలై 28 : మంచి ఉద్దేశంతో పరీక్షల సంస్కరణల బిల్లు తీసుకొస్తే బీఆర్ఎస్ మద్దతు ఇచ్చి స్వాగతి స్తుందని ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ స్పష్టం చేశారు. మంగళవారం న్యూఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కొత్త బిల్లులు తీసుకు రావడానికి ముందు గత తప్పుల నుంచి ఏమి నేర్చుకుందో ప్రజలకు చెప్పాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఎన్డీయే ప్రభుత్వ హయాంలో ఐదుసార్లు పేపర్ లీకలు జరిగాయని.. అందులో ధర్మేంద్ర ప్రధాన్ విద్యాశాఖ మంత్రిగా మూడుసార్లు జరిగాయని మిగతా2లో...

లీక్ నిందితుల్ని శిక్షించాలి

● కోచింగ్ సెంటర్లపై దేశవ్యాప్త విధానం ఉండాలి ● యూనివర్సిటీలపై కేంద్రం ఆధిపత్యం వద్దు ● 'విద్య' రాష్ట్రాల పరిధిలోనే ఉండాలి ● కేంద్రం దాన్ని గుంజుకునే ప్రయత్నాలు మానాలి ● అధికారుల నియామకం రాష్ట్ర ప్రభుత్వ విచక్షణాధికారం ● ఢిల్లీలో మీడియాతో సీఎం ఏ రేవంత్ రెడ్డి ● 11.56 లక్షల ఇండ్లు ఇవ్వండి ● వీబీ గ్రామ్‌జీలో పది కొత్త పనులు చేర్చండి : కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌తో భేటీలో సీఎం విజ్ఞప్తి

హైదరాబాద్,జూలై 28 : ప్రశ్న పత్రాల లీకేజీలకు కారణమైనవాళ్లను కఠినంగా శిక్షించాలని ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. పరీక్షలను ఆన్‌లైన్‌లో నిర్వహిం చినప్పుడు పెద్దగా సమస్య లు లేవని, ఆఫ్‌లైన్ లోనే సమస్యలు వస్తున్నాయని అభిప్రాయ పడ్డారు. మంగళవారం ఢిల్లీలో కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను కలిసిన అనంతరం అక్కడే ఆయన విలేకరులతో మాట్లాడారు. అనుమతి లేకుండానే దేశంలో కోచింగ్ కేంద్రాలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నా యని, అవి ప్రశ్నాపత్రాలు లీక్ అవ్వడానికి వేదికలుగా మారుతున్నాయని చెప్పారు. దీనిపై జాతీయ స్థాయిలో ఒక విధానాన్ని

మిగతా2లో...

భూ వివాదాల్లేని తెలంగాణ నిర్మాణంలో
రీ–సర్వే కీలక ఘట్టం

● ప్రజలకు పూర్తి అవగాహన కల్పిస్తూ గ్రామసభలు నిర్వహించాలి ● రీసర్వేకు కలెక్టర్లు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి ● నిర్ధేశిరచిన గడువులోగా రీసర్వే పూర్తి చేయాలి ● అధికారులకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశం

హైదరాబాద్,జూలై 28 : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భూముల రీ–సర్వే కార్యక్రమాన్ని అత్యంత ప్రాధాన్యతతో అమలు చేసి, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార / పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు ప్రతి భూమికి స్పష్టమైన హద్దులు, ప్రతి సర్వే నంబర్‌కు భూదార్ మిగతా2లో...

ప్రశ్నపత్రాల లీకేజీలకు కారకులను కఠినంగా శిక్షించాలి

(మొదటి పేజీ తరువాయి)

చూసి తర్వాత రాష్ట్రంలో ఏం చేయాలనేదిచూస్తామని సీఎం ఒక ప్రశ్నకుబదులిచ్చారు. యూపీఎస్సీ విధానంలో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ప్రక్షాళన చేసి నియామకాలు చేపట్టడంతోనే తాము పారదర్శకంగా పరీక్షలను నిర్వహించామని సీఎం తెలిపారు. విద్యార్థులకు నష్టం వాటిల్లకుండా, వారికి నమ్మకం, విశ్వాసం కలిగించేలా పారదర్శకంగా పరీక్షలు నిర్వహిస్తున్నట్లు సీఎం చెప్పారు. గ్లోబరీనావటి సంస్థలు నాడు అక్రమాలకు పాల్పడినా గత ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడంతో వాళ్లు సీబీఎస్‌ఈ పరీక్షలవరకు విస్తరించి, వాటిని గందరగోళంచేశారని సీఎం విమర్శించారు. ఇలాంటి సంస్థల పట్ల కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని సీఎం తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు, ఉపాధి పనుల విషయంలో సమస్యలను కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ దృష్టికి తీసుకెళ్లామని, వాటి పరిష్కారానికి కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. తెలంగాణలోపరిస్థితుల పరి శీలనకు క్షేత్రస్థాయి పర్యటనకు రావాలని కేంద్ర మంత్రిని ఆహ్వానించినట్లు సీఎం తెలిపారు. ఫీజురీయింబర్స్‌మెంట్ కు సంబంధించి కేసీఆర్ ప్రభుత్వం రూ.8వేల కోట్లను బకాయిలను పెట్టి పోయిందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఎలాంటి వసతులు లేకుండా, దొంగ లెక్కలు చూపించి ఫీజు రీయింబర్స్‌మెంట్‌కొట్టేయాలనుకునే సంస్థలమీద విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విచారణ సాగుతోందని సీఎం తెలిపారు. సక్రమంగా ఉన్న వాళ్లకు బకాయిలుచెల్లిస్తామని ఓ ప్రశ్నకు సీఎం బదులిచ్చారు. కేసీఆర్ పెట్టిన బకాయిలే తమకు భారంగా మారాయన్నారు. తాము ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వడం లేదన్నట్లుగా, మా ప్రభుత్వం కారణమన్నట్లుగా బీఆర్ఎస్ భ్రమలు కల్పించే ప్రయత్నం చేస్తోందని, దానికి బీజేపీవంతపాడుతోందని సీఎం మండిపడ్డారు. ఆంధ్రప్రదేశ్‌లో ఫీజు బకాయిలపై బీజేపీ ఎంపీ ఆర్.కృష్ణయ్య ఎందుకు మాట్లాడడం లేదని సీఎం ప్రశ్నించారు. కూటమిప్రభుత్వం ఉన్న ఏపీలో 100 శాతం ఫీజు రీయింబర్స్‌మెంట్ చేయించిన తర్వాత తెలంగాణలో డిమాండ్ చేస్తే బాగుంటుందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, రామచందర్‌రావు, ఆర్.కృష్ణయ్యలకు సూచిస్తున్ ట్లు సీఎం తెలిపారు. గత ప్రభుత్వం బకాయిలే తమకు భారంగా మారాయని, అయినా అన్ని సమస్యలు పరిష్కరించే ప్రయత్నం చేస్తున్నామని సీఎం అన్నారు. భవిష్యత్తులో ఏ సంవత్సరానికి సంబంధించిన ఫీజుల మొత్తం అదే సంవత్సరంలో పూర్తిగా చెల్లిస్తామని, అడ్వాన్స్‌డ్‌గా బ్యాంక్ ఖాతాల్లో వేస్తామని సీఎం తెలిపారు. రాష్ట్రంలో ప్రతి సంవత్సరం రూ.2,200 నుంచి రూ.2,400 కోట్లు ఫీజు రీయింబర్స్‌మెంట్‌కుఅవసరమవుతాయని సీఎం అన్నారు. క్రమంతప్పకుండా వాటిని చెల్లించేందుకు తమప్రభుత్వం ప్రణాళికలు రచించుకుందని, భవిష్యత్తులో ఫీజు రీయింబర్స్‌మెంట్ సమస్య రాష్ట్రంలో ఉండదని సీఎం స్పష్టం చేశారు.

హామీల అమలులో కమిటీలదే కీలక పాత్ర

హైదరాబాద్,జూలై 28 : పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రభుత్వ హామీల అమలు కమిటీల పాత్ర చాలా గొప్పదని శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. శాసనసభ సమావేశాల సందర్భంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసే విదంగా చూడాల్సిన బాధ్యత హామీల కమిటీదని అన్నారు.

ఆవిధంగా పనిచేయా లని సూచిస్తున్నాను.

నియామాల కమిటీ శాసనసభ సక్రమమైన, సమర్థవంతమైన ,ప్రజాస్వామ్య బద్ధమైన నిర్వాహణలో అత్యంత కీలకమైన పాత్రను పోషిస్తుం దన్నారు.

శాసనసభ భవనంలోని స్పీకర్ ఛాంబర్ లో మంగళవారం శాసనసభ ప్రభుత్వ హామీల అమలు కమిటీ , శాసనసభ యొక్క నియమాల కమిటీ , శాసనసభ యొక్క నైతిక విలువల కమిటీల ప్రారంభ సమావేశం జరిగింది.

శాసన సభాపతిగడ్డం ప్రసాద్ కుమార్ , శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, శాసనసభ హామీల అమలు కమిటీ చైర్మన్ పటోళ్ల సంజీవరెడ్డి, సభ్యులు జె. అనిరుధ్ రెడ్డి, జారే ఆదినారాయణలు హాజరయ్యారు.

రూల్స్ కమిటీ సమావేశానికి కమిటీ సభ్యులు దానం నాగేందర్, తూడి మెఘారెడ్డి, భూక్యా మురళి నాయక్, హాజరయ్యారు.

శాసనసభ నైతిక విలువల కమిటీ చైర్మన్ రేవూరి ప్రకాష్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో సభ్యులు జి. మధుసూదన్ రెడ్డి ,కౌన్సిల్ సెక్రటరీ డా. వి నరసింహా చార్యులు, అసెంబ్లీ సెక్రటరీ రేండ్ల తిరుపతి పాల్గొన్నారు.

రాగద్వేషాలకు అతీతంగా, నిష్పక్షపాతంగా కమిటీలు పనిచేయాలి. శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు మాట్లాడుతూ...శాసనసభలో సభ్యులకు మొదటిగా ఇచ్చేది రూల్స్ బుక్, దానికి అనుగుణంగా స్పీకర్ శాసనసభను నడుపుతారని అన్నారు. సభలో నియమాలను పాటించే విదంగా చూడడంతో పాటుగా, సభ హుందాతనాన్ని కాపాడడంలో విలువల కమిటీది కీలక పాత్ర అన్నారు.

లీక్ నిందితుల్ని శిక్షించాలి

(మొదటి పేజీ తరువాయి)

రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు. యూనివర్సిటీల మీద ఆధిపత్యం చెలాయించాలనే ప్రయత్నాన్ని కేంద్ర ప్రభుత్వం మానుకోవాలని హెచ్చరించారు. విద్యను వీలైనంతవరకు రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోనే ఉంచితే తప్పిదాలకు అవకాశం తక్కువగా ఉంటుందనీ, దీనిపై పార్లమెంట్‌లో చర్చ జరగాల్సి ఉందన్నారు. సభలో చర్చ జరిగితే రాహుల్ గాంధీ అన్ని అంశాలపై మాట్లాడతారని తెలిపారు. ప్రశ్నాపత్రాల లీకేజీల నివారణకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం చేసే చట్టాన్ని చూసిన తర్వాత రాష్ట్రంలో ఏం చేయాలో నిర్ణయం తీసుకుంటామన్నారు. యూపీఎస్సీ విధానంలో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ప్రక్షాళన చేసి నియామకాలు చేపట్టడం వల్లే తాము రాష్ట్రంలో పారదర్శకంగా పరీక్షలను నిర్వహించామని వివరించారు. విద్యార్థులకు నష్టం వాటిల్లకుండా, వారికి నమ్మకం, విశ్వాసం కలిగించేలా పారదర్శకంగా పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. గతంలో ఇంటర్ సహా పలు పరీక్షా పేపర్ల లీకేజీలతో సంబంధం ఉన్న గ్లోబరీనా వంటి సంస్థలపై ఆనాటి సీఎం కేసీఆర్ ఎలాంటి చర్యలు తీసుకోలేదనీ, దాని ఫలితంగా ఇప్పుడు ఆ అక్రమాలు సీబీఎస్‌ఈ పరీక్షల వరకు విస్తరించాయని విమర్శించారు. అలాంటి సంస్థల పట్ల కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు.

క్షేత్రస్థాయి పరిశీలనకు రండి : కేంద్ర మంత్రికి సీఎం ఆహ్వానం

ఇందిరమ్మ ఇండ్లు, ఉపాధి పనుల విషయంలో సమస్యలను కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ దృష్టికి తీసుకెళ్లామని, వాటి పరిష్కారానికి ఆయన సానుకూలంగా స్పందించారని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. తెలంగాణలో పరిస్థితుల పరిశీలనకు క్షేత్రస్థాయి పర్యటనకు రావాలని తాను కేంద్ర మంత్రిని ఆహ్వానించానని తెలిపారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ కు సంబంధించి గత కేసీఆర్ ప్రభుత్వం రూ.8వేల కోట్లను బకాయిలను పెట్టి పోయిందని తెలిపారు. ఎలాంటి వసతులు లేకుండా, దొంగ లెక్కలు చూపించి ఫీజు రీయింబర్స్‌మెంట్ కొట్టేయాలనుకునే సంస్థలపై విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విచారణ సాగుతోందని తెలిపారు. సక్రమంగా ఉన్నవాళ్లకు బకాయిలు చెల్లిస్తామని ఓ ప్రశ్నకు సీఎం బదులిచ్చారు. కేసీఆర్ పెట్టిన బకాయిలే తమకు భారంగా మారాయన్నారు. తాము ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వడం లేదన్నట్లుగా, తమ ప్రభుత్వం కారణమన్నట్లుగా బీఆర్ఎస్ భ్రమలు కల్పించే ప్రయత్నం చేస్తోందని, దానికి బీజేపీ వంతపాడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. **ఏపీలో కోరండి** కూటమి ప్రభుత్వం ఉన్న ఆంధ్రప్రదేశ్‌లో 100 శాతం ఫీజు రీయింబర్స్‌మెంట్ చేయించిన తర్వాత తెలంగాణలో డిమాండ్ చేస్తే బాగుంటుందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు కే రామచందర్‌రావు, ఆర్.కృష్ణయ్యలకు సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. గత ప్రభుత్వ బకాయిలే తమకు భారంగా మారాయని, అయినా అన్ని సమస్యల్ని పరిష్కరించే ప్రయత్నం.

పరీక్షల సంస్కరణల బిల్లుకు మద్దతు ఇస్తాం

(మొదటి పేజీ తరువాయి)

వివరించారు. ప్రస్తుతం దేశానికి జవాబుదారీతనం, పారదర్శకత , దీర్ఘకాలిక సంస్కరణలు అవసరమని పేర్కొన్నారు. డా. కె. రాధాకృష్ణన్ కమిటీ సిఫార్సుల అమలు ఏమైందో చెప్పాలని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అలాగే నందన్ నీలేకని కమిటీ ఏర్పాటును స్వాగతిస్తున్నామని చెప్పుకొచ్చారు. మహిళా రిజర్వేషన్ బిల్లు ఇప్పటికే పార్లమెంట్ ఆమోదించింది.. అయితే దానిని డీలిమిటేషన్‌తో ముడిపెట్టి రాజకీయ గందరగోళం సృష్టించారని విమర్శించారు. డీలిమిటేషన్‌పై ఇప్పటివరకు ప్రభుత్వం ప్రత్యేక బిల్లు తీసుకు రాలేదని వివరించారు. అందుకు ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టం ఉదాహరణ అని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం-2014 ప్రకారం ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో లోక్‌సభ స్థానాలు పెంచాలని చట్టంలో ఉన్నప్పటికీ, 12 ఏళ్లుగా అవి అమలు కాలేదన్నారు. పార్లమెంట్ ఆమోదించిన చట్టాన్నే అమలు చేయని ప్రభుత్వం.. కొత్త హామీలను ప్రజలు ఎలా నమ్ముతారని సందేహం వ్యక్తం చేశారు. రాజ్యాంగం ప్రకారం ప్రతి జనాభా లెక్కల తర్వాత లోక్‌సభ స్థానాల పునర్విభజన జరగాల్సి ఉంటుందని పేర్కొన్నారు. 1971 జనాభా లెక్కల తర్వాత డీలిమిటేషన్‌ను నిలిపివేసి, ఆ తర్వాత వాజ్‌పేయి ప్రభుత్వం కూడా ఆ గడువును పొడిగించిందని వివరించారు. ఈ కాలంలో దక్షిణ భారత రాష్ట్రాలు కుటుంబ నియంత్రణను సమర్థవంతంగా అమలు చేశాయని.. కానీ ఉత్తర భారతంలోని రాష్ట్రాల్లో జనాభా అధికంగా పెరిగిందని సోదాహరణగా తెలిపారు. డీలిమిటేషన్ వల్ల దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగకుండా స్పష్టత ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఈసందర్భంగా కేటీఆర్ డిమాండ్ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సోదరుడి ఇల్లు ఎఫ్‌టీఎల్‌లో ఉంటది. దాన్ని హైడ్రా ముట్టదు. రాష్ట్ర మంత్రులు వివేక్, శాసనమండలి చైర్మన్ గుత్తు సుఖేందర్ రెడ్డి, రాష్ట్రంలో ఇంకా కీలక నేతలు చాలా మంది బిల్డింగులన్నీ చెరువుల్లో, శిఖాల్లో ఉన్న వాటిని మాత్రం హైడ్రా ముట్టదని కేటీఆర్ అన్నారు. కబ్జాకోరులని ముఖ్యమంత్రి అంటున్నరు. అందరికంటే పెద్ద కబ్జాకోరులే మీ అన్నదమ్ములు కదా.. అందరికంటే ఎక్కువ ఆస్తి దోస్తున్నది.. అందరికంటే ఎక్కువ విధ్వంసం చేస్తున్నది మీ మంత్రులు కదా..? కోటి ఎకరాలు నిషేధిత జాబితాలో పెట్టింది నీ మంత్రులు కాదా..? అని కేటీఆర్ ప్రశ్నించారు. కేసీఆర్ ప్రభుత్వం దిగిపోయిన నాడు రాష్ట్రంలో నిషేధిత భూముల ఎంతంటే మొత్తం 16 లక్షల ఎకరాలు.. ఇవాళ అది కోటి ఎకరాలకు చేరుకుంది. ఏ కారణం చేత కోటి ఎకరాలు పెడుతున్నరు. 30 శాతం కమిషన్ తీసుకోవడం లేదా..? మీ మంత్రులు.. అని ప్రశ్నించారు.

భవిష్యత్‌లో పేపర్ లీకులకు అడ్డుకట్ట

న్యూఢిల్లీ,జూలై 28 : భవిష్యత్‌లో పేపర్ లీక్‌లు అరికట్టేందుకే యాంటీ పేపర్ లీక్ బిల్లును తీసుకువస్తున్నట్లు కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ స్పష్టం చేశారు. మంగళవారం యాంటీ పేపర్ లీక్ బిల్లుపై లోక్‌సభలో చర్చలో మాట్లాడుతూ.. దేశ చరిత్రలోనే ఈ చట్టం ఒక మైలురాయిగా నిలుస్తుందని జితేంద్ర సింగ్ అభివర్ణించారు. విద్యార్థుల భవిష్యత్ కోసం మోదీ కృషి చేస్తున్నారని వివరించారు. దేశవ్యాప్తంగా పేపర్ లీక్‌లు జరుగుతున్నాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ హయాంలోనూ ఆర్‌ఆర్‌బీ పేపర్ లీక్ అయ్యిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ పాలనలో ఎన్నోసార్లు పరీక్షా పత్రాలు లీకయ్యాయని మండిపడ్డారు. అయితే పరీక్షల నిర్వహణలో సంస్కరణలను కాంగ్రెస్ వ్యతిరేకించిందని తెలిపారు. 2010లో ఎన్‌టిఎ ఏర్పాటు విజ్ఞప్తిని కాంగ్రెస్ పట్టించుకోలేదని కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. నీట్ పరీక్షా పత్రం లీక్, విద్యా వ్యవస్థలో సంస్కరణలు తీసుకురావాలంటూ కాక్రోచ్ జనతా పార్టీ చేపట్టిన ఆందోళనలు తీవ్ర రూపం దాల్చడంతో కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్.. తన పదవికి రాజీనామా చేశారు. పేపర్ల లీకులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు కేంద్రం చర్యలు చేపట్టింది. అందుకోసం 2024 నాటి ప్రవేశ పరీక్షల చట్ట సవరణ బిల్లును సోమవారం లోక్‌సభలో కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ ప్రవేశపెట్టారు. ఈ క్రమంలో విద్యార్థులు, యువత పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి పేపర్ లీక్ నిరోధక బిల్లు నిదర్శనమని జితేంద్రసింగ్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనూ ఇటువంటి ఘటనలు చోటుచేసుకున్నాయన్నారు. ఇవి క్రమంగా వ్యవస్థాగత నేరాలుగా మారాయని, వీటిని అరికట్టేందుకే చట్టంలో మార్పులు చేస్తున్నామని సభకు వివరించారు. 2009, 2011లో ఎన్నో పేపర్‌లు లీకయ్యాయి. 2012లో ఎయిమ్స్ ప్రవేశ పరీక్ష పేపర్ లీక్ అయ్యింది. యూపీ, తమిళనాడుల్లోనూ ఈ ఘటనలు చోటుచేసు కున్నాయి. ఎన్నో ప్రవేశ, ఉద్యోగ నియామక పరీక్షల పేపర్లు లీక్ అయ్యాయి. వీటిని అరికట్టేందుకు 1992, 2010లోనూ ప్రయత్నాలు జరిగాయి. అయితే, అవి ఎందుకు పూర్తి కాలేదో నాటి పాలకులే సమాధానం చెప్పాలి. క్రమంగా ఇవి వ్యవస్థాగత నేరాలుగా మారాయి. ఇటీవల నీట్ పేపర్ లీక్ విషయం తెలియగానే ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. ఇటువంటి నేరాలను అరికట్టేందుకు ప్రస్తుతం తీసుకొచ్చిన బిల్లు ఎంతో ఉపయోగకరం. నిందితులను కఠినంగా శిక్షించేందుకు బిల్లులో నిబంధనలు రూపొందించాం. దోషులకు శిక్షలను పదేళ్లకు పెంచాం. లీకేజీ గ్యాంగ్‌లకు జరిమానాను రూ.కోటి నుంచి రూ.10 కోట్లకు పెంచాం. కేసుల విచారణకు ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేశాం అని కేంద్ర మంత్రి పేర్కొన్నారు.

నిరసనకారులపై చర్యలు వద్దు

(మొదటి పేజీ తరువాయి)

సంబంధించిన పిటిషన్లపై విచారణ సందర్భంగా, అత్యున్నత న్యాయస్థానం పోలీసుల తీరును తప్పుబట్టింది. శాంతియుతంగా నిరసన తెలిపే హక్కును రాజ్యాంగం కల్పించిందని గుర్తుచేసింది. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం ఈ కీలక వ్యాఖ్యలు చేసింది. 'నిర్దోషులపై అతిక్రమణలు, దౌర్జన్యాలకు పాల్పడిన వారు ఎంతటి వారైనా చట్టం ఊరుకోదు, తన పని తాను చేసుకుపోతుంది' అని ధర్మాసనం హెచ్చరించింది. ఈ ఘటనలపై 'స్వతంత్ర విచారణ' జరగాల్సిన అవసరం ఉందని కోర్టు అభిప్రాయపడింది. 'బాధ్యులను తేల్చనప్పుడు, విచారణకు అర్థమే లేదు' అని వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్యంలో శాంతియుత నిరసనలు తెలుపడం పౌరుల ప్రాథమిక హక్కు అని అత్యున్నత కోర్టు స్పష్టం చేసింది. నీట్ పరీక్షలో అక్రమాలపై న్యాయం కోరుతూ విద్యార్థులు ఆందోళనలు చేస్తున్న తరుణంలో, వారిపై బలాన్ని ప్రయోగించడం సరికాదని కోర్టు భావించింది. ఈ ఆందోళనల సమయంలో విద్యార్థులపై జరిగిన దాడి మాత్రమే కాకుండా, గాయపడిన పోలీసుల రక్షణ, వారి భద్రతా పరికరాల గురించి కూడా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తామని కోర్టు పేర్కొంది. శాంతిభద్రతల నిర్వహణ అనేది ద్వితీయ ప్రాధాన్యం కాకూడదని స్పష్టం చేసింది. దేశవ్యాప్తంగా వివిధ సందర్భాల్లో జరుగుతున్న నిరసనల సమయంలో శాంతిభద్రతల నిర్వహణకు, అల్లర్లను అదుపు చేయడానికి సంబంధించి ఒకే విధమైన ప్రొటోకాల్ అవసరమని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. వేర్వేరు ప్రాంతాల్లో పోలీసులు వేర్వేరుగా ప్రవర్తించడం సరికాదని, నిర్దిష్ట నియమావళి ఉండాలని సూచించింది.

భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి

హైదరాబాద్,జూలై 28 :రాబోయే రెండు, మూడు రోజుల్లో రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తాయని కేంద్ర వాతావరణ శాఖ సూచించిన నేపథ్యంలో ప్రజలకు ఏవిధమైన ఇబ్బందులు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. రాష్ట్రంలో వాతావరణ పరిస్థితులు, వ్యవసాయ ప్రత్యామ్నాయ ప్రణాళిక, వనమహోత్సవం తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లు, పోలీస్ కమిషనర్లు, ఎస్.పీ లతో మంగళవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయం నుండి టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. సి.ఎస్ మాట్లాడుతూ, రాష్ట్రంలో ఐదు, ఆరు జిల్లాలో సాధారణ వర్షపాతం నమోదు కాగా 26 జిల్లాల్లో లోటు వర్షపాతం నమోదైందన్నారు. వ్యవసాయ శాఖ రూపొందించిన ప్రత్యామ్నాయ ప్రణాళికలో భాగంగా జిల్లాల్లో విత్తన మేళాలు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రత్యామ్నాయ పంటల విషయంలో ఏవిధమైన సహాయం కావాలన్నా అందించేందుకు అధికార యంత్రాంగం సిద్ధంగా ఉందని సిఎస్ తెలిపారు. కాగా, రానున్న రెండు రోజుల్లో రాష్ట్రంలో విస్తృత స్థాయిలో కురుస్తాయన్న భారత వాతావరణ శాఖ తాజా సూచనల నేపథ్యంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లను ఆదేశించారు.ప్రధానంగా, వివిధ శాఖలతో సమన్వయంతో పని చేయాలన్నారు. భద్రాచలం, ములుగు, నిర్మల్ జిల్లాలలో ఎన్‌డిఆర్ఎఫ్ ఈ బృందాలను అందుబాటులో ఉంచామన్నారు. హైదరాబాద్, ఇతర ప్రధాన కేంద్రాల్లో ఉన్న ఎన్‌డిఆర్ఎఫ్ బృందాలను కూడా అవసరం ఉన్న చోటుకు తరలిస్తామన్నారు. ఈ టెలీ కాన్ఫరెన్స్ లో ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి అహ్మద్ నదీమ్,కార్యదర్శులు దాసరి హరిచందన, సురేంద్ర మోహన్ పాల్గొన్నారు.

రైతుకు సాంకేతికత చేరవేయడమే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

మంగళవారం రైతునేస్తం 100వ ఎపిసోడ్‌ను ప్రభుత్వం ఘనంగా నిర్వహించింది. సచివాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి పాల్గొని ప్రసంగించారు. రైతు - శాస్త్రవేత్త - అధికారుల అనుసంధానానికి దేశంలోనే తొలి డిజిటల్ వేదిక రైతునేస్తమని అన్నారు. 2024 మార్చి 6న ప్రారంభమైన రైతునేస్తం.. నేడు 100 ఎపిసోడ్లు పూర్తి చేసుకుందని తెలిపారు. ఇప్పటివరకు 27.30 లక్షల మందికి పైగా రైతులకు ప్రయోజనం చేకూరినట్లు వెల్లడించారు.

ప్రతి మంగళవారం రైతుల ప్రశ్నలకు ప్రత్యక్షంగా శాస్త్రవేత్తలు సమాధానాలు ఇస్తున్నారని మంత్రి తెలిపారు. ఎల్-నినో సవాళ్లను ఎదుర్కోవడంలో రైతునేస్తం కీలక పాత్ర పోషిస్తుందన్నారు. అధిక నీరు అవసరమయ్యే వరి సాగుపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆయిల్ పామ్, ఉద్యాన, తక్కువ నీటితో సాగయ్యే పంటలపై దృష్టి సారించాలన్నారు. జులైలో 27 శాతం వర్షపాతం లోటు నమోదైందని వెల్లడించారు. ఆగస్టు 10 ప్రాంతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందన్నారు. భూగర్భ జలాల సమాచారాన్ని రైతులకు ఎప్పటికప్పుడు అందించాలని అధికారులను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. రైతునేస్తం కార్యక్రమంలో భాగంగా వివిధ జిల్లాలకు చెందిన ఆదర్శ రైతులను మంత్రి సన్మానించారు.

భూ వివాదాల్లేని తెలంగాణ నిర్మాణంలో రీ-సర్వే కీలక ఘట్టం

(మొదటి పేజీ తరువాయి)

గుర్తింపు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. మంగళవారం సచివాలయంలోని తన కార్యాలయంలో రీ-సర్వే జరుగుతున్న గ్రామాల్లో పురోగతి, ప్రజల స్పందన, ఎదురవుతున్న సమస్యలు, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై రెవెన్యూ, సర్వే అధికారులతో మీక్షించారు. సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా తొలి దశలో జిల్లాకు 70 గ్రామాల చొప్పున ఎంపిక చేసిన 2,240 గ్రామాల్లో రీ-సర్వే కార్యక్రమం కొనసాగుతోందన్నారు. ఈ రీసర్వేపై ప్రజల్లో పూర్తి అవగాహన కల్పించేందుకు ప్రతి గ్రామంలో గ్రామసభలు నిర్వహించాలని, రీ-సర్వే వల్ల కలిగే ప్రయోజనాలను రైతులకు, భూ యజమానులకు వివరించాలని అధికారులకు సూచించారు. ప్రజల సహకారంతోనే ఈ కార్యక్రమం విజయవంతమవుతుందని తెలిపారు. రీ-సర్వే జరుగుతున్న ప్రతి గ్రామంలో అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని, ప్రజలు వ్యక్తం చేసే సందేహాలను వెంటనే నివృత్తి చేయాలని మంత్రి గారు ఆదేశించారు.

భూముల హద్దుల నిర్ధారణలో పారదర్శకత పాటిస్తూ ప్రతి దశలో ప్రజలను భాగస్వాములుగా చేయాలని సూచించారు. రీ-సర్వే పనులను కలెక్టర్లు స్వయంగా పర్యవేక్షించాలని, వారానికోసారి పురోగతిని సమీక్షించాలని ఆదేశించారు. రెవెన్యూ, సర్వే శాఖ అధికారులు పూర్తి సమన్వయంతో పనిచేసి నిర్ణీత లక్ష్యాలను సాధించాలని చెప్పారు. ఎక్కడైనా సమస్యలు తలెత్తితే వెంటనే ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. భూమి రైతుకు కేవలం ఆస్తి మాత్రమే కాదని, అది కుటుంబ జీవనాధారమని పేర్కొన్న మంత్రి, దశాబ్దాలుగా కొనసాగుతున్న భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపేందుకే ప్రభుత్వం అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రీ-సర్వే చేపట్టిందన్నారు. డీజీపీఎస్, రోవర్స్, జీఐఎస్ వంటి ఆధునిక సాంకేతికత తో శాస్త్రీయ పద్ధతిలో సర్వే నిర్వహించడం వల్ల ప్రతి కమతానికి ఖచ్చితమైన హద్దులు నిర్ణయించబడ తాయని తెలిపారు. రీ-సర్వే పూర్తయిన అనంతరం ప్రతి సర్వే నంబర్‌కు ప్రత్యేక భూదార్ నంబర్ కేటాయించి, భూ భారతి పోర్టల్‌లో నమోదు చేయడం ద్వారా భూముల యాజమాన్యంపై శాశ్వత స్పష్టత ఏర్పడుతుందని మంత్రి తెలిపారు.

దీనివల్ల భూ రిజిస్ట్రేషన్లు, మ్యుటేషన్లు మరింత పారదర్శకంగా, వేగవంతంగా జరుగుతాయని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని అధికారులు కేవలం ప్రభుత్వ విధిగా కాకుండా ప్రజల జీవితాలను ప్రభావితం చేసే కీలక బాధ్యతగా భావించి అంకితభావంతో పనిచేయాలని మంత్రి పొంగులేటి సూచించారు. ప్రభుత్వం నిర్దేశిరచిన లక్ష్యాల మేరకు రీ-సర్వేను విజయవంతంగా పూర్తి చేసి, భూ వివాదాల్లేని తెలంగాణ నిర్మాణానికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. నక్షా లేని 373 గ్రామాల్లో కూడా రీసర్వే చురుకుగా సాగుతోందని వీలైనంత త్వరితగతిన సర్వేను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఆయా గ్రామాల్లో అధికారులు సర్వేకు వెళ్లినప్పుడు ముందుగానే పట్టాదారులకు విధిగా నోటీసులు ఇవ్వాలని అదేవిధంగా ఆ గ్రామంలో ప్రభుత్వ భూములకు మార్కింగ్ చేయాలని గ్రామకంఠం హద్దులను నిర్ణయించిన తర్వాతే సర్వే చేపట్టాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా వారు సంతృప్తి చెందేలా సర్వే చేపట్టాలని ఏది చేసినా ప్రజా కోణంలోనే చేయాలని అన్నారు.

నర్సాపూర్ మున్సిపాలిటీ 2, 3, 4, 5, 8 వార్డుల్లో SIR ప్రక్రియను పరిశీలించిన ఆవుల రాజిరెడ్డి

మన ప్రజావాణి మెదక్ ప్రతినిధి జూలై 28.నర్సాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి శ్రీ ఆవుల రాజిరెడ్డి గారు నేడు నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 2, 3, 4, 5, 8 వార్డుల్లో కొనసాగుతున్న SIR (Special Intensive Revision) ప్రక్రియను నర్సాపూర్ నియోజకవర్గ SIR కోఆర్డినేటర్ అన్వేష్ రెడ్డి గారితో కలిసి సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులను SIR ప్రక్రియ పురోగతి గురించి అడిగి తెలుసుకుని, ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పూర్తిస్థాయి పారదర్శకతతో, నిబంధనలకు అనుగుణంగా, సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో నమోదయ్యేలా, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటరు జాబితా ఎంతో కీలకమని పేర్కొన్న ఆవుల రాజిరెడ్డి గారు, ప్రతి అర్హుడికి ఓటు హక్కు కల్పించే దిశగా SIR ప్రక్రియను బాధ్యతాయుతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.

ఉచిత సైకిళ్ల పంపిణీ ఎటుపాయె ?

- ఎదురుచూస్తున్న విద్యార్థులు.

మన ప్రజావాణి. మంథని ప్రతినిధి. మంథని మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలకు ఉచిత సైకిళ్లు పంపిణీ చేస్తామని ప్రభుత్వం ప్రకటించినప్పటికీ ఇప్పటివరకు ఆ హామీ అమలుకు నోచుకోలేదని విద్యార్థుల వారి తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు గ్రామీణ ప్రాంతాలకు చెందిన పలువురు విద్యార్థులు ప్రతిరోజు దూర ప్రాంతాల నుంచి పాఠశాలలకు కాలినడకన లేదా ఇతరులపై ఆధారపడాల్సిన పరిస్థితి ఉందని చెబుతున్నారు ఉచిత సైకిళ్లు అందిస్తే సమయానికి పాఠశాలకు చేరుకోవడంతోపాటు చదువుపై మరింత దృష్టి పెట్టే అవకాశం ఉంటుందని అభిప్రాయపడుతున్నారు ప్రభుత్వం ఇచ్చిన హామీని వెంటనే అమలు చేసి అర్హులైన విద్యార్థులకు ఉచిత సైకిళ్లు పంపిణీ చేయాలని విద్యార్థులు వారి తల్లిదండ్రులు ప్రజాసంఘాలు కోరుతున్నాయి విద్యార్థుల విద్యాభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని ఆలస్యం చేయకుండా ఈ పథకాన్ని అమలు చేయాలని వారు కోరుతున్నారు

కాంగ్రెస్ అధ్యక్ష పదవి ఇనుగుర్తికి కేటాయించాలి..

- పార్టీ నాయకులు కార్యకర్తలు

ప్రజావాణి,ఇనుగుర్తి: కాంగ్రెస్ పార్టీ ఇనుగుర్తి మండల అధ్యక్ష పదవిని ఇనుగుర్తి పట్టణానికి చెందిన వారికి కేటాయించాలని డిశ కమిటీ సభ్యులు సీనియర్ కాంగ్రెస్ నేత గుజ్జునూరి బాబురావు, కాంగ్రెస్ జిల్లా నాయకులు చిన్నాల కట్టయ్య యాదవ్ ప్రభృతులు పార్టీ అధిష్టానాన్ని డిమాండ్ చేశారు. పార్టీ ఇనుగుర్తి గ్రామ శాఖ అధ్యక్షులు గంజి రాజేందర్ రెడ్డి అధ్యక్షతన మంగళవారం జరిగిన సమావేశంలో స్థానిక సర్పంచి తమ్ముడపల్లి కుమార్ తదితరులు పాల్గొన్నారు. సమావేశంలో వారు మాట్లాడుతూ కొత్తగా మండలం ఏర్పడిన నాటి నుండి కాంగ్రెస్ మండల అధ్యక్ష పదవి ఇతర గ్రామానికి చెందిన వ్యక్తి నిర్వహించారని, ఈసారి ఇనుగుర్తికి ఇవ్వాలన్నారు. 10 సంవత్సరాలుగా పార్టీ కోసం పని చేసిన ఇనుగుర్తి లోని ఏ నాయకునికి మండల అధ్యక్ష పదవి అప్పగించినా ఏకగ్రీవంగా స్వాగతిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ ఉపాధ్యక్షుడు దేవులపల్లి వెంకన్న, కార్యదర్శి వల్లాల మురళి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొట్టం రాము, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మహంకాళి సలీం రాము, సీనియర్ నాయకులు కొంతం రాములు, కొంతం ప్రభాకర్, పరిపాటి రవీందర్ రెడ్డి, పరిపాటి రాములు, ప్రశాంత్, వెంకన్న, బండి వెంకన్న, పాషా, శ్రీరామ్ చందర్, చిన్నాల పరశురాములు, అల్లం రాములు, నాగిల్ల సుధీర్, తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన కంటారెడ్డి తిరుపతిరెడ్డి

చిన్నశంకరంపేట,జూలై 28, మన ప్రజావాణి: చిన్నశంకరంపేట మండలం కామారం తండా గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త హలావత్ వసంత్ నాయక్ మృతి చెందడం పట్ల బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. మృతుడి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం పార్టీ కార్యకర్తల ద్వారా వారి కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మాజీ సర్పంచ్ రాములు నాయక్, మాజీ ఎంపీటీసీ మునియా నాయక్, వినోద్ నాయక్, కిషన్ నాయక్, మంగ నాయక్, గ్రామ సర్పంచ్ మోహన్ నాయక్, రవీందర్ నాయక్, గ్రామ ఉపసర్పంచ్ నరేష్ నాయక్, వార్డు సభ్యులు మోహన్ నాయక్, గణేష్ నాయక్, రవీందర్ నాయక్, దేవుల తదితరులు పాల్గొన్నారు.

మంత్రి సన్మానించిన ఎమ్మార్పీఎస్ నాయకులు

- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామంజ సైదులు మాదిగ

ప్రజావాణి మిర్యాలగూడ జులై28:నకిరేకల్ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ వేముల వీరేశం నూతనంగా మంత్రి పదవి వచ్చినసందర్భంగా నకిరేకల్ నివాసంలో మేడి పాపన్న మాదిగ, సారథ్యంలోని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామంజి సైదులు మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నూక పంగు కాశయ్య మాదిగ, కలిసి శాలువాతో సత్కరించి సన్మానించడం జరిగింది అనంతరం దళితులకుమంత్రి పదవి ఇవ్వడం హర్షవ్యక్తం చేశారు కార్యక్రమంలో ఇంజమూరి కరుణాకర్, బొల్లంపల్లి సైదులు, ఏర్పుల వెంకన్న, ఒగ్గు రవీందర్, కందికంటి ప్రేమ్ కుమార్, రావులపాటి శ్రీను ,తదితరులు పాల్గొన్నారు.

పోరుమామిళ్లలో ఫుట్‌పాత్‌లు మాయం: డ్రైనేజీలపై అక్రమ కట్టడాలు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు!

- 1200 మీటర్ల మెయిన్ రోడ్డుపై నరకప్రాయమైన ప్రజా ప్రయాణం
- అధికారుల 'ముడుపుల' వేటలోనే అనుమతులు ఇచ్చారా? టౌన్ ప్రజల్లో పెల్లుబుకుతున్న ఆగ్రహం
- నేషనల్ హ్యూమన్ రైట్స్ వైస్ ప్రెసిడెంట్ 'కవలకుంట్ల మధు బాబు' తీవ్ర ఆగ్రహం.పై అధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరిక!

పోరుమామిళ్ల, జులై 28 ప్రజావాణి కడప జిల్లాలోని ప్రముఖ వ్యాపార కేంద్రంగా ఎదుగుతున్న పోరుమామిళ్ల మండల కేంద్రం లో అక్రమ కట్టడాల జోరు ప్రజా ప్రాణాల మీదకు తెస్తోంది. రంగసముద్రం మరియు పోరుమామిళ్ల మేజర్ పంచాయతీల పరిధిలోకి వచ్చే సుమారు 1200 మీటర్ల పొడవున్న ప్రధాన రహదారి (మెయిన్ రోడ్డు) ఇప్పుడు అక్రమార్కులకు కామధేనువు గా, సామాన్య ప్రజలకు యమపాశంగా మారింది. రోడ్డుకు ఇరువైపులా ఉండాల్సిన ఫుట్‌పాత్‌లు పూర్తిగా అదృశ్యమవడమే కాకుండా, కనీసం డ్రైనేజీ కాల్వలపై కూడా నడవడానికి వీల్లేకుండా దుకాణాలు, కాంక్రీట్ మెట్లు వెలిశాయంటే ఇక్కడి పాలన ఎంత లొసుగులతో సాగుతుందో అర్థం చేసుకోవచ్చు.

నిబంధనలు తుంగలో.. డ్రైనేజీలపైనే దుకాణాలు !

నిబంధనల ప్రకారం రోడ్డుకు ఇరువైపులా పాదచారుల భద్రత కోసం ఫుట్‌పాత్‌లు నిర్మించాలి. కానీ పోరుమామిళ్ల మెయిన్ రోడ్డుపై పరిస్థితి పూర్తిగా భిన్నంగా ఉంది. డ్రైనేజీ కాల్వల పైనే భారీ ఎత్తున షాపులు వెలిశాయి. వ్యాపారులు తమ దుకాణాల విస్తరణలో భాగంగా కాల్వలను కప్పివేస్తూ శాశ్వత కాంక్రీట్ మెట్లను నిర్మించారు. దీనివల్ల కాల్వలు పూడిక తీయడానికి వీల్లేకుండా పోవడమే కాక, కాలినడకన వెళ్లే సామాన్య ప్రజలు నడవడానికి అడుగు స్థలం కూడా లేకుండా పోయింది. ఫుట్‌పాత్ హక్కును కోల్పోయిన ప్రజలు విధిలేక ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకుని మెయిన్ రోడ్డుపైనే నడవాల్సిన దుస్థితి ఏర్పడింది.

'ముడుపుల' మాయాజాలం.. అండదండలు ఎవరివి?

ఈ అక్రమ కట్టడాల వెనుక పంచాయతీ, రెవెన్యూ, మరియు ఆర్ అండ్ బి శాఖల అధికారుల హస్తం ఉందనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ప్రభుత్వ స్థలాలను, ప్రజా రహదారులను ఆక్రమించి వ్యాపారాలు చేసుకుంటుంటే, సంబంధిత అధికారులు ఎందుకు మౌనం వహిస్తున్నారనేది మిస్టరీగా మారింది. అక్రమంగా షాపులు పెట్టడానికి, మెట్లు కట్టుకోవడానికి ఈ మూడు శాఖల అధికారులు లోపాయికారీగా భారీ ఎత్తున లంచాలు తీసుకున్నారని పోరుమామిళ్ల టౌన్ ప్రజలు బహిరంగంగానే గుసగుసలాడుకుంటున్నారు. లక్షలాది రూపాయల ముడుపులు చేతులు మారడం వల్లే అధికారులు కళ్లు మూసుకున్నారని స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

తక్షణమే పై అధికారులకు ఫిర్యాదు చేస్తాం: కవలకుంట్ల మధు బాబు హెచ్చరిక!

పోరుమామిళ్ల మెయిన్ రోడ్డుపై జరుగుతున్న ఈ దారుణమైన ఆక్రమణలను, అధికారుల నిర్లక్ష్య వైఖరిని నేషనల్ హ్యూమన్ రైట్స్ వైస్ ప్రెసిడెంట్ కవలకుంట్ల మధు బాబు తీవ్రంగా ఖండించారు. ఎంచాలకు ఆశపడి నిబంధనలను పక్కనపెట్టిన స్థానిక అధికారుల తీరుపై ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజా హక్కులను కాలరాస్తూ, సామాన్యుల ప్రాణాలను పణంగా పెడుతున్న ఈ వ్యవహారంపై తూతూమంత్రంగా చర్యలు తీసుకుంటే ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. ఈ అక్రమ కట్టడాల వెనుక ఉన్న లంచగొండి అధికారుల అసలు రంగు బయటపెడతామని, దీనిపై జిల్లా కలెక్టర్, విజిలెన్స్ అధికారులు మరియు ఆర్ అండ్ బి ఉన్నతాధికారుల వంటి పై అధికారులకు తక్షణమే రాతపూర్వకంగా ఫిర్యాదు చేస్తామని మధు బాబు హెచ్చరించారు. ప్రాథమిక హక్కు అయిన సురక్షితమైన ప్రయాణాన్ని సామాన్యులకు దూరం చేయడం మానవ హక్కుల ఉల్లంఘన కిందకే వస్తుందని, బాధ్యులైన ప్రతి ఒక్కరిపై కఠిన చర్యలు తీసుకునేలా పై అధికారులపై ఒత్తిడి తెస్తామని ఆయన స్పష్టం చేశారు.

భారీ వాహనాల తాకిడి.. స్కూల్ పిల్లల విలవిల

ఎనకట్ట వైపు నుంచి నిత్యం వందలాది హెవీ వెహికల్స్ ఈ మెయిన్ రోడ్డు గుండా ప్రయాణిస్తుంటాయి. ఒకవైపు అతివేగంతో వచ్చే భారీ వాహనాలు, మరోవైపు నడవడానికి స్థలం లేక రోడ్డుపైనే వెళ్తున్న పాదచారులతో ఈ 1200 మీటర్ల రోడ్డు నిత్యం మృత్యుకూపంగా మారుతోంది. ఈ మెయిన్ రోడ్డు దాటాలంటేనే పాఠశాల విద్యార్థులు, చిన్న పిల్లలు విలవిలలాడిపోతున్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో ట్రాఫిక్‌ను నియంత్రించే వారు లేక, రోడ్డు దాటడానికి వీల్లేకుండా ఇరువైపులా ఆక్రమణలు ఉండటంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఏ క్షణంలో ఏ వివిధ్ని ఢీకొడుతుందోనని తల్లిదండ్రులు నిత్యం భయాందోళన చెందుతున్నారు.

ఇప్పటికైనా స్పందించేనా.?

డ్రైనేజీలపై ఉన్న అక్రమ దుకాణాలను, మెట్లను తక్షణమే తొలగించి పాదచారులకు ఫుట్‌పాత్‌లను అందుబాటులోకి తేవలసిన అవసరం ఎంతైనా ఉంది. ముడుపుల మత్తులో జోగుతున్న అధికారులు మేల్కొని, ఈ 1200 మీటర్ల మెయిన్ రోడ్డుపై తక్షణమే ఆపరేషన్ ఆక్రమణల తొలగింపు చేపట్టాలని, లేనిపక్షంలో ఉన్నతాధికారుల చర్యలతో పాటు ప్రజా హక్కుల రక్షణ కోసం పెద్ద ఎత్తున పోరాటాలు తప్పవని పట్టణ ప్రజలు మరియు నేషనల్ హ్యూమన్ రైట్స్ వైస్ ప్రెసిడెంట్ 'కవలకుంట్ల మధు బాబు' హెచ్చరిస్తున్నారు.

మీ సేవ కేంద్రాల్లో ఫ్యామిలీ రిజిస్టర్ సర్టిఫికెట్

- ఫ్యామిలీ రిజిస్టర్ సర్టిఫికెట్ కేవలం కుటుంబ సభ్యుల వివరాల కోరకు మాత్రమే.
- సమస్యలకు చెక్ పెట్టేందుకు అధికారికంగా ఫ్యామిలీ రిజిస్టర్.
- ఆస్తులకు హక్కులకు లీగర్ హెయిర్ నిర్ధారణకు కాదు.
- ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో ఫ్యామిలీ రిజిస్టర్ కీలకం.

యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జులై 28రేషన్ కార్డుల్లోని డేటా ఆధారంగా కుటుంబ రిజిస్టర్ సిద్ధం చేయనుంది. ప్రజలకు అవసరం మైనప్పుడు మీ సేవ ద్వారా ఫ్యామిలీ రిజిస్టర్ సర్టిఫికెట్ ఇవ్వనున్నారు. ఫ్యామిలీ రిజిస్టర్ సర్టిఫికెట్ కేవలం కుటుంబ సభ్యుల వివరాల కోరకు మాత్రమే , ఆస్తుల పై హక్కులకు, లీగల్ హెయిర్ నిర్ధారణకు ఉపయోగ పడదని ప్రభుత్వం స్పష్టం చేసింది. రాష్ట్రంలో కుటుంబ రిజిస్టర్ రానుంది. ప్రభుత్వ పథకాలు , ఇతర అవసరాల కోసం కుటుంబ వివరాల ధ్రువీకరణకు ఇప్పటి వరకు సరైన రికార్డులు లేవు. లబ్ది దారుల కుటుంబ సభ్యుల వివరాల కోసం వారు చెప్పిందే నమ్మాల్సి వస్తోంది. ప్రజలు తమ కుటుంబ సభ్యుల వివరాలతో అధికారిక సర్టిఫికెట్ పొందే అవకాశం లేదు. ఇలాంటి సమస్య లకు చెక్ పెట్టేందుకు అధికారికంగా ఫ్యామిలీ రిజిస్టర్ తయారు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. భవిష్యత్తులో ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో ఫ్యామిలీ రిజిస్టర్ కీలకంగా మారే అవకాశం ఉంది..! ఉత్తర ప్రదేశ్ , హర్యానా , కర్ణాటక , ఉత్తరాఖండ్ , తమిళనాడు , రాజస్థాన్ రాష్ట్రాలు వివిధ పేర్లతో రాష్ట్ర స్థాయి కుటుంబాల డేటా బేస్ నిర్వ హిస్తున్నాయి. కుటుంబ రిజిస్టర్ నిర్వహణ , ప్రజలకు సర్టిఫికెట్ ఇచ్చే బాధ్యతను సర్కార్ రెవెన్యూ శాఖకు అప్ప గించింది. ఫ్యామిలీ రిజిస్టర్ ,సర్టిఫికెట్ల విధి విధానాల పై రెవెన్యూ శాఖ రాష్ట్ర కార్యదర్శి లోకేశ్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు.

దేహం..సందేహం...

- దేహం అనేది భౌతిక స్థితి, ఆహారం, ఆరోగ్యం, శరీరశక్తి.
- సందేహం అనేది మనసులో కలిగే ప్రశ్నలు, అనుమానాలు, వ్యక్తి ఉన్నతికో, పతనానికో దారితీస్తాయి.
- దేహం భోగానికి కాదు.. యోగానికి సాధనం.
- సందేహం జ్ఞాన శోధనకు ఉపకారం.
- దేహాన్ని,సందేహాన్ని సమన్వయం చేస్తేనే ఆధ్యాత్మికత పరిపూర్ణం.
- శరీరం ఒక రథం లాంటిది. జ్ఞానం రథసారథి. ధర్మం దాని చక్రం.
- స్వర్ణగిరి ఆలయ ప్రధానార్చకులు దిట్టకవి శ్రవణా చార్యులు.

యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జులై 28 మనిషి జీవితంలో రెండు స్థితులు దేహం , సందేహం ఎల్లప్పుడూ సహజంగా ఉండేవే. దేహం అనేది మనిషి అనుభవించే భౌతిక స్థితి. ఆహారం, ఆరోగ్యం , శరీరశక్తి ఇవన్నీ దేహ సంబంధమైనవే. సందేహం అనేది మనసుకు సంబంధించి నది. మనసులో కలిగే ప్రశ్నలు , అనుమానాలు, విచారణలు వ్యక్తి ఉన్నతికో , పతనానికో దారితీస్తాయి. ధర్మ సందేహాలతో విషయ జ్ఞానాన్ని పెంచుకున్న వారే వ్యక్తిత్వమే వికసిస్తుంది. దేహాన్ని , సందేహాన్ని సమన్వయం చేస్తేనే ఆధ్యాత్మికత పరిపూర్ణత ను సంతరించుకుంటుంది. పురాణాల్లో దేహాన్ని దేవాలయంగా వర్ణించారు. శ్రీ కృష్ణుడు గీతలో చెప్పినట్లు ఆహారం , నిద్ర , కర్మలు అన్నీ సమతుల్యం గా ఉండే జీవనవిధానం దేహాన్ని దృఢంగా ఉంచ తుంది. అప్పుడే ఆధ్యాత్మిక సాధనలో స్థిరత్వం వస్తుంది. ప్రహ్లాదుడు , హను మంతుడు , భీముడు లాంటి మహనీయులు తమ దేహశక్తిని ధర్మానికి , భక్తికి వినియోగించారు. కాబట్టి , శరీరాన్ని నిర్లక్ష్యం చెయ్యకూడదు. దాన్ని పుణ్యకార్యాలకు ఆలంబ నగా మార్చు కోవాలి. ఇక సందేహం లేకుండా జ్ఞానం కలుగదు. చిన్నవయసు లోనే ప్రశ్నల వర్షం కురిపించిన నచికేత తన సందేహాల ద్వారా అమరత్వ రహస్యాన్ని యముడి నుంచి తెలుసు కున్నాడు. అర్జునుడు యుద్ధరంగంలో సంశయానికి లోన య్యాడు. తన బంధువు లను చంపడం ధర్మమా , అధర్మమా అనే సందేహం వల్లే గీతాజ్ఞానం వెలు వడింది. శ్రీకృష్ణుడి ఉపదేశం మానవాళికి మార్గదర్శకమైంది. కాబట్టి , సందేహం ఆధ్యాత్మికతకు అవరోధం కాదు. అది విచారణకు బాటలు వేస్తుంది. దేహాన్ని పరిరక్షించు కుంటూ , సందేహాలను పరిష్కరించుకుంటూ నడిచే మార్గమే నిజమైన ఆధ్యాత్మికత. శరీరాన్ని నిర్లక్ష్యం చేస్తే ధ్యానం , భజన , భగవంతుని సేవల్లో స్థిరత్వం ఉండదు. సందేహాలను అణచివేస్తే అవివేకం , అజ్ఞానం పెరుగుతాయి. ఆధ్యాత్మిక సాధన స్థిరంగా కొన సాగడానికి దేహం ఆధార మవుతుంది. సందేహం జ్ఞాన దీపాన్ని వెలిగిస్తుంది. దేహంతో ధ్యానం , సందేహంతో జ్ఞానం. రెండింటి సమన్వయం ఆత్మసాక్షాత్కారానికి దారితీపమవుతుంది. మహాభారతంలో యుధిష్ఠిరుడు అరణ్య వాసంలో ఉన్నప్పుడు యక్షుడు ఆయనకు చెబుతారు-శరీరం ఒక రథం లాంటిది. జ్ఞానం రథసారథి. ధర్మం దాని చక్రం. రథం బాగుంటేనే సారథి గమ్యాన్ని సురక్షితంగా చేరగలడని..! భక్తిమార్గంలో సందేహం నిషేధం కాదు. అది విశ్వాసకు నాంది అని..! రామాయణంలో శబరికి అనేక సందేహాలు ఉన్నాయి. సామాన్య రాలైన తాను ఆధ్యాత్మిక మార్గంలో పయనించ గలదా..? తన ప్రార్థన ఫలిస్తుందా..? అని. ఆ సందేహమే ఆమెను నిరంతర భక్తిలో నిలిపింది. దాని ఫలితం గానే శ్రీరాముడు ఆమె ఇంట అడుగు పెట్టాడు. ఇక్కడ సందేహం ఆమెలో భక్తిని కది లించింది. శోధనను ఎప్పటికీ కొన సాగించ దానికి ప్రేరేపించింది. దేహం ఒక పునాది అయితే సందేహం దానిపై వెలిసే గోపురం. ఒకటి లేకుండా మరొకటి స్థిరంగా ఉండవు. దేహం భోగానికి కాదు , యోగానికి సాధనమని గ్రహించి , సందేహాన్ని జ్ఞాన శోధనకు ఉపకరణంగా మార్చుకుంటే జీవన యాత్రను సఫలం చేసుకోవచ్చునని స్వర్ణగిరి దేవస్థాన ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణ చార్యులు తెలిపారు.

వరి బదులు ఆరుతడి పంటలను సాగు చేయాలి

● రైతు నేస్తం 100వ ఎపిసోడ్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్

ప్రజావాణి,నంగునూరు, జూలై 28: ఎల్‌నినో సవాళ్లను అవకాశాలుగా మలుచుకుని పంటల మార్పిడి, నీటి సంరక్షణ, ఆయిల్ పామ్ విస్తరణ ద్వారా వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి రైతాంగానికి పిలుపునిచ్చారు. ఎల్‌నినో ప్రభావం కారణంగా ఆగస్టు చివరి వారం నుంచి సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో వర్షపాతం లోటు ఏర్పడి భూగర్భ జలాలు గణనీయంగా తగ్గే పరిస్థితులు నెలకొనే అవకాశం ఉందని జిల్లా రైతులను అప్రమత్తం చేశారు. దీనిని దృష్టిలో పెట్టుకొని అధిక నీటి అవసరం ఉండే వరి సాగును తగ్గించాలన్నారు. నీటి వినియోగం తక్కువగా ఉండే ఆరుతడి పంటలను సాగు చేయాలని విజ్ఞప్తి చేశారు. మంగళవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన "రైతు నేస్తం" 100వ ఎపిసోడ్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె.హైమావతి నంగునూరు మండలం నర్మెట రైతు వేదిక నుంచి పాల్గొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రైతులు, వ్యవసాయ శాఖ అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పంటల మార్పిడి, ఎల్‌నినో ప్రభావం, వాతావరణ పరిస్థితులు, వర్షాపాతం అంచనాలు, భూగర్భ జలాల పరిస్థితి, ఆయిల్‌పామ్ సాగు అవకాశాలపై విస్తృతంగా దిశానిర్దేశం చేశారు. అనంతరం నర్మెట రైతువేదికలో కలెక్టర్ కె.హైమావతి రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ వర్షాకాల ప్రారంభమైన జూన్, జూలై నెలల్లో ఆశించిన స్థాయిలో వర్షాలు కురియలేదని తెలిపారు. ప్రస్తుతం కొద్దిపాటి వర్షాలు పడుతున్నా... ఆగస్టు చివరి వారం నుంచి వర్షాల లోటు తీవ్రంగా ఉండే అవకాశముందని వాతావరణ శాస్త్రవేత్తల అంచనాలను వివరించారు. సిద్ధిపేట జిల్లాలో రైతులు సంప్రదాయంగా అధికంగా వరి సాగు చేస్తున్నారని చెప్పారు. ఒక ఎకరం వరి పండించేందుకు అవసరమయ్యే సాగు నీటితో ఐదు ఎకరాల ఆరుతడి పంటలను సాగు చేయవచ్చని చెప్పారు. ప్రస్తుతం నీటి లభ్యత ఉన్నట్లుగా కనిపించినా, వరి పంట ఏపుగా పెరిగే ఆగస్టు చివరి వారం, సెప్టెంబర్ నెలల్లో భూగర్భ జలాలపై తీవ్ర ఒత్తిడి ఏర్పడి బోర్లు ఎండిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఫలితంగా వరి పంట నష్టపోయే అవకాశం ఉందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని రైతులు జాగ్రత్తగా నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు.రైతుల ఆదాయం తగ్గకుండా ఉండేందుకు మార్కెట్‌కు అనుగుణంగా ప్రత్యామ్నాయ పంటలను ఎంపిక చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.కందులు, పెసర్లు, మినుములు వంటి పప్పు ధాన్యాలు, రాగులు, సజ్జలు, కొర్రలు వంటి చిరు ధాన్యాల(మిల్లెట్ల) సాగును ప్రోత్సహించాలని చెప్పారు. భూమిని ఖాళీగా ఉంచకుండా ఆముదం వంటి పంటలను కూడా సాగు చేయవచ్చని పేర్కొన్నారు. నర్మెటలో ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీ ఉండటం జిల్లాకు చెందిన రైతులకు ప్రత్యేక అవకాశమని కలెక్టర్ పేర్కొన్నారు. రైతులు పెద్ద ఎత్తున ఆయిల్ పామ్ సాగు చేపట్టి రాష్ట్రానికి ఆదర్శంగా నిలవాలని కోరారు. ఆయిల్ పామ్ తోటల్లో అంతర పంటలు సాగు చేసి అదనపు ఆదాయం పొందవచ్చని చెప్పారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కోవాలంటే వర్షపు నీటి సంరక్షణ అత్యంత కీలకమని కలెక్టర్ స్పష్టం చేశారు. వీబీజీరామ్ పథకం కింద ఫామ్ పాండ్లు, ఇంకుడు గుంతలు, సామూహిక ఇంకుడు గుంతలు, రూఫ్ వాటర్ రీచార్జ్ నిర్మాణాలు, బోర్‌వె ల్ రీచార్జ్ నిర్మాణాలు ఏర్పాటు చేయడమొక్కటే మార్గమన్నారు. వీటి ద్వారా వర్షపు నీటిని భూగర్భంలోకి ఇంకేటట్లు చర్యలు చేపట్టాలని సూచించారు. గ్రామ స్థాయిలో నీటి సంరక్షణ ఉద్యమాన్ని విస్తృతంగా నిర్వహించాలని కోరారు. గ్రామాల్లో సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, రైతు సంఘాలు, ఇతర ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి ప్రతి నీటి చుక్కను సంరక్షించే కార్యక్రమాలను చేపట్టాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. వర్షాభావ పరిస్థితులను సమష్టిగా ఎదుర్కొనేందుకు రైతులు, అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి పనిచేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి మల్లయ్య, నంగునూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ దేవులపల్లి యాదగిరి, నర్మెట సర్పంచ్ స్వాతి, పీఏసీఎస్ ఛైర్మన్ కోల రమేశ్ గౌడ్, మండలంలోని వివిధ గ్రామాల సర్పంచ్‌లు, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

హమాలీలకు ఇచ్చిన హామీని ప్రభుత్వం నెరవేర్చాలి

● ఆల్ హమాలి సంఘం జిల్లా కార్యదర్శి నాగన్న.

ప్రజావాణి, నెల్లికుదురు: ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ హమాలీ కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని ఆల్ హమాలి సంఘం జిల్లా కార్యదర్శి కుమ్మరి కుంట్ల నాగన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ మేరకు ఆల్ హమాలీ కార్మిక సంక్షేమ బోర్డు ఏర్పాటు తక్షణమే చేయాలన్నారు.మండలకేంద్రం నెల్లికుదురు లో ఆల్ హమాలి మండల కమిటీ సమావేశం రవి అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. దీనికి నాగన్న హాజరై మాట్లాడుతూ హమాలి కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, ఈఎస్ఐ,పీఎఫ్ సౌకర్యం కల్పించాలని, 50 సం.లు నిండిన హమాలి కి నెలకు రూ.6, వేల చొప్పున పెన్షన్ మంజూరు చేయాలని,ప్రతి హమాలీకి రూ.10 లక్షల ఇన్సూరెన్స్ ప్రభుత్వం చేయించాలని పనిచేస్తున్న సందర్భంలో కార్మికుడు మరణిస్తే ప్రభుత్వం రూ.25 లక్షల ఎక్స్ గ్రేసియా ఇవ్వాలని, దహన సంస్కారాల ఖర్చులకు రూ.50 వేల రూపాయలు ఇవ్వాలని కోరారు.లేని పక్షంలో రాష్ట్రంలో కార్మికులను సమీకరించి పెద్ద ఎత్తున ఈ ప్రభుత్వంపై పోరాటం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సి ఐ టీ యు మండల కన్వీనర్ పెరుమాండ్ల బాబు గౌడ,కార్మికులు కారం రవి, ఇసంపల్లి ఐలేష్,సురేష్,నరేష్,ఉప్పలయ్య,సంపత్, వీరస్వామి,శేఖర్,హరీష్,ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శి

■ వెంకటరమణరెడ్డినివాసానికివెళ్లారుముందుగా అనసూయమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలిఘటించిన

■ జిల్లా బీజేపీ అధ్యక్షుడు గంగాడి కృష్ణా రెడ్డి

జమ్మికుంట జూలై 28 (ప్రజావాణి) కరీంనగర్ జిల్లా ఇల్లంతకుంట మండలంలోనిపాతర్లపల్లి గ్రామంలోబీజేపీ మండల అధ్యక్షుడు, పాతర్లపల్లి గ్రామ సర్పంచ్ బైరెడ్డి వెంకటరమణ రెడ్డి ఇంట తీవ్ర విషాదం నెలకొందిఆయన మాతృమూర్తి అనసూయమ్మ ఇటీవల కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ తుదిశ్వాస విడిచారుఈ వార్త తెలుసుకున్న స్థానిక ప్రజలు బీజేపీ శ్రేణులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారువిషయం తెలుసుకున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణా రెడ్డి పలువురు బీజేపీ నాయకులతో కలిసి ఈరోజు పాతర్లపల్లిలోని వెంకటరమణ రెడ్డినివాసానిక ి వెళ్లారు ముందుగా అనసూయమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలిఘటించారుఅనంతరం వెంకటరమణ రెడ్డిని ఆయన కుటుంబ సభ్యులను కలిసి ఓదార్చారుఈ సందర్భంగా గంగాడి కృష్ణా రెడ్డి మాట్లాడుతూఅనసూర్యమ్మ మృతి వారి కుటుంబానికి తీరని లోటని మాతృమూర్తిని కోల్పోయిన వెంకటరమణ రెడ్డికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారుఈ కష్ట సమయంలో పార్టీ నాయకత్వం వారికి అండగా ఉంటుందని మనోధైర్యం కల్పించారుఈ పరామర్శ కార్యక్రమంలోజిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణా రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి జమ్మికుంట మున్సిపల్ కౌన్సిలర్ శీలం శ్రీనివాస్ మండల ప్రధాన కార్యదర్శి అబ్బిడి తిరుపతి రెడ్డి తాళ్ల పాపి రెడ్డి దొంతుల రాజ్ కుమార్అశోక్ రెడ్డి కోటేశ్వరరావు రామ్ శివకోడం నవీన్ నందికొండ పాపి రెడ్డి బైరెడ్డి తిరుపతి రెడ్డిమల్లారెడ్డి శ్రీనివాస్ రెడ్డి జిల్లా నాయకులతో పాటు పలువురు స్థానిక బీజేపీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు

అతి పవిత్రమైనఆషాడ మాసం లో శ్రీభద్రకాళి అమ్మవారి శాకంబరి ఉత్సవాలు

● శ్రీ భద్రకాళి అమ్మవారి సేవలోవెంకటేశ్వర సేవా సమితి

● ప్రత్యేకంగా వరి పండించి కోటి గోటి తలంబ్రాలు తయారుచేసి రామసేవలోరామదాసు భక్త మండలి

జమ్మికుంట జులై 28 (ప్రజావాణి) పవిత్రమైన ఆషాడ మాసం సందర్భంగా వరంగల్ శ్రీ భద్రకాళి అమ్మవారి ఆలయంలో అత్యంత వైభవంగా జైశ్రీరామ్ఓం శ్రీమాత్రే నమమా రామదాసు భక్త మండలి నుండి భద్రాచల సీతారాముల కల్యాణానికి 11 సంవత్సరాలుగా ప్రత్యేకంగా వరి పండించి కోటి గోటి తలంబ్రాలు తయారుచేసి రామసేవలో తరిస్తున్నాముఅలాగే గత మూడు సంవత్సరాల నుండి వెంకటేశ్వర సేవా సమితి వారితో కలిసి భద్రకాళి అమ్మవారి శాకంబరి ఉత్సవాలలో పాల్గొంటున్నాము ఈసారి మా భక్త మండలి నుండి దాదాపు 200 మంది మహిళ భక్తులు వచ్చారుఈ ఆలయాన్ని చాళుక్య రాజులు నిర్మించినా కాకతీయుల ఆరాధ్య దైవమై వెలుగొంది ఎన్నో ఆటుపోట్లకు తట్టుకొని నిలిచిన మహత్తర ఏకశిలా రూపం అమ్మవారి స్వరూపంఅతి పవిత్రమైన ఎంతో మహిమగల ఆలయంలో అమ్మవారి శాకంబరి ఉత్సవాల్లో పాల్గొనడం మా భక్త మండలి సభ్యులకు ఎంతో ఆనందదాయకం ఇది మా పూర్వజన్మ సుకృతం జైశ్రీరామ్

బీఆర్ఎస్ పార్టీ బీఎల్ఏలు, ప్రతి కార్యకర్తకు అభినందనలు తెలిపిన మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి..

మన ప్రజావాణి మెదక్ ప్రతినిధి జూలై 28 మెదక్ నియోజకవర్గంలో సార్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో 99.61 శాతం నమోదు సాధించడం వెనుక బీఆర్ఎస్ పార్టీ బీఎల్ఏల సమిష్టి కృషి, అంకితభావమే ప్రధాన కారణమని మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి అన్నారు. పార్టీ తరఫున బీఎల్ఏలుగా బాధ్యతలు నిర్వహించి ఇంటింటికీ వెళ్లి ప్రతి ఓటరును కలిసి నమోదు ప్రక్రియను విజయవంతం చేసిన ప్రతి కార్యకర్తకు అభినందనలు, ధన్యవాదాలు తెలిపారు. నియోజకవర్గంలో పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమీక్ష సమావేశాలు, అవగాహన కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని అప్పగించిన బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తించిన బీఎల్ఏల సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. ప్రతి ఓటరును వ్యక్తిగతంగా కలిసి ఓటరు నమోదు, వివరాల ధృవీకరణ,అవసరమైన సవరణలపై అవగాహన కల్పిస్తూ నిరంతరం శ్రమించడం వల్లే ఈ ఫలితం సాధ్యమైందన్నారు.పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ గారి ఆదేశాల మేరకు బీఎల్ఏలు పూర్తి బాధ్యతతో పనిచేశారని కొనియాడారు. పార్టీ నాయకులు,కార్యకర్తలు,ప్రజాప్రతినిధులు అధికారులతో సమన్వయం చేసుకుంటూ నమోదు ప్రక్రియను వేగవంతం చేయడంలో విశేష సహకారం అందించారని తెలిపారు. గ్రామాలు, పట్టణాల్లో ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలవడం, అవసరమైన పత్రాలపై అవగాహన కల్పించడం, సమస్యలను వెంటనే పరిష్కరించేలా కృషి చేయడం వల్లే 99.61 శాతం నమోదు సాధ్యమైందన్నారు.ఈ విజయంతో సంతృప్తి చెందకుండా 100 శాతం నమోదు లక్ష్యంగా ఇదే ఉత్సాహంతో ముందుకు సాగాలని బీఎల్ఏలకు సూచించారు. ఇంకా నమోదు కాని అర్హులైన ఓటర్లను గుర్తించి వారి పేర్లు జాబితాలో చేరేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు విలువైనదని, ప్రతి అర్హుడికి ఓటు హక్కు కల్పించడమే లక్ష్యంగా పనిచేయాలన్నారు. భవిష్యత్తులో కూడా పార్టీ ఆధ్వర్యంలో చేపట్టే కార్యక్రమాల్లో ఇదే క్రమశిక్షణ, సేవాభావంతో పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. సర్ కార్యక్రమంలో 99.61 శాతం నమోదు సాధనకు కృషి చేసిన ప్రతి బీఎల్ఏ, పార్టీ నాయకుడు, కార్యకర్తకు మరోసారి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

చెన్నారావుపేటలో ఘనంగా రైతు నేస్తం 100వ ఎపిసోడ్ సంబరాలు

చెన్నారావుపేట జూలై 28 ప్రజావాణి మండల కేంద్రంలోని స్థానిక రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు నేస్తం 100వ ఎపిసోడ్ విజయోత్సవం, విత్తన మేళా మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఎల్ నీనో ప్రభావంతో వర్షాలు తగ్గే అవకాశం ఉన్నందున రైతులు సాంప్రదాయ పంటలకు స్వస్తి చెప్పి, ప్రత్యామ్నాయ ఆరుతడి పంటల వైపు దృష్టి సారించాలని అధికారులు సూచించారు. తక్కువ నీటితో ఎక్కువ లాభాలనిచ్చే కందులు, మినుములు, వేరుశెనగ, జొన్నలు, రాగులు వంటి చిరుధాన్యాలు సాగు చేయాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ బాలకిషన్, మండల వ్యవసాయాధికారి గోపాల్ రెడ్డి, ఉద్యాన అధికారి తరుణ్, పీఏసీఎస్ ఛైర్మన్ గోపాల్ నాయక్, సిద్ధన రమేష్, బండి హరీష్, మంద యాకయ్య,ఏఈఓలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

మునిగలవీడులో పూరి గుడిసెలు పరిశీలన..

ప్రజావాణి,నెల్లికుదురు: మండలంలోని మునిగలవీడులో గతంలో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో ఇండ్ల కోసం అందజేసిన దరఖాస్తులపై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్థానిక ఎంపీడీవో సింగారపు కుమార్ గ్రామంలోని పూరిగుడిసెలు,రేకుల ఇండ్లను మంగళవారం సందర్శించి పరిశీలించారు.గ్రామ సర్పంచి బొల్లి కొండ చైతన్య నాగరాజు సూచన మేరకు ఇంకా మిగిలి ఉన్న పూరి గుడిసెలను సైతం ఎంపీడీవో విజిట్ చేశారు.ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రభుత్వం పేదలకు ఇస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా పక్కా ఇండ్లు లేని నిరుపేదల ఇండ్లను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచి బొల్లికొండ చైతన్య నాగరాజు,స్పెషలాఫీసర్ సోమ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి బి.వెంకన్న, కాంగ్రెస్ నాయకులు తుప్పతూరి రాజు యాదవ్, బైసర్ రాజేష్ ఇసంపెల్లి రమేష్ కరోబార్ ఉప్పలయ్య పాల్గొన్నారు.

ఎంపీడీఓ కార్యాలయంలోఅర్హులైన లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ

● కార్యక్రమంలో పాల్గొన్నహుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి



జమ్మికుంట జూలై 28 (ప్రజావాణి) హుజూరాబాద్ నియోజకవర్గంలోని వీణవంక మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పాల్గొని అర్హులైన లబ్ధిదారులకు చెక్కులను అందజేశారుఈ సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ దూరదృష్టితో ప్రవేశపెట్టిన కల్యాణలక్ష్మి షాదీ ముబారక్ పథకాలు వేలాది పేద కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసాగా నిలిచాయని అన్నారుఈ పథకాల ద్వారా నిరుపేద కుటుంబాలకు గౌరవప్రదమైన సహాయం అందిందని పేర్కొన్నారుకాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత ఈ పథకాల అమలులో జాప్యం జరుగుతోం దని ఆయన విమర్శించారు. కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కులను సకాలంలో అందజేయడంతో పాటు తులం బంగారం కూడా ఇవ్వాలని ప్రభుత్వాన్నిడిమాండ్. చేశారు ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలనివీణవంక జమ్మికుంట రైతుల ప్రయోజనాల కోసం పెండింగ్‌లో ఉన్న కాల్వల ప్రాజెక్టు నిర్మాణ పనులను పూర్తి చేయాలని అలాగే కాళేశ్వరం ప్రాజెక్టు నీటిని పంపుల ద్వారా ఎత్తిపోసి హుజూరాబాద్ నియోజకవర్గ రైతులకు సాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారుప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని ఆయన విమర్శించారు. రైతులు మహిళలు పేద కుటుంబాల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన బాధ్యత కావాలని ఎన్నికల హామీలను వెంటనే నెరవేర్చాలని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి డిమాండ్ చేశారుఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు అధికారులు లబ్ధిదారులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

చిన్నారులపై లైంగిక దాడుల నివారణలో ప్రభుత్వం విఫలం

చెన్నారావుపేట జూలై 28 ప్రజావాణి రాష్ట్రంలో చిన్నారులపై పెరుగుతున్న లైంగిక దాడులు, అత్యాచారాలను అరికట్టడంలో ప్రభుత్వం, హోంశాఖ పూర్తిగా విఫలమయ్యాయని అంతర్జాతీయ మానవ హక్కుల ఆర్గనైజేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు పాలకుర్తి విజయ్ కుమార్ విమర్శించారు. నర్సంపేటలో ఆయన మాట్లాడుతూ.. వివిధ శాఖల మధ్య సమన్వయం లేకపోవడంతో బాధితులకు భద్రత కరువైందని, బాధ్యులైన అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోందని ఆరోపించారు. వర్ధన్నపేట మండలంలో నాలుగేళ్ల చిన్నారిపై లైంగిక దాడికి పాల్పడిన హెచ్‌ఎం తాటికాయల భాస్కర్‌ను వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.

విద్యుత్ షాక్ తో గేదె మృతి



చిన్నశంకరంపేట,జూలై28,మన ప్రజావాణి: చిన్నశంకరంపేట మండలంలోని శాలిపేట గ్రామంలో ట్రాన్స్ఫార్మర్ ఎర్త్ వైర్ తగిలి గేదె మృతి చెందడం జరిగింది. షాలిపేట్ గ్రామానికి చెందిన రైతు బండారి రాములు తనకున్న పాడి గేదెను మేతకు తీసుకెళ్తుండగా ఎర్త్ వైర్ తగిలి విద్యుత్ షాక్ కు గురైందని తెలిపారు.దాదాపుగా 1,00,000 వరకు నష్టపోయానని రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. వెంటనే ప్రభుత్వం మరియు అధికారులు స్పందించి రైతుకు పరిహారం అందించి న్యాయం చేయాలని అధికారులను కోరారు.

మన పత్రిక ప్రజావాణి తెలుగు డైలీ

బుధవారం, జూలై 29, 2026

పెద్ది సుదర్శన్‌రెడ్డి త్వరగా కోలుకోవాలి

● గుంజేడు ముసలమ్మ తల్లి సన్నిధిలో బిఆర్ఎస్ నేతల ప్రత్యేక పూజలు



చెన్నారావుపేట జూలై 28 ప్రజావాణి నర్సంపేట మాజీ ఎమ్మెల్యే అభివృద్ధి ప్రదాత పెద్ది సుదర్శన్ రెడ్డి త్వరగా కోలుకొని పరిపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని ఆకాంక్షిస్తూ గుంజేడు ముసలమ్మ తల్లి సన్నిధిలో బిఆర్ఎస్ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమృతండా ఉప సర్పంచ్ బోడ సంపత్, గ్రామ పార్టీ అధ్యక్షుడు బోడ బాలు నాయక్ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక అర్చనలు చేసి మొక్కులు చెల్లించారు. ప్రజాక్షేమం కోసం నిరంతరం శ్రమించే పెద్ది సుదర్శన్ రెడ్డికి అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని వారు ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బోడ శ్రీనివాస్, బానోత్ రవీందర్, బోడ కాంతమ్మ, సుశీల-రవి,గుగులోతు వాల్యా, భూక్య బాలు, బోడ హరి, బానోతు రవి, మోహన్, రమేష్, హరి సింగ్, భీమ్ సింగ్, లాల్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్యూమరేషన్ పారాలను నిర్ణీత గడువులోగా పూర్తిచేయాలి

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జులై 28 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి (ప్రజావాణి) భీమ్ రెడ్డి నగర్ కాలనీలో ఎస్ఐఆర్ ప్రక్రియ పరిశీలన ఎస్ఐఆర్ హెల్ప్ డెస్కను సందర్శించిన అజయ్ యాదవ్, కొత్త కిషోర్ గౌడ్,సింగిరెడ్డి పద్మారెడ్డి, పోగుల దిలీప్ రెడ్డి ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో ప్రతి ఓటర్ భాగస్వామ్యం కావాలని విజ్ఞప్తి నిర్ణీత గడువులోపు ఎస్ఐఆర్ పారములు పూర్తి చేయాలని సూచన మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని భీమ్ రెడ్డి నగర్ కాలనీలో ఎస్ఐఆర్ ప్రక్రియ శరవేగంగా కొనసాగుతుంది. ఈ నేపథ్యంలో బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మా రెడ్డి, చెంగిచెర్ల డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోగుల దిలీప్ రెడ్డి, తదితరులు భీమ్ రెడ్డి నగర్ కాలనీ కమ్యూనిటీ హాల్లోని ఎస్ ఐ ఆర్ హెల్ప్ డెస్క్ కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా పలువురు ఓటర్లకు ఎస్ ఐ ఆర్ ఫారం లు అందించారు. అనంతరం ప్రతి ఓటరు తమ వివరాలను సక్రమంగా నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలని బిఎల్ఓ లకు సూచించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఎన్యూమరేషన్ ఫారమ్‌లను నిర్ణీత సమయంలో సమర్పించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో బి ఎల్ వో లు రాకేష్, అనిత ,సుశీల, బాబు, నరేందర్, బి ఎల్ ఏ లు, డివిజన్ నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

మైసంపల్లి లో బాల వికాస మంచినీటి శుద్ధి కేంద్రం పున : ప్రారంభం

● సర్పంచ్ సోమిరెడ్డి నరేష్ రెడ్డి

ప్రజావాణి,నంగునూరు, జులై 28:నంగునూరు మండలం మైసంపల్లి గ్రామంలో బాల వికాస మంచినీటి శుద్ధి కేంద్రాన్ని మంగళవారం పునః ప్రారంభించారు. అయిదు సంవత్సరాల నుంచి మూతపడిన మంచినీటి శుద్ధి ప్లాంట్ విషయాన్ని గ్రామ సర్పంచ్ సోమిరెడ్డి నరేశ్ రెడ్డి, మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు దృష్టికి తీసుకెళ్లారు. దీంతో హరీశ్ రావు బాల వికాస సంస్థ ప్రతినిధులతో మాట్లాడారు. మంచినీటి శుద్ధి కేంద్రానికి మరమ్మతులు చేసి గ్రామ ప్రజల భాగస్వామ్యంతో మంగళవారం పునః ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సోమిరెడ్డి నరేశ్ రెడ్డి మాట్లాడుతూ మంచినీటి శుద్ధి కేంద్రాన్ని ప్రారంభించడంతో గ్రామ ప్రజలు ఇతర గ్రామాలకు వెళ్లి మంచి నీళ్లు తెచ్చుకునే ఇబ్బందులు తొలగిపోయాయని తెలిపారు. ఈ సందర్భంగా హరీశ్ రావుకు, బాల వికాస సంస్థకు ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యే హరీశ్ రావు స్ఫూర్తితో మంచినీటి శుద్ధి కేంద్రంలో సభ్యత్వం పొందిన వారికి స్వంత ఖర్చులతో ఉచితంగా మంచినీటి క్యాన్లను అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాల వికాస మంచినీటి శుద్ధి కేంద్రం కార్యక్రమ అధికారి మధుసూదన్ రెడ్డి, ఉప సర్పంచ్, గ్రామపంచాయతీ పాల కవర్గం, గ్రామస్తులు ,బాల వికాస ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ శాఖ కార్యాలయాన్ని మంథని లోనే కొనసాగించాలి

● ఆర్డీవోకు వ్యవసాయ కార్మిక సంఘం వినతిపత్రం

మంథని నియోజకవర్గ ప్రతినిధి, జూలై 28, ప్రజావాణి:మండల వ్యవసాయ అధికారి కార్యాలయాన్ని మంథనిలోనే కొనసాగించాలని కోరుతూ వ్యవసాయ కార్మిక సంఘం అధ్వర్యంలో మంథని రెవిన్యూ డివిజినల్ అధికారి సురేష్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ మాట్లాడుతూ మంథని లో నిర్వహించబడుతున్న వ్యవసాయ శాఖ కార్యాలయాన్ని మంథని మండలం సూరయ్య పల్లి గ్రామంలోని రైతు వేదికలోకి మార్చడం సరికాదని అన్నారు. ఇప్పటికే మంథని లో కొన్ని ప్రభుత్వ కార్యాలయాలను జిల్లా కేంద్రానికి తరలించాలరని ఇప్పుడు వ్యవసాయ శాఖ కార్యాలయాన్ని శిథిలావస్థలో ఉన్నదని కారణంతో పక్క గ్రామానికి తరలించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూన్నామని అన్నారు. రైతులు పనుల నిమిత్తం 3 కిలోమీటర్లు వెళ్ళాల్సిన పరిస్థితి ఉన్నదని మండలంలోని అనేక గ్రామాలనుండి వచ్చే రైతులకు తీవ్రమైన ఇబ్బందులు ఎదురవుతాయని ఆవేదన వ్యక్తం చేసారు. మండల కేంద్రాన్ని విస్మరించి పక్క గ్రామానికి తరలించడం ఎంతవరకు సమజసం అని ప్రశ్నించారు. మండలంలోని 35 గ్రామాల నుండి ఆఫీస్ అడ్రస్ తెలియక గందర గోలానికి గురి అవుతున్నారని అన్నారు. ఆర్డీవో కార్యాలయం తో పాటు వివిధ శాఖల కార్యాలయాన్ని అద్దె భవనాలలో కొనసాగుతున్నాయి అని వ్యవసాయ శాఖా కార్యాలయాన్ని పక్క గ్రామానికి తరలించడం ఏమిటి అని అన్నారు. రైతులు అంటే అంత చిన్న చూపు ఎందుకు అని మండి పడ్డాడు. రైతుల సంక్షేమాన్ని, సౌకర్యాలను దృష్టిలో పెట్టుకొని మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు దృష్టి సారించి తరలించిన కార్యాలయాన్ని మంథనిలో పునరుద్దరించాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖా కార్మిక సంఘం జిల్లా సహాయక కార్యదర్శి ఏల్పుల సురేష్,వ్యవసాయ శాఖా కార్మిక సంఘం జిల్లా జిల్లా ఉపాధ్యక్షులు బావు రవి,నాయకులు మంథని కిష్టస్వామి ఉప్పు రమేష్, ఇరుగురాల ప్రసాద్ పాల్గొన్నారు.

250 గజాల స్థలం.. రూ.25 వేల పింఛన్.. నిఖార్సైన తెలంగాణ ఉద్యమకారులకే దక్కాలి!

- మహబూబాబాద్ జేఏసీకి కేసముద్రం మండల ఉద్యమకారుల దరఖాస్తులు అందజేత.
- మొదటి విడతలో 63 మంది వివరాల సమర్పణ.
- హామీలను నెరవేర్చే వరకు పోరాడుతాం,డివిజన్ కన్వీనర్ డాక్టర్ డలి సత్యనారాయణ.

కేసముద్రం జూలై 28, ప్రజావాణి.తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం నాడు ప్రాణాలను పణంగా పెట్టి పోరాడిన నిఖార్సైన ఉద్యమకారుల సంక్షేమానికి ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలని మహబూబాబాద్ డివిజన్ జేఏసీ కన్వీనర్ డాక్టర్ డోలి సత్యనారాయణ డిమాండ్ చేశారు. కేసముద్రం మండల తెలంగాణ ఉద్యమకారుల జాబితా కోసం మొదటి విడతలో దరఖాస్తు చేసుకున్న 63 మంది వివరాలను మంగళవారం మహబూబాబాద్‌లో ఆయనకు అధికారికంగా అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం ప్రతి ఉద్యమకారుడికి 250 చదరపు గజాల ఇంటి స్థలంతో పాటు, నెలకు రూ. 25,000 పింఛన్ ఇప్పించేందుకు జేఏసీ శాయశక్తులా కృషి చేస్తుందని స్పష్టం చేశారు. ఎందరో త్యాగధనుల పోరాట ఫలితంగానే నేడు పదవులు, అధికారాలు అనుభవిస్తున్నారని, కానీ అసలైన ఉద్యమకారులు ఇంకా న్యాయం కోసం ఎదురుచూడటం బాధాకరమన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగే వరకు జేఏసీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ దరఖాస్తుల అందజేత కార్యక్రమంలో మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కేసముద్రం మండల అధ్యక్షులు చాగంటి కిషన్, మండల ప్రధాన కార్యదర్శి షేక్ ఖాదర్ పాల్గొన్నారు. అలాగే విద్యార్థి యువజన జెఏసి పూర్వ కన్వీనర్ దండు శ్రీనివాస్, ఉద్యమకారులు కీర్తి సమ్మయ్య, జనిగల పరమేశ్వర్, తరాల విజయ్ తదితరులు పాల్గొని ఉద్యమకారుల గళాన్ని వినిపించారు.

ప్రాథమిక విద్య బలోపేతమే విద్యాభివృద్ధికి పునాది

- 1, 2వ తరగతుల విద్యార్థులకు చదవడం, రాయడం తప్పనిసరిగా నేర్పాలి
- కె.హైమావతి, జిల్లా కలెక్టర్
- పాలమాకుల జెడ్పీహెచ్ఎస్ ఆకస్మిక తనిఖీ
- మధ్యాహ్న భోజన నాణ్యతపై ఆగ్రహం

ప్రజావాణి,నంగునూరు,జులై 28 ప్రాథమిక స్థాయిలోనే విద్యార్థులకు చదవడం, రాయడం వంటి ప్రాథమిక నైపుణ్యాలు పటిష్టంగా అందిస్తే విద్యా వ్యవస్థ బలోపేతం అవుతుందని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అన్నారు. నంగునూరు మండలం పాలమాకుల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల నిర్వహణ, మధ్యాహ్న భోజన పథకం అమలు, ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమాలను పరిశీలించారు. ముందుగా పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. విద్యార్థులకు వడ్డించేందుకు సిద్ధం చేసిన అన్నం, వంకాయ, ఆలుగడ్డ, టమాట కూర, సాంబార్ తదితర వంటకాలను పరిశీలించారు. వాటి నాణ్యత, పరిమాణాలపై ఆరా తీశారు. పాఠశాలకు హాజరైన 108 మంది విద్యార్థులకు తయారు చేసిన కూర సరిపోతుందా అని ప్రశ్నించారు. సాంబారులో సొరకాయ, మునగ ముక్కలు కేవలం మొక్కుబడిగా వేసినట్లు కనిపిస్తున్నాయని అడిగారు. విద్యార్థుల సంఖ్యకు తగినంత పరిమాణంలో కూరగాయలు వినియోగించ లేదని గుర్తించారు. వంట సిబ్బందిపై అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థుల ఆరోగ్యం, పోషకాహారం విషయంలో నిర్లక్ష్యానికి తావు లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన కామన్ డైట్ మెనూను ప్రతిరోజూ తప్పనిసరిగా పాటించాలని చెప్పారు. ప్రతి వంటకం విద్యార్థులందరికీ సరిపోయే విధంగా, రుచికరంగా, పోషక విలువలతో తయారు చేయాలని ఆదేశించారు. నిబంధనలకు విరుద్ధంగా ఇష్టానుసారంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ విషయంలో ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడికి సూచించారు. అనంతరం పాఠశాలలో జరుగుతున్న ఎస్టీటీ ఉపాధ్యాయుల శిక్షణ తరగతులను సందర్శించి, ఉపాధ్యాయులతో ప్రత్యక్షంగా మాట్లాడారు. ముఖ్యంగా 1వ, 2వ తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ కేంద్రీకరించాలని సూచించారు. ఆ తరగతుల విద్యార్థులకు చదవడం, రాయడం ఎట్టి పరిస్థితుల్లోనూ నేర్పించాలని, విద్యా పునాదులు బలంగా ఉండేలా కృషి చేయాలని ఆదేశించారు. 3వ, 4వ తరగతుల విద్యార్థులకు బోధించే ప్రతి సబ్జెక్టును కార్యాచరణ ఆధారిత పద్ధతుల్లో(యాక్టివిటీ బేస్డ్ లెర్నింగ్) బోధించాలని సూచించారు. పిల్లలు ఆసక్తిగా, ఆనందంగా నేర్చుకునే వాతావరణాన్ని తరగతి గదుల్లో సృష్టించాలని తెలిపారు. కేవలం పాఠ్యాంశాల బోధనకే పరిమితం కాకుండా, విద్యార్థుల్లో ఆలోచనా శక్తి, సృజనాత్మకత పెంపొందే విధంగా బోధనా పద్ధతులు ఉండాలని పేర్కొన్నారు. ప్రాథమిక విద్య బలోపేతం అయితేనే ప్రభుత్వ విద్యా వ్యవస్థపై తల్లిదండ్రుల్లో విశ్వాసం పెరుగుతుందని కలెక్టర్ అన్నారు. చిన్న వయస్సులోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తే, తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లలను చేర్పించేందుకు మరింత ఆసక్తి చూపుతారని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని చెప్పారు ప్రతి ఉపాధ్యాయుడు బాధ్యతాయుతంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. పాఠశాలలలో విద్యా ప్రమాణాలు, మధ్యాహ్న భోజన నాణ్యత, విద్యార్థుల హాజరు తదితర అంశాలపై జిల్లా యంత్రాంగం నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తుందని కలెక్టర్ స్పష్టం చేశారు.

నాయిబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా ఎల్లమ్మ తల్లి బోనాల ఊరేగింపులిప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారి తనయుడు చింత సాయినాథ్, మాజీ సీడీసీ చైర్మన్ లు కాసాల బుచ్చిరెడ్డి విజేందర్ రెడ్డి

సంగారెడ్డి మన ప్రజావాణి జులై :29 సంగారెడ్డి పట్టణంలో నాయిబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ ఎల్లమ్మ తల్లి బోనాల ఊరేగింపు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగింది. సంగారెడ్డి ఐబీ నుంచి ప్రారంభమైన ఈ బోనాల ఊరేగింపు అస్తబల్ వరకు సంప్రదాయబద్ధంగా కొనసాగింది. డప్పు చప్పుళ్లు, భక్తిగీతాలు, పోతరాజుల విన్యాసాలు, మహిళల బోనాలతో ఊరేగింపు ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ తనయుడు చింత సాయినాథ్ , మాజీ సీడీసీ చైర్మన్ కు కాసాల బుచ్చిరెడ్డి , విజేందర్ రెడ్డి పాల్గొని శ్రీ ఎల్లమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. అనంతరం బోనాల ఊరేగింపులో పాల్గొని భక్తులను పలకరించారు.
వారితో కలిసి చిందులు వేస్తూ సందడి చేశారు...
ఈ సందర్భంగా నిర్వాహకులు చింత సాయినాథ్ , కాసాల బుచ్చిరెడ్డి , విజేందర్ రెడ్డి లను శాలువాలతో ఘనంగా సన్మానించి తమ కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజలందరికీ అమ్మవారి కటాక్షం లభించాలని,ప్రతి ఇంటా సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలు వెల్లివిరియాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాసిని శ్రీకాంత్, రవి, సంగారెడ్డి నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు లకుడారం మాణిక్ ప్రభు పట్టణ కమిటీ గౌరవ అధ్యక్షులు దత్తాత్రి, ప్రధాన కార్యదర్శి శ్రీశైలం, కార్యనిర్వాహక అధ్యక్షులు సాయినాథ్, యూత్ కమిటీ గౌరవ అధ్యక్షులు ఆంజనేయులు, అధ్యక్షులు చరణ్, ప్రధాన కార్యదర్శి రాము, యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ సురేష్, మురళి, స్వాగత్ ప్రభు, పెంటయ్య, హనుమంతు, సాయి కిరణ్, అక్షయ్, అఖిల్, ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు యాదయ్య, ప్రధాన కార్యదర్శి సుకుమార్, సత్యనారాయణ, మహిళ కమిటీ సభ్యులు సుధామణి,పద్మావతి,పట్టణ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. నాయిబ్రాహ్మణ సంఘం నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, మహిళలు, యువకులు, పాల్గొన్నారు.

బీరప్ప గడ్డ కమ్యూనిటీ హాల్ కు మహార్దశ

● చిల్కా నగర్ మాజీ కార్పొరేటర్ బన్నాల గీత

మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా జులై 28 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి (ప్రజావాణి) 15 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న బీరప్ప గడ్డ మొదటి అంతస్తు కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనుల పర్యవేక్షణ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ బీరప్ప గడ్డ డివిజన్లోని బీరప్ప గడ్డ లైబ్రరీ వెనకాల ఉన్న కమ్యూనిటీ హాల్ మొదటి అంతస్తు నిర్మాణ పనులను సుమారు 15 లక్షల రూపాయలతో నిర్మిస్తున్నామని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ అన్నారు. అనంతరం ప్రవీణ్ ముదిరాజ్ కమ్యూనిటీ హాల్ మొదటి అంతస్తు నిర్మాణాన్ని కాంట్రాక్టర్ జిహెచ్ఎంసి అధికారులతో పర్యవేక్షిస్తూ ...కమ్యూనిటీ హాల్లో లో వెంటిలేషన్ ఎక్కువ ఉండే విధంగా ఎక్కువ కిటికీలు పెట్టాలని ,అదేవిధంగా డోర్ సైజు కూడా పెద్దదిగా ఉండే విధంగా పెట్టమని, ఎలక్షన్ల సమయంలో ఎలక్షన్ బూత్ గా ఉన్న ఈ కమ్యూనిటీ హాల్లో ప్రజలు తరచుగా ఎక్కువ శాతం మంది వచ్చి పోతూ ఉంటారని తెలుపుతూ ,తలుపు నిర్మాణం పెద్దగా ఉండే విధంగా చర్యలు చేపట్టాలని జిహెచ్ఎంసి అధికారులను కోరడం జరిగింది, అదే కాకుండా కాంట్రాక్టర్ కూడా నిర్మాణ సమయంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని నిర్ణీత సమయంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణం పూర్తి చేసి బీరప్ప గడ్డ ప్రజలకు అందించాలని అన్నారు. కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పండ్ల కిషన్ గౌడ్,వంజరి నర్సింగ్ రావు ,తిరుపతి యాదవ్, కోల వరుణ్ గౌడ్, శ్రీనివాస్ యాదవ్,వెంకట్‌రెడ్డి,ప్రవీణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

నిందితుని కోర్టులో హాజరుపరచిన పోలీసులు

ప్రజావాణి,ఇనుగుర్తి:తప్పించుకుని తిరుగుతున్న వ్యక్తికి న్యాయస్థానం నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేయడంతో నిందితుని పట్టుకొని కోర్టులో హాజరు పరిచినట్లు ఇనుగుర్తి ఎస్ఐ కరుణాకర్ తెలిపారు. మండలంలోని చిన్నముప్పారం గ్రామానికి చెందిన మల్లం రాజు ఓ హత్య నేరం కేసులో మూడు నెలలు జైలు శిక్ష అనుభవించి బెయిల్ పై వచ్చాడు. న్యాయస్థానం ఆదేశించిన వాయిదాల మేరకు కోర్టుకు హాజరు కాకుండా తప్పించుకొని తిరుగుతున్నాడని ఎస్ఐ పేర్కొన్నారు. దీంతో న్యాయస్థానం నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేయడంతో నిందితుని తాము అదుపులోకి తీసుకొని మంగళవారం జిల్లా జడ్జి ముందు హాజరు పరిచి మహబూబాబాద్ సబ్ జైలుకు తరలించినట్లు ఎస్సై వెల్లడించారు.

ఘనంగా ఎంపీ ఈటల రాజేందర్ జమున దంపతుల వివాహ మహోత్సవ వేడుకలు

- హుజురాబాద్ ప్రజలుఈటల రాక కోసం ఎదురుచూస్తున్నారు
- బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు
- జమ్మికుంట పట్టణ బీజేపీ మాజీ ఆధ్యక్షుడు జీడీ మల్లేష్
- పట్టణ ఉపాధ్యక్షుడు కొమ్ము అశోక్ ఆధ్వర్యంలో ఘనంగా దంపతుల వేడుకలు

జమ్మికుంట జులై 28 (ప్రజావాణి) జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తా వద్ద బిజెపి శ్రేణులు ఈటల రాజేందర్ జమునపెండ్లి రోజు వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు, జమ్మికుంట పట్టణ బీజేపీ మాజీ ఆధ్యక్షుడు జీడీ మల్లేష్,పట్టణ ఉపాధ్యక్షుడు కొమ్ము అశోక్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల నేతగా ఈటల రాజేందర్ కి తెలంగాణాలో మంచి పేరు ప్రతిష్టలు ఉన్నవని బీజేపీ నాయకులుకొనియాడారుఅనునిత్యం పేద ప్రజల సమస్యల పరిస్కారం కోసం పోరాడే వ్యక్తి ఈటల అని అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో ఈటల రాజేందర్ పాత్ర ఎనలేనిదని నాయకులుగుర్తుచేశారు హుజురాబాద్ నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా మంత్రిగా ఈటల రాజేందర్ ఎనలేని సేవ చేసి హుజురాబాద్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచాడని వారు కితాబిచ్చారు హుజురాబాద్ నియోజకవర్గం లో ఎవరికి ఏ ఆపద వచ్చిన గుర్తొచ్చే వ్యక్తి ఈటెల రాజేందర్ అని, ప్రతి ఇంటిలో ఈటలను పెద్దకొడుకు లాగ బావిస్తారని తెలిపారు. ఈటల రాజేందర్ ఎదుగుదలను చూసి ఓర్వలేక ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఈటల పైన అసత్యపు ఆరోపణలతో పార్టీ నుండి వెళ్లగొట్టాడనిఅప్పుడు ఈటల రాజేందర్ సతీమని జామునమ్మ అతనికి అండగా ఉండి ప్రెస్ మీట్ పెట్టి అధర్మానికి వ్యతిరేకంగా మీరు కొట్లాడండి మీకు నేను కష్టపడి డబ్బులు సంపాదించి ఇస్తానని చెప్పి చెప్పిన గొప్ప వ్యక్తి జమునమ్మ అని గుర్తు చేశారు. 2021లో జరిగిన ఎన్నికల్లో కేసీఆర్ కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టి,ప్రజలను అనేక రకాల ప్రలోభాలకు గురిచేసిన హుజురాబాద్ ప్రజలు మాత్రం ధర్మం వైపు నిలబడి ఈటల రాజేందర్ కి అండగా ఉండి గెలిపించుకున్నారని ఆ గెలుపు చారిత్రాత్మకమైనదని అన్నారు అలాంటి నాయకున్ని 2023 లో జరిగిన ఎన్నికల్లో కౌశిక్ రెడ్డి కుటుంబం చేసిన సెంటిమెంట్ బ్లాక్ మెయిల్ లోపడి ఓడగొట్టుకొని ఈ ప్రాంత ప్రజలు చాలా బాధపడుతున్నారని బీజేపీ నాయకులు తెలిపారు ఇప్పటికీ హుజురాబాద్ నియోజకవర్గంలో ఈటల రాజేందర్ చేసిన అభివృద్ధి కనపడుతుంది తప్ప ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి చేసింది శూన్యమని అన్నారు. ఇప్పటికి హుజరాబాద్ నియోజకవర్గంలో ఎవరికి ఏ ఆపద వచ్చినా ఈటల రాజేందర్ ఇంటి తలుపు తడుతున్నారనిమళ్ళీ ఈటల రాజేందర్ హుజురాబాద్ కు రావాలని ఇక్కడి ప్రజలు కోరుకుంటున్నారని నాయకులు తెలిపారురాబోయే రోజుల్లో తెలంగాణలో బీజేపీ అధికారం రావడంలో ఈటల రాజేందర్ ప్రముఖ పాత్ర పోషించే విధంగా భగవంతుడు ఆయనకు శక్తిని ఇవ్వాలనికోరారురాజేందర్ జమున దాంపత్య జీవితం సుఖ సంతోషాలతో నిండు నూరేండ్లు వుండాలని దేవున్ని ప్రార్థించారు. ఈ కార్యకమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావుతో పాటు జీడి మల్లేష్,కొమ్ము అశోక్ ఇల్లందకుంట మండల బీజేపీ మాజీ ఆధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి పల్లపు రవిపోడేటి అనిల్ సర్పంచులు గట్టు వీరన్న గౌడ్ గరిగంటి శ్రీధర్ అంబరగొండ బాపురావు,బిజెపి నాయకులు కట్కూరి నర్సిరెడ్డి, మేకల సుధాకర్ రెడ్డి మైనార్టీ నాయకుడు నస్సిరోద్దీన్ బీజేపీ నాయకులు గాదె మహేష్ రాచపల్లి వెంకటేష్,ఆరెల్లి భాస్కర్ చింతల మహేందర్ కోరే రవీందర్ మేదరి రవీందర్ పరశురాం గౌడ్ గండికోట సమ్మయ్య పసునూటి శివ లకిడే రాజుపనికారి రమేష్,ఉడుగుల మహేందర్ మురికి మహేష్ కొండపర్తి ప్రవీణ్,ముకుంద సుధాకర్ బుర్ర కుమార్ నాయిర్నేని రమేష్,బొజ్జ శరత్ మల్లాడి సమ్మి రెడ్డి,సుంకరి శ్రీనివాస్ శనిగరపు రవి సమ్మయ్య,కొండ్ల నగేష్ మోతే అర్జున్, సంతోష్ పర్లపెల్లి శ్రీనివాస్, కుక్కల రమేష్ ఎదులాపురం అశోక్,పసునూటి మల్లికార్జున్, పంజాల సంతోష్ గౌడ్ నాగపురి విజయ్ చంద సంతోష్ అప్పాల రవీందర్ తాళ్లపల్లి పాని గౌడ్ తదితరులు పాల్గొన్నారు

నీట్ విద్యార్థుల ఆత్మహత్యలన్నీ కచ్చితంగా ప్రభుత్వ హత్యలే: సిపిఐ

నేరేడుచర్ల,ప్రజావాణి జూలై 28:నీట్ విద్యార్థుల ఆత్మహత్యలు కేంద్ర ప్రభుత్వ హత్యలేనని సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు విమర్శించారు. సిపిఐ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల పట్టణ సిపిఐ కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం ముందు నీట్ రద్దు వల్ల కలత చెంది ఆత్మహత్య చేసుకొని అమరులైన 23 మంది విద్యార్థులకు కొవ్వొత్తులతో సాయంత్రం నివాళులర్పించి వారి ఆశయాలను సాధిస్తామని నినాదాలు చేశారు. నీట్ మరో విద్యార్థిని కూడా ఆత్మహత్య చేసుకుందని కేంద్రపాపం ఎందరిని బలి తీసుకుంటుందో తెలియదని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, విద్యార్థి మృతులకు రూ. కోటి పరిహారంఇవ్వాలని, దేశవ్యాప్తంగా ఉద్యమంలో పాల్గొన్న యువకులు విద్యార్థులపై కేసులు ఎత్తివేయాలన్న డిమాండ్లకు అంగీకరించిన కేంద్రం బీహార్ బెంగాల్ అస్సాం తదితర రాష్ట్రాల్లో విద్యార్థులపైఎఫ్ఐఆర్ నమోదు చేసిఅరెస్టు చేయటం దారుణం అన్నారు. రేపటిలోగాకేసులను ఎత్తేయకపోతే మళ్లీ ఉద్యమిస్తామని సీజెపి అల్టిమేట్ ఇచ్చిందని,ఇచ్చిన హామీలన్నీ చిత్తశుద్ధితో అమలు చేయాలని, విద్యా వ్యవస్థను పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేయాలని డిమాండ్ చేశారు. . కేంద్రం నిరుద్యోగ యువకులు విద్యార్థులపై కక్షపూరిత వైఖరిని అనుసరించటం, ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించకపోవడం దారుణం అన్నారు. హామీలను అమలు చేయకుంటే మళ్లీ ఉద్యమం తప్పదని పార్టీ పూర్తిస్థాయిలో మద్దతు ఇచ్చి పోరాడుతుందన్నారు. సిపిఐ నేతలు మండల సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి, బీసీ హక్కుల సాధన సమితి జిల్లా గౌరవాధ్యక్షుడు చిలకరాజు శ్రీను జిల్లా సహాయ కార్యదర్శి కొమ్మరాజువెంకట్ ఏఐవైఎఫ్ మండల అధ్యక్షుడు పరికె భరత్ బీసీ హక్కుల సాధన సమితి మండల అధ్యక్షుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్ శ్రీపాద శ్రీనివాసచారి ఏఐఎస్ఎఫ్ మరియు ఏఐవైఎఫ్ నాయకులు సూర్య తేజ అరవింద్ గౌతం కొడకండ్ల వేణు చారి కడివెండి రామకృష్ణ చారి కన్నెగంటి రవి సంజయ్ చరణ్ జాఫర్ సుమంత్ పాశం వినయ్ తదితరులు పాల్గొన్నారు.

భీమ్ రెడ్డి నగర్ కాలనీలో ఎస్ఐఆర్ ప్రక్రియ పరిశీలన

- ఎస్ఐఆర్ హెల్ప్ డెస్క్లను సందర్శించిన అజయ్ యాదవ్,కొత్త కిషోర్ గౌడ్,సింగిరెడ్డి పద్మారెడ్డి, పోగుల దిలీప్ రెడ్డి
- ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో ప్రతి ఓటర్ భాగస్వామ్యం కావాలని విజ్ఞప్తి
- నిర్ణీత గడువులోపు ఎస్ఐఆర్ పారములు పూర్తి చేయాలని సూచన

మేడిపల్లి జూలై 28(మన ప్రజావాణి) మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని భీమ్ రెడ్డి నగర్ కాలనీలో ఎస్ఐఆర్ ప్రక్రియ శరవేగంగా కొనసాగుతుంది. ఈ నేపథ్యంలో బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్,మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్,మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మా రెడ్డి,చెంగిచెర్ల డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోగుల దిలీప్ రెడ్డి,భీమ్ రెడ్డి నగర్ కాలనీ కమ్యూనిటీ హాల్లోని ఎస్ ఐ ఆర్ హెల్ప్ డెస్క్ కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా పలువురు ఓటర్లకు ఎస్ ఐ ఆర్ ఫారం లు అందించారు. అనం తరం ప్రతి ఓటరు తమ వివరాలను సక్రమంగా నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలని బిఎల్ఓ లకు సూచించారు. ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకుని తమ ఎన్యూమరేషన్ ఫారమ్లను నిర్ణీత సమయంలో సమర్పిం చాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో బి ఎల్ వో లు రాకేష్,అనిత, సుశీల,బాబు,నరేందర్,బి ఎల్ ఏ లు,డివిజన్ నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలి

- తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షురాలు దబ్బడి చంద్రకళ
- జిల్లా ఉపాధ్యక్షుడు మంద భాస్కర్ యాదవ్

ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, జూలై 28 తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన ఉద్యమకారులను ప్రభుత్వం వెంటనే గుర్తించి, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల ఫోరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షురాలు దబ్బడి చంద్రకళ, జిల్లా ఉపాధ్యక్షుడు మంద భాస్కర్ యాదవ్ డిమాండ్ చేశారు. మంగళవారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, 2001 నుంచి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సాగిన ఉద్యమంలో అనేక కష్టనష్టాలను ఎదుర్కొన్నామని గుర్తు చేశారు. జైలు జీవితాలు గడుపుతూ, కుటుంబాల పోషణకూ ఇబ్బందులు ఎదురైనా, సొంత ఆస్తులు, నగలు విక్రయించి ఉద్యమాన్ని కొనసాగించామని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఉద్యమకారులను ఆదుకుంటామని, జార్ఖండ్ రాష్ట్రం తరహాలో పింఛన్లు, ఇళ్లు, 250 గజాల ఇంటి స్థలాలు కల్పిస్తామని సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఆ హామీలను విశ్వసించే కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చామని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు గడిచినా హామీల అమలులో పురోగతి కనిపించడం లేదని వారు విమర్శించారు. ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియ కోసం కేకే అధ్యక్షతన శోభన్ రెడ్డి, రాములు నాయక్, పొన్నం ప్రభాకర్, అద్దంకి దయాకర్ తదితరులతో కమిటీ ఏర్పాటు చేయడాన్ని స్వాగతిస్తున్నప్పటికీ, ఆ ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. ప్రస్తుతం అనేక మంది ఉద్యమకారులు ఆర్థిక ఇబ్బందులతో జీవిస్తున్నారని, రానున్న పండుగలలోపు గుర్తింపు కార్డులు జారీ చేసి, ఎన్నికల హామీలైన పింఛన్లు, ఇళ్లు, ఇంటి స్థలాల వంటి సంక్షేమ పథకాలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల ఫోరం మైనార్టీ జిల్లా అధ్యక్షుడు ఎండీ ఖతీజా, ఆలేటి ఎల్లమ్మ, గడ్డం లక్ష్మి, మొలుగూరి నర్సయ్య, పెర్క రాయమల్లు, ఈదునూరి శంకర్, బోసెలి శాంత తదితరులు పాల్గొన్నారు.

మూడు నెలలుగా జీతాలు లేక ఇబ్బందులు

- ఎంపీడీవోకు ఫీల్డ్ అసిస్టెంట్ల వినతి

మంథని నియోజకవర్గ ప్రతినిధి, జూలై 28, ప్రజావాణి: మంథని మండలంలోని విబిజి రాంజీలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లు గత మూడు నెలలుగా జీతాలు అందక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. ఈ సమస్యను వెంటనే పరిష్కరించి పెండింగ్లో ఉన్న జీతాలను విడుదల చేయాలని కోరుతూ మంథని ఎంపీడీవో శ్రీజా రెడ్డికి వినతిపత్రం అందజేశారు. తమ కుటుంబాల పోషణ కష్టంగా మారిందని, సంబంధిత అధికారులు స్పందించి త్వరితగతిన జీతాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

వీర్నపల్లిలో తెలంగాణ జలసిరి కార్యక్రమం

- వర్షపు నీటిని ఒడిసిపట్టి...
- పంటలకు బంగారు భవిష్యత్ నిర్మిద్దాం...
- ఎంపిడిఓ వీర్నపల్లి

వీర్నపల్లి జూలై 29 ప్రజావాణి:మండల ఎంపిడిఓ కార్యాలయంలో మంగళవారం రోజు జలసిరి కార్యక్రమంలో భాగంగా చేయు పనులు వ్యక్తిగత ఇంకుడు గుంతలు, కమ్యూనిటీ ఇంకుడు గుంతలు, బోర్ వెల్ రీఛార్జి పనులు, రైతుల పొలంలో పారం పాండు ల నిర్మాణం పనుల పై శిక్షణ కార్యక్రమం వీడియో కాన్ఫిరెన్స్ ద్వారా రాష్ట్ర కార్యాలయం నుండి నిర్వహించడం జరిగింది ఎంపిడిఓ శ్రీలేఖ,ఎంపీఓ బిరయ్య,ఏపిఓ శ్రీహరి, పంచాయతీ కార్యదర్శులు,టెక్నీకల్ అస్టెంట్లు, ఫీల్డ్ అస్టెంట్లు, క్షేత్రసహాయకులు ఉన్నారు

ఇందిరమ్మ ఇంటి కలకు ఊతం..!

- బీర్కూర్లో డబుల్ బెడ్రూమ్ లబ్ధిదారులకు గోడ గడియారాల పంపిణీ

బీర్కూర్: మండల కేంద్రంలోని నూతన ఇందిరమ్మ డబుల్ బెడ్రూమ్ ఇళ్ల లబ్ధిదారులకు గ్రామ సర్పంచ్ అరిగే ధర్మతేజ, మండల తహసీల్దార్ సవాయిసింగ్ గోడ గడియారాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను లబ్ధిదారులు త్వరితగతిన ప్రారంభించి పూర్తి చేయాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని ప్రతి లబ్ధిదారుడు సొంత ఇంటి కలను సాకారం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి గంగారం, ఉప సర్పంచ్ పరమేష్, వార్డు సభ్యులు, స్థానిక నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

గిరిజన బాలుర వసతి గృహాన్ని తనిఖీ చేసిన ఎంపీడీవో దామోదర్

చిన్నశంకరంపేట,జూలై28,మన ప్రజావాణి: చిన్నశంకరంపేట మండల కేంద్రంలోని గిరిజన బాలుర వసతి గృహాన్ని ఎంపీడీవో దామోదర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్లో ఉన్నటువంటి మూత్రశాలలను పరిశుభ్రంగా ఉంచాలని నిర్వాహకులు సూచించారు. అలాగే విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, మెనూ ప్రకారం భోజనం విద్యార్థులకు ఇవ్వాలని నిర్వాహకులకు సూచించారు. హాస్టల్లో నీటి వసుతులు మరియు ఇతర సౌకర్యాల గురించి వార్డిని అడిగి తెలుసుకున్నారు. హాస్టల్ పరిసర ప్రాంతాలలో నీరు ఎక్కడ నిల్వ లేకుండా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ అధికారులు తదితరులు ఉన్నారు.

గురు పౌర్ణమి ముస్తాబైన సాయిబాబా ఆలయం

మంథని నియోజకవర్గ ప్రతినిధి, జూలై 28, ప్రజావాణి: గురుపూర్ణిమ పుణ్య దినములు పురస్కరించుకొని మంథని పట్టణంలో శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయాన్ని అందంగా అలంకరించారు. కలియుగంలో శ్రీ షిరిడి సాయిబాబాను గురువుగా స్వీకరించిన భక్తులు బాబా ఆలయంలో నిర్వహించే ప్రత్యేక కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఈ సందర్భంగా ఆలయంలో మూడు రోజులపాటు యోగిరాజ శతకము పారాయణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. బుధవారం గురుపూర్ణిమ సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆలయ అర్చకులు కోరారు.

ఏ ఎస్ డి జాబితాపై గ్రామసభల నిర్వహణ

చిన్నశంకరంపేట,జూలై28, మన ప్రజావాణి: చిన్నశంకరంపేట మండల పరిధిలోని చెన్నాయపల్లి,గజగట్లపల్లి, వెంకట్రావుపల్లి,టీ మాందాపూర్ తాండ, మరియు జంగారాయి తాండ తో పాటు పలు గ్రామాలలో బిఎల్ఓ లు మరియు బిఎల్ఎ లతో సర్పంచ్ల ఆధ్వర్యంలో గ్రామసభలు నిర్వహించారు. జంగారై తండాలో నిర్వహించిన సమావేశానికి తహసిల్దార్ మాలతి హాజరై ఏ ఎస్ డి జాబితాలోని పేర్లను గ్రామస్తులకు చదివి వినిపించారు. చనిపోయిన వారి యొక్క పేరును ఓటర్ లిస్ట్ ల నుండి తీసివేయాలని, అలాగే రెండు చోట్ల ఓటు హక్కు కలిగి ఉన్నవారు ఏదైనా ఒక ప్రాంతంలో ఉంచుకోవాలని, మరొకచోట తొలగించాలని, అలాగే షిఫ్ట్ అయిన ఓటర్ వివరాలను కూడా గుర్తించాలని బి ఎల్ ఓ లకు సూచించారు. సర్పంచులు మరియు ప్రజా ప్రతినిధులు అన్ని రాజకీయ పార్టీల అభిప్రాయాలు విన్న తర్వాత తుది జాబితాను ఖరారు చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, అధికారులు, బి ఎల్ వో లు, పంచాయతీ సెక్రెటరీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

సాదుల్లానగర్ గ్రామంలో ఎస్ ఐ ఆర్ సమగ్ర ఓటర్ నమోదు కార్యక్రమం పై డిప్యూటీ తహసిల్దార్ కరుణాకర్ రావు ఆధ్వర్యంలో గ్రామసభ

మన సమగ్ర ప్రజావాణి జూలై 28 (సాదుల్లానగర్) సంగారెడ్డి జిల్లా ప్రతినిధి మండల పరిధిలోని సాదుల్లానగర్ గ్రామంలో ఎస్ఐఆర్ సమగ్ర ఓటర్ నమోదు కార్యక్రమం నిర్వహించారు.గ్రామ సర్పంచ్ లక్ష్మి కృష్ణ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహసిల్దార్ కరుణాకర్ రావు మాట్లాడుతూ ఓటర్లు తమ ఓటు నమోదు ప్రక్రియను వినియోగించుకునే అవకాశం ఆగస్టు 3వ తారీఖు లోపు వారి పూర్తి డాటా గ్రామ బి ఎల్ ఓ కు తెలుపాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి విక్రాంత్ రెడ్డి,ఉప సర్పంచ్ పల్లవి ప్రసాద్,బి ఎల్ ఓ మంజుల,గ్రామపంచాయతీ సభ్యులు నాగరాజు, బాన్సువాడ శ్రీకాంత్ గౌడ్,శేఖర్,మాజీ సర్పంచ్ భాస్కర్ గౌడ్,మాజీ గ్రామపంచాయతీ సభ్యులు వనరి గారి వీరేశం. గడ్డం రామరాజు. తలారి భాస్కర్ గ్రామ పెద్దలు యువకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

నూతన కలెక్టరేట్ చివరి దశ సుందరీకరణ పనులను వేగవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు.

ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజావాణి):-నూతన కలెక్టరేట్ భవన సముదాయంలో కొనసాగుతున్న చివరి దశ సుందరీకరణ పనులను వేగవంతం చేసి, నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ నిర్ణీత గడువులో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం నూతన సమీకృత కలెక్టరేట్ భవన నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా భవన సముదాయంలో చేపడుతున్న ల్యాండ్‌స్కేపింగ్,అంతర్గత రహదారులు, పచ్చదనం, విద్యుత్ దీపాల ఏర్పాటు, పార్కింగ్, తాగునీటి సౌకర్యం, పారిశుద్ధ్యం, ఉద్యానవన అభివృద్ధి తదితర పనుల పురోగతిని సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలకు అన్ని శాఖల సేవలు ఒకే చోట మెరుగైన వాతావరణంలో అందించే విధంగా నూతన కలెక్టరేట్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని అన్నారు.మిగిలిన పనులను ప్రణాళికాబద్ధంగా పూర్తి చేసి, భవన సముదాయం పరిశుభ్రంగా, ఆకర్షణీయంగా ఉండేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి,ఆర్ అండ్ బి ఈ ఈ శ్యామ్ సింగ్ మునిసిపాలిటీ కమిషనర్ సంపత్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పరిగి మునిసిపాలిటీ నస్కల్ గ్రామ రైతు వేదికలో రైతు నేస్తం ఉత్సవాలు

ప్రజా వాణి,వికారాబాద్ జిల్లా పరిగి,జూలై 28:ప్రభుత్వం ప్రతి మంగళవారం నిర్వహిస్తున్న రైతు నేస్తం కార్యక్రమం 100 వారాలు అయినందువల్ల పరిగి వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు నేస్తం ఉత్సవాలు జరిపారు ఈ కార్యక్రమానికి పరిగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భూమన్న పరశురాం రెడ్డి, పరిగి పిఏసిఎస్ చైర్మన్ సిద్ధాంతి పార్థసారథి సారధి,మరియు హార్టికల్చర్ జిల్లా అధికారి సత్తార్,మండల వ్యవసాయ అధికారి రజిత ఏఈఓ లు,రైతులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీధర్,రత్నం,ప్రేమ్, మమ్మద్,బాబు,బందయ్య, పాల్గొన్నారు కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీధర్ , రత్నం, ప్రేమ్, మమ్మద్,బాబు, బందయ్య, పాల్గొన్నారు.

వంగపల్లి గ్రామంలో SIR ప్రోగ్రాం పూర్తి



ప్రజావాణి 28జులై 2026హన్మకొండ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గం కమలాపురం మండలం వంగపల్లి గ్రామం లో 256బూతులో 100% SIR ప్రోగ్రాం పూర్తి చేసిన BLO ప్రభావతి హుజురాబాద్ ఇంచార్జ్ ప్రణయ్ బాబు గారి ఆదేశాలతో కమలాపురం మండల్ లో BLA సహకారంతోచాలా చర్కుగా సాగుతుడని అతి త్వరలో అన్ని బూతులో 100%పూర్తి చేస్తుమనితెలిపారు వంగపల్లి గ్రామం లో 100%పూర్తి కోసం కృష్ణ చేసిన కాంగ్రెస్ నాయకులు పోడెటి బిక్షపతి చిలువేరు సంపత్ గూడెపు మొగిలి రవి తదితరులు పాల్గొన్నారు

స్పోర్ట్స్ కోటాలో బాసర ట్రిపుల్ ఐటీలో సీటు

- సాధించిన గట్ల మల్యాల విద్యార్థిని షణ్ముఖ ప్రియ"

ప్రజావాణి,నంగునూరు, జూలై 28:సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం గట్ల మల్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని బానోతు షణ్ముఖప్రియ స్పోర్ట్స్ కోటాలో బాసర ట్రిపుల్ ఐటీలో సీటు సాధించింది. స్పోర్ట్స్ కోటాలో సీటు సాధించడం అత్యంత ప్రతిభ, కృషి, క్రమశిక్షణకు నిదర్శనమని విద్యావేత్తలు పేర్కొన్నారు. ఈ విజయంతో ప్రస్తుత విద్యా సంవత్సరంలో గట్ల మల్యాల ఉన్నత పాఠశాల నుంచి బాసర ట్రిపుల్ ఐటీలో సీట్లు సాధించిన విద్యార్థుల సంఖ్య ఐదుకు చేరింది. ప్రధానోపాధ్యాయులు మాదాసి రమేశ్ మాట్లాడుతూ షణ్ముఖ ప్రియ సాధించిన విజయం పాఠశాలకు ఎంతో గర్వకారణమని అన్నారు. క్రీడలతో పాటు విద్యలోనూ రాణిస్తూ స్పోర్ట్స్ కోటాలో బాసర ట్రిపుల్ ఐటీలో సీటు సాధించడం గొప్ప విజయమని పేర్కొన్నారు. విద్యార్థినిని తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషించిన వ్యాయామ ఉపాధ్యాయులు దర్శనాల రాజ్ కుమార్‌ను ప్రత్యేకంగా అభినందించారు. గ్రామ సర్పంచి ఇంగ నరేశ్, ఉపసర్పంచ్ తిప్పని శ్రీనివాస్, ఏఎపీసీ చైర్మన్ తిరుమలతో, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. షణ్ముఖ ప్రియ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు అవకాశాలను సద్వినియోగం చేసుకుంటే అత్యున్నత విజయాలను సాధించగలరనే విషయాన్ని షణ్ముఖ ప్రియ నిరూపించిందని గ్రామస్తులు, ఉపాధ్యాయులు కొనియాడారు. ఆమె విజయం ఇతర విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని పేర్కొన్నారు.

సేవా స్ఫూర్తికి జాతీయ గుర్తింపు

- గుడికందుల పద్మకు "శ్రీ విశ్వకర్మ జాతీయ అవార్డు"

ప్రజావాణి,నంగునూరు, జూలై 28: అంకితభావంతో మహిళా సాధికారతకు కృషి చేసి, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, సమాజ సేవలకు గుర్తింపుగా నంగునూరుకు చెందిన సామాజిక కార్యకర్త గుడికందుల పద్మ ప్రతిష్ఠాత్మక "శ్రీ విశ్వకర్మ జాతీయ అవార్డు" అందుకోవడం ప్రాంతానికి గర్వకారణంగా నిలిచింది. సేవను లక్ష్యంగా చేసుకుని నిశ్శబ్దంగా పనిచేసే వ్యక్తులకు జాతీయ స్థాయిలో లభించే గుర్తింపు అరుదైనదే. అలాంటి గుర్తింపును పద్మ అందుకోవడం ఆమె సామాజిక సేవా ప్రయాణానికి మరో మైలురాయిగా భావిస్తున్నారు. హైదరాబాద్‌లో బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం వేదికగా బహుజన సాహిత్య అకాడమీ (బీఎస్ఏ) ఆధ్వర్యంలో నిర్వహించిన 19వ పశ్చిమ భారతదేశ సదస్సు సందర్భంగా ఈ అవార్డును ప్రదానం చేశారు. తెలంగాణ రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర సమాచార కమిషనర్ దేశాల భూపాల్, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, బీఎస్ఏ జాతీయ అధ్యక్షుడు నల్లా రాధాకృష్ణ సంయుక్తంగా పద్మను సన్మానించి అవార్డును అందజేశారు.గుడికందుల పద్మ సామాజిక సేవా రంగంలో ఎన్నో సంవత్సరాలుగా చురుకుగా పని చేస్తున్నారు. మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు ఆమెతో కలిసి పనిచేసినవారు చెబుతున్నారు. మహిళల్లో విద్య, స్వయం ఉపాధి, ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు చేపట్టిన కార్యక్రమాలు ఆమెకు ప్రత్యేక గుర్తింపును తెచ్చిపెట్టాయి. గ్రామీణ ప్రాంతాల్లో మహిళల సమస్యల పరిష్కారానికి కృషి చేయడం, సామాజిక చైతన్య కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావడం వంటి అంశాలు ఆమె సేవల్లో ప్రధానంగా నిలిచాయి. అవార్డు ప్రదానోత్సవంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, సమాజానికి సేవ చేస్తున్న వ్యక్తులను గుర్తించి గౌరవించడం ద్వారా మరింత మంది సేవా కార్యక్రమాల వైపు ఆకర్షితులవుతారని అన్నారు. అవార్డులు వ్యక్తిగత విజయాలకు మాత్రమే కాకుండా సమాజాభివృద్ధి కోసం పనిచేసే వారికి ప్రోత్సాహంగా నిలుస్తాయని పేర్కొన్నారు. సమాజంలో మార్పు తీసుకు రావడంలో సేవాభావంతో పనిచేసే వ్యక్తుల పాత్ర ఎంతో కీలకమని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు.బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షుడు నల్లా రాధాకృష్ణ మాట్లాడుతూ, సమాజ శ్రేయస్సు కోసం నిస్వార్థంగా సేవలందిస్తున్న వ్యక్తులను వెలుగులోకి తీసుకురావడం అకాడమీ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ప్రజల మన్ననలు పొందిన సేవకులకు ఇలాంటి జాతీయ పురస్కారాలు దక్కుతాయని చెప్పారు.వారి సేవలు పలువురికి ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు.నల్లా రాధాకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన సామాజిక సేవకులు, సాహితీ వేత్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. విద్య, సాహిత్యం, సామాజిక సేవ, ప్రజా సంక్షేమం వంటి విభిన్న రంగాల్లో విశిష్ట సేవలు అందించిన పలువురిని జాతీయ అవార్డులతో సత్కరించడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. గుడికందుల పద్మకు జాతీయ స్థాయి అవార్డు లభించడం నంగునూరు ప్రాంత ప్రజల్లో ఆనందాన్ని నింపింది. స్థానిక ప్రజాప్రతినిధులు, సామాజిక సంస్థల నాయకులు, మహిళా సంఘాల ప్రతినిధులు ఆమెకు అభినందనలు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల నుంచి ఎదిగి సమాజ సేవలో గుర్తింపు పొందడం యువతకు, ముఖ్యంగా మహిళలకు స్ఫూర్తిదాయకమని అభిప్రాయపడ్డారు.

సమాజంలో మార్పు కోసం నిశ్శబ్దంగా కృషి చేసే వ్యక్తుల సేవలు చాలా సందర్భాల్లో వెలుగులోకి రావు. అలాంటి సేవకులకు జాతీయ స్థాయిలో లభించే గుర్తింపు వారి కృషికి సముచిత గౌరవాన్ని అందిస్తుంది. గుడికందుల పద్మకు లభించిన "శ్రీ విశ్వకర్మ జాతీయ అవార్డు" ఆమె వ్యక్తిగత విజయమే కాదు. సమాజ సేవ పట్ల ఉన్న అంకితభావానికి లభించిన గౌరవంగా నిలిచింది. ఈ పురస్కారం భవిష్యత్తులో మరింత విస్తృతంగా ప్రజాసేవ కార్యక్రమాలను కొనసాగించేందుకు ఆమెకు ప్రేరణగా నిలుస్తుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

SIR పై బూత్ ఏజెంట్లకు దిశానిర్దేశం

- అర్హులందరికీ ఓటు హక్కు కల్పించేలా సమన్వయంతో పనిచేయాలి: చల్మెడ లక్ష్మీనరసింహారావు

ప్రజావాణి వేములవాడ టౌన్ 28 జులై 2026:వేములవాడ పట్టణ మున్సిపల్ పరిధిలోని 8వ వార్డు నుంచి 28వ వార్డు వరకు ఉన్న పోలింగ్ బూత్ ఏజెంట్లు, సభ్యులతో మంగళవారం SIR కార్యక్రమంపై బీఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్ల జాబితాపై బూత్ లెవెల్ ఏజెంట్లు పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఆయన సూచించారు. SIR కార్యక్రమంపై అప్రమత్తంగా ఉంటూ, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా బూత్ లెవెల్ అధికారులతో సమన్వయం చేసుకుని పనిచేయాలని పిలుపునిచ్చారు.ఆగస్టు 3వ తేదీతో గడువు ముగియనున్న నేపథ్యంలో, గడువు లోపే అర్హులైన ప్రతి ఒక్కరి పేర్లు ఓటర్ల జాబితాలో ఉండేలా బూత్ ఏజెంట్లు ప్రత్యేక దృష్టి సారించి కృషి చేయాలని చల్మెడ లక్ష్మీనరసింహారావు సూచించారు. SIR ప్రక్రియలో ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షించాలని అన్నారు. ఈ సమావేశంలో పట్టణ సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్లు, వార్డు సభ్యులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో రూ.131 కోట్ల విలువైన వైద్య సేవలు

- రెండేళ్లలో 2,081 ఆర్థో సర్జరీలు.. 5,067 ప్రసవాలు.. రూ.52 కోట్లతో 100 పడకల ఆసుపత్రిగా విస్తరణ
- ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు

ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, జూలై 28:కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రూ.131.62 కోట్ల విలువైన వైద్య సేవలు అందించామని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు తెలిపారు. రెండేళ్లలో ఆసుపత్రిలో వైద్య సేవలు గణనీయంగా మెరుగుపడ్డాయని, ప్రజల్లో ప్రభుత్వ ఆసుపత్రిపై విశ్వాసం పెరిగిందని అన్నారు.మంగళవారం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన ఆయన వార్డులను పరిశీలించి, చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి వైద్య సేవలపై ఆరా తీశారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.ఆసుపత్రిలో రూ.40 లక్షల వ్యయంతో కంటి, దంత, ఎముకలు, ఈఎన్‌టీ, చర్మవ్యాధులు, ఊపిరితిత్తుల పరీక్షలు, ఆపరేషన్ థియేటర్ల కోసం అత్యాధునిక వైద్య పరికరాలను ఏర్పాటు చేశామని తెలిపారు. అలాగే రూ.50 లక్షల వ్యయంతో 10 వార్మర్లు, 7 ఫోటోథెరపీ యూనిట్లు, 2 సీప్యాప్ యంత్రాలు, ఒక వెంటిలేటర్‌తో ప్రత్యేక నవజాత శిశు సంరక్షణ విభాగం (SNCU) ప్రారంభించామని చెప్పారు. ఈ విభాగం ద్వారా ఏడాదిలో 990 మంది నవజాత శిశువులకు సుమారు రూ.9 కోట్ల విలువైన వైద్య సేవలు అందించామని వెల్లడించారు.జిల్లా కలెక్టర్ సహకారంతో ప్రత్యేక శిక్షణ పొందిన సిబ్బందిని నియమించి శిశు వైద్య సేవలను మరింత బలోపేతం చేశామని, రూ.20 లక్షల వ్యయంతో నూతన అంబులెన్స్‌ను కూడా అందుబాటులోకి తీసుకువచ్చామని తెలిపారు.

రెండేళ్ల వైద్య సేవల వివరాలు:

- 2,081 ఆర్థోపెడిక్ సర్జరీలు
- 6,478 జనరల్ సర్జరీలు
- 216 దంత శస్త్రచికిత్సలు
- 3,096 కంటిశుక్లం (క్యాటరాక్ట్) శస్త్రచికిత్సలు
- 40,923 అల్ట్రాసౌండ్ (USG) స్కాన్లు
- 2,355 టూ–డీ ఈకో పరీక్షలు
- 32,038 ఈసీజీ పరీక్షలు
- 5,067 ప్రసవాలు
- ల్యాపరోస్కోపీ, ఆర్థోస్కోపీ, యూరాలజీ తదితర ప్రత్యేక శస్త్రచికిత్సలు
- 5.12 లక్షల మందికి పైగా రోగులకు ఉచితంగా మందుల పంపిణీ

ఈ సేవలన్నింటికీ కలిపి గత రెండేళ్లలో రూ.131.62 కోట్ల విలువైన వైద్య సేవలు పేద ప్రజలకు అందించామని తెలిపారు.గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ ఆసుపత్రులు నిర్లక్ష్యానికి గురయ్యాయని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆసుపత్రుల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, జిల్లా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో ఆసుపత్రి అభివృద్ధి సాధ్యమైందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి 2024 డిసెంబర్‌లో పెద్దపల్లి పర్యటన సందర్భంగా జిల్లా ఆసుపత్రిని 50 పడకల నుంచి 100 పడకల ఆసుపత్రిగా విస్తరించేందుకు రూ.52 కోట్లు మంజూరు చేశారని, నిర్మాణ పనులు పూర్తయిన అనంతరం వచ్చే ఏడాది ప్రారంభంలో ప్రజలకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు. తెలంగాణలోని 33 జిల్లా ఆసుపత్రుల్లో పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి అగ్రస్థానంలో నిలవడానికి కృషి చేసిన ఆసుపత్రి సూపరింటెండెంట్, ఆర్ఎంఓ, వైద్యులు, సిబ్బంది, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షకు ఆయన అభినందనలు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అందుతున్న మెరుగైన వైద్య సేవలను ప్రజలందరూ వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్, వైద్యులు, ఆసుపత్రి అధికారులు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, పెద్దపల్లి, సుల్తానాబాద్ మున్సిపల్ చైర్మన్లు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు సత్వర న్యాయం, విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలి

- వార్షిక తనిఖీల్లో భాగంగా వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ.

ప్రజావాణి వేములవాడ టౌన్ 28 జులై 2026ఐ:మంగళవారం రోజున వార్షిక తనిఖీల్లో భాగంగా జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు.ఈసందర్భంగా పోలీసు సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించి,వారు ప్రదర్శించిన ఫుట్ డ్రిల్, లాఠీ డ్రిల్‌ను,వారికి కేటాయించిన కిట్ ఆర్టికల్స్ ని పరిశీలించారు.అనంతరం స్టేషన్‌లోని వివిధ విభాగాలు, రికార్డులు, రిజిస్టర్లు, క్రైమ్ రికార్డులు, జనరల్ డైరీ, ఆర్మ్ రూమ్, స్టోర్స్, లాకప్ రూమ్‌లను క్షుణ్ణంగా పరిశీలించి,పెండింగ్‌లో ఉన్న కేసులను సమగ్రంగా సమీక్షిస్తూ, విచారణలో ఉన్న కేసుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు.స్టేషన్ పరిధిలోని శాంతిభద్రతల పరిస్థితులు,నేరాల స్థితిగతులపై సవివరంగా అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.... ప్రజలకు మరింత చేరువయ్యేలా పోలీస్ విధులు ఉండాలని, ప్రతి ఫిర్యాదుపై తక్షణమే స్పందించి బాధితులకు చట్టప్రకారం న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు.కేసుల విచారణలో త్వరగతిన దర్యాప్తు,సాక్ష్యాల సేకరణలో నిష్పక్షపాత దృక్పథం అవసరమని తెలిపారు.పోలీస్ స్టేషన్ అధికారులు, సిబ్బంది పనితీరు భేషుగ్గా ఉందని అభినందించారు.పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాల్లో 5ఎస్ విధానాన్ని పాటిస్తూ పరిశుభ్రతను కాపాడాలని,ఫైళ్లను క్రమపద్ధతిలో నిర్దేశిత ప్రదేశాల్లో ఉంచాలని, ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా, క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని,విధులలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని సూచించారు.పోలీస్ శాఖ వినియోగిస్తున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై అధికారులు , సిబ్బందికి పూర్తి అవగాహన ఉండాలన్నారు. విలేజ్ పోలీసింగ్ లో భాగంగా పోలీస్ అధికారులు, సిబ్బంది తరచూ గ్రామాలు పర్యటిస్తూ ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తు ఇన్ఫర్మేషన్ వ్యవస్థను మరింత పటిష్టం చేయాలని,అలాగే మహిళల భద్రత, సైబర్ నేరాల నివారణ, మాదక ద్రవ్యాల నిర్మూలన మరియు వాటి వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించాలన్నారు.వివిధ ప్రాంతాల నుంచి వేములవాడకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా స్టేషన్ పరిధిలో, ముఖ్యంగా దేవాలయ పరిసరాల్లో విజిబుల్ పోలీసింగ్‌ను మరింత పటిష్ఠంగా అమలు చేస్తూ పెట్రోలింగ్‌ను ముమ్మరం చేయాలని అధికారులను ఆదేశించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టి, ట్రాఫిక్ నిర్వహణను సమర్థవంతంగా చేపట్టాలని ఆదేశించారు.అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల పట్ల,రౌడి షీటర్ల పట్ల కఠినంగా వ్యవహరిస్తూ, వారి కార్యకలాపాలపై నిరంతరం నిఘా ఉంచాలని,చట్టవ్యతిరేక కార్యక్రమాలైన గంజాయి , పేకాట,పిడియాస్ రైస్, మొదలగు వాటిపై ప్రత్యేక దృష్టి సారించి వాటి నివారణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో డిఎస్పీ, సి.ఐ, సిబ్బందితో కలసి మొక్కలు నాటారు.ఎస్పీ వెంట డిఎస్పీ శ్రీనివాసులు, సి.ఐ వీరప్రసాద్, ఎస్.ఐ లు ప్రేమనందం, శ్రీనివాస్, ట్రాఫిక్ ఆర్.ఎస్.ఐ రాజు, సిబ్బంది ఉన్నారు

బాటిళ్లలో మూత్ర విసర్జన... వార్డుల్లో దుర్వాసన

- జిల్లా ప్రధాన ఆసుపత్రిలో అద్వాన్న పరిస్థితి
- పైప్ లైన్ లు జామ్ మరుగుదొడ్ల కు తాళాలు
- బాటిల్ల లో మూత్రం విసర్జన చేసి బయటపడేసే దుస్థితి
- ఆస్పత్రి నిర్వహణపై రోగుల అసహనం

భూపాలపల్లి, జులై 28 మనప్రజావాణి న్యూస్:జిల్లా ప్రధాన ఆసుపత్రి నిర్వహణ అధ్వానంగా మారింది. నెలల తరబడి మరుగుదొడ్ల పైపులైన్ లు మరమ్మతులు చేయకపోవడంతో ఆసుపత్రికి వచ్చే మహిళా రోగులు గత్యంతనులేని పరిస్థితులు బాటిళ్లలో మూత్ర విసర్జన చేసి బయట పడేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రధాన ఆసుపత్రిలో మరుగుదొడ్ల సమస్య తీవ్రంగా మారి, రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చికిత్స కోసం ఆసుపత్రిలో చేరిన రోగులు ఆరోగ్య సమస్యలతో పాటు మరుగుదొడ్ల లేమితో అదనపు కష్టాలు ఎదుర్కొంటున్నారు. ఆసుపత్రిలోని పలు వార్డుల్లో ఉన్న మరుగుదొడ్లు పూర్తిగా జామ్ అయి పనిచేయకపోవడంతో పరిస్థితి దారుణంగా మారింది.వార్డుల నుండి బయటకు వెళ్లలేని పరిస్థితుల్లో కొందరు రోగులు నీటి బాటిళ్లలోనే మూత్ర విసర్జన చేసి వాటిని బయట పడేస్తున్న ఘటనలు చోటుచేసుకుంటున్నాయి.మరికొందరు రోగులు ఈ అసౌకర్యాల కారణంగా పూర్తిగా కోలుకోకముందే ఆసుపత్రి విడిచి ఇంటి ముఖం పడుతున్నారు. మరుగుదొడ్లలో నీటి సరఫరా లేకపోవడం, శుభ్రత లేకపోవడం వల్ల అక్కడికి వెళ్లడానికే భయపడుతున్నామని రోగులు చెబుతున్నారు.గ్రౌండ్ ఫ్లోర్, ఫస్ట్ ఫ్లోర్‌లలో పైప్‌లైన్ సమస్యల కారణంగా మరుగుదొడ్లు పనిచేయడం లేదు. ఈ సమస్యపై గత నాలుగు నెలలుగా అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని రోగులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆసుపత్రి నిర్వహణ అస్తవ్యస్తంగా మారి ఇబ్బందులు పడుతున్న అధికార యంత్రాంగం చోద్యం చూస్తుందనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి ఆసుపత్రిలో సుమారు 10 నుంచి 15 మరుగుదొడ్లకు మూడు నెలలుగా తాళాలు వేసారు దీంతో రోగులు, వారి బంధువులు మరుగుదొడ్ల అవసరాల కోసం ఆసుపత్రి బయటకు వెళ్లాల్సి వస్తోంది. పనిచేస్తున్న కొద్ది మరుగుదొడ్లలో కూడా నీటి సదుపాయం లేకపోవడంతో అవి వాడుకలో లేకపోతున్నాయి. దాంతో ఆసుపత్రి పరిసరాల్లో దుర్వాసన వ్యాపిస్తుంది.సులభ్ సముదాయలు నిర్మించాలి: అమ్ ఆద్మీ పార్టీ జిల్లా కన్వీనర్ నాగుల అరవింద్ జిల్లా ప్రధాన ఆసుపత్రికి స్థానికులతో పాటు సమీప రాష్ట్రాల నుంచి కూడా రోగులు వస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో మరుగుదొడ్ల సౌకర్యం లేకపోవడం తీవ్ర అసౌకర్యంగా మారింది. ఆసుపత్రి ప్రాంగణంలో ఆధునిక సులభ్ సముదాయం నిర్మిస్తే మహిళలు, పురుషులకు ఈ సమస్య నుంచి ఉపశమనం కలుగుతుంది. ఇప్పటికైనా జిల్లా అధికారులు, స్థానిక ఎమ్మెల్యే స్పందించి మరుగుదొడ్ల మరమ్మత్తులు చేపట్టి, అవసరమైన సౌకర్యాలు కల్పించాలి.

అంతిమ సంస్కారాలకు అనేక అవస్థలు

- ఖని హిందూ శ్మశాన వాటికలో శిథిలమైన సౌకర్యాలు

మంథని నియోజకవర్గ ప్రతినిధి, జూలై 28, ప్రజావాణి:పెద్దపల్లి జిల్లా పరిధిలోని గోదావరిఖని హిందూ శ్మశాన వాటికను మోడల్ జీసీఎస్ జిల్లా కమిటీ సభ్యులు పరిశీలించారు. ఈ సందర్భంగా శ్మశాన వాటికలో కనీస సౌకర్యాలు లేకపోవడం, స్నాన వాటిక పూర్తిగా శిథిలావస్థకు చేరుకోవడం, నిర్లక్ష్యంగా ఉండడంతో బాధిత కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.శ్మశాన వాటికలో ఉన్న సింగరేణి యాజమాన్యం నిర్మించిన భవనాలు శిథిలావస్థకు చేరుకున్నాయని, వాటి స్థానంలో కొత్త భవనాలు నిర్మించాలని, అంత్యక్రియలకు వచ్చే ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే శ్మశాన వాటిక అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించి తక్షణమే పనులు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు.

సీహెచ్‌సీ మంథనిలో 24 గంటల ప్రసూతి, చిన్నపిల్లల వైద్య సేవలు

- పెద్దపెల్లి జిల్లా ఆస్పత్రుల సూపరిండెంట్ కె. శ్రీధర్

మంథని నియోజకవర్గ ప్రతినిధి, జూలై 28, ప్రజావాణి:ఐ టి మినిష్టర్ దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో తెలంగాణ వైద్య విధాన పరిషత్‌లో ఇటీవల నిర్వహించిన వైద్యుల నియామకాల్లో భాగంగా పెద్దపల్లి జిల్లా సీహెచ్‌సీ మంథని కి ముగ్గురు స్పెషలిస్ట్ వైద్యులు నియమితుల య్యారు.వారిలో డా.మామిడిపల్లి స్రవంతి గైనకాలజిస్ట్‌గా, డా.గుంట మౌనిక అనస్తీషియా స్పెషలిస్ట్‌గా, డా.నరేష్ పీడియాట్రిషన్‌గా నియమితులయ్యారని పెద్దపల్లి జిల్లా ఆసుపత్రుల సూపరింటెండెంట్ డా. కె. శ్రీధర్ తెలిపారు.ఈ నియామకాలతో ఇకపై సీహెచ్‌సీ మంథనిలో 24 గంటల పాటు ఎటువంటి ఆటంకం లేకుండా ప్రసూతి సేవలు, చిన్నపిల్లల వైద్య సేవలు నిరంతరాయంగా అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు.మంథని మరియు పరిసర ప్రాంతాల ప్రజలు ఈ మెరుగైన వైద్య సేవలను సద్వినియోగం చేసుకుని ప్రభుత్వ ఆసుపత్రిలో నాణ్యమైన, ఉచిత వైద్య సేవలను పొందాలని డా. కె. శ్రీధర్ ఒక ప్రకటనలో కోరారు.

మండల కమిటీల బలోపేతమే లక్ష్యం:

- టీఆర్ హ్యూమన్ రైట్స్ అండ్ అసోసియేషన్

ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి జులై 28పెద్దపల్లి జిల్లాలో సంస్థ విస్తరణ, అవగాహన కార్యక్రమాలపై సమీక్ష సమావేశం టీఆర్ హ్యూమన్ రైట్స్ అండ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లాలో మండల కమిటీల బలోపేతం, సంస్థ విస్తరణ, ప్రజల్లో మానవ హక్కులపై అవగాహన కల్పించే కార్యక్రమాల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు.సంస్థ నేషనల్ డైరెక్టర్ మత్య రాజు, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ తిరుపతయ్య, ఉమెన్ వింగ్ నేషనల్ చైర్మన్ మాధవీలత ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ సమావేశంలో జిల్లా వ్యాప్తంగా మండల కమిటీల కార్యకలాపాలపై చర్చించారు.ఈ సందర్భంగా జిల్లా ఉమెన్ వింగ్ చైర్మన్ నవ్య మాట్లాడుతూ, టీఆర్ హ్యూమన్ రైట్స్ అండ్ అసోసియేషన్ విధివిధానాలను ప్రజలకు చేరవేయడంతో పాటు మానవ హక్కులపై విస్తృత స్థాయిలో అవగాహన సదస్సులు నిర్వహించాలని సూచించారు. అలాగే సంస్థ సభ్యులు సమన్వయంతో పనిచేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో జిల్లా చైర్మన్ రాసకొండ రవి, జిల్లా జనరల్ సెక్రటరీ రాకం శ్రీను, జిల్లా వైస్ చైర్మన్ (ఉమెన్ వింగ్) తమ్మరమేని అనుష, పెద్దపల్లి మండల ఉమెన్ వింగ్ చైర్మన్ నాగలక్ష్మి, ఓదెల మండల ప్రతినిధి బీరం రవి, జూలపల్లి మండల ప్రతినిధి తిరుపతి, అంతర్గాం మండల ప్రతినిధి సాయికుమార్, రామగుండం మండల ప్రతినిధి మహమూద్ రఫీ, పెద్దపల్లి సాయికృష్ణతో పాటు పలువురు సభ్యులు పాల్గొన్నారు.

శ్రీ వేద హైస్కూల్ లో ఘనంగా బోనాల సంబరాలు.

- డీజే చప్పుళ్ల మధ్య కోటగిరిలో బోనాల ఊరేగింపు.
- సంస్కృతి,సంప్రదాయాలపై అవగాహనకు బోనాల వేడుకలు.

కోటగిరి/ప్రజావాణి:- సంస్కృతి, సంప్రదాయాలను చిన్నారులకు తెలియజేసేందుకు శ్రీ వేద హైస్కూల్ యాజమాన్యం ఆధ్వర్యంలో మంగళవారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు.పాఠశాల విద్యార్థులు,ఉపాధ్యాయులు, సిబ్బంది అత్యంత భక్తి శ్రద్ధలతో బోనాలను ఎత్తుకొని ఆలయానికి తరలివెళ్లారు.ఈ సందర్భంగా చిన్నారులు పోతురాజు వేషధారణలు ధరించి,డీజే చప్పుళ్లకు అను గుణంగా నృత్యాలు చేస్తూ మండల కేంద్రంలోని ప్రధాన వీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు.బోనాల పండుగ వాతావరణం ఉట్టిపడేలా విద్యార్థులు చేసిన ప్రదర్శనలు స్థానికులను ఆకట్టుకున్నాయి. మన పండుగల యొక్క విశి ష్టత,ఆచారాలను విద్యార్థులకు తెలియజేసేందుకే ఈ కార్య క్రమాన్ని నిర్వహించామని, ఇలాంటి సాంస్కృతిక కార్యక్ర మాల ద్వారా విద్యార్థుల్లో భక్తి భావం,క్రమశిక్షణ పెంపొందు తుందని పాఠశాల కరస్పాండెంట్ తెల్ల అక్షర,డైరెక్టర్ తెల్ల రవి కుమార్ అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం రేష్మ,నఫీజ్,సాయి, పవన్,సాయినాథ్,భీమ్రావు, చంద్రకళ,సంగీత,సుప్రియ, పూజా,రమ,సంగీత, సునీత, శిరీష,నాగరాజు,రాము,విద్యార్థులు,తల్లిదండ్రులు పెద్ద సంఖ్య లో పాల్గొన్నారు.

రైల్వే సమస్యల పరిష్కారానికి కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి సోమన్న తో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ

అనంత పురం బ్యూరో 28 ప్రజా వాణి అనంతపురం పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న రైల్వే సమస్యల పరిష్కారం, ప్రయాణికులకు మెరుగైన రైల్వే సౌకర్యాల కల్పన, రైల్వే మౌలిక వసతుల అభివృద్ధి లక్ష్యంగా అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ న్యూఢిల్లీలో కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి సోమన్నని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పలు కీలక అంశాలపై వినతిపత్రాన్ని సమర్పించారు.ఈ సందర్భంగా అనంతపురం జిల్లా ప్రజలు చాలా కాలంగా ఎదురు చూస్తున్న రైల్వే సంబంధిత సమస్యలను మంత్రి గారి దృష్టికి తీసుకెళ్లిన ఎంపీ,రైళ్ల నిలుపుదలలు, కొత్త రైలు సర్వీసులు, సమయాల పునరుద్ధరణ,అండర్‌పాస్‌లు, ఫ్లైఓవర్లు, స్టేషన్ల అభివృద్ధి వంటి అంశాలపై సమగ్రంగా వివరించారు.ఈ సందర్భంగా అనంతపురం, గుత్తి, గుంతకల్లు, కల్లూరు, రాయలచెరువు ప్రాంతాల్లో పలు ఎక్స్‌ప్రెస్ రైళ్లకు నిలుపుదల కల్పించాలని ఎంపీ విజ్ఞప్తి చేశారు.అలాగే ఉదయం వేళ బెంగళూరుకు వెళ్లే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, గుంతకల్లు నుంచి ఉదయం 7 గంటలకు బయలుదేరి బెంగళూరుకు చేరుకుని, తిరిగి మధ్యాహ్నం 3 గంటలకు బెంగళూరు నుంచి గుంతకల్లుకు వచ్చే విధంగా కొత్త ప్యాసింజర్ రైలును ప్రారంభించాలని కోరారు.అదేవిధంగా ప్రస్తుతం ప్రత్యామ్నాయ రోజుల్లో మాత్రమే నడుస్తున్న కొండవీడు ఎక్స్‌ప్రెస్‌ను ప్రతిరోజూ నడిపేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ని కోరారు.ప్రధానంగా చేసిన విజ్ఞప్తులు:రైలు సర్వీసుల విస్తరణ ఔ ఫ్రీక్వెన్సీ పెంపు ప్రస్తుతం ప్రత్యామ్నాయ రోజుల్లో నడుస్తున్న కొండవీడు ఎక్స్‌ప్రెస్ (17211/17212)ను ప్రతిరోజూ నడపాలని కోరారు.బెంగళూరు -- విజయవాడ మధ్య అనంతపురం మీదుగా కొత్త వందే భారత్ ఎక్స్‌ప్రెస్ ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు.తుంగభద్ర ఎక్స్‌ప్రెస్ (17607)ను కర్నూలు వరకు కాకుండా గుంతకల్లు వరకు పొడిగించాలని కోరారు.రైళ్ల హాల్ట్ మంజూరు:అనంతపురం రైల్వే స్టేషన్‌లో రాజధాని ఎక్స్‌ప్రెస్ (22691/22692) యశ్వంత్‌పూర్ -- బీదర్ ఎక్స్‌ప్రెస్ (16571/16572) కు నిలుపుదల కల్పించాలని విజ్ఞప్తి చేశారు.గుత్తి రైల్వే స్టేషన్‌లో కొంగు ఎక్స్‌ప్రెస్ (12647/12648) కు హాల్ట్ మంజూరు చేయాలని కోరారు. రాయదుర్గం స్టేషన్ నందు పలు రైళ్లుకు హాల్ట్ ఇవ్వాలని కోరారు. గుంతకల్లు -- తిరుపతి ప్యాసింజర్ సమయాల పునరుద్ధరణ. ప్రయాణికుల సౌకర్యార్థం కోవిడ్‌కు ముందు అమలులో ఉన్న విధంగానే గుంతకల్లు --తిరుపతి ప్యాసింజర్ (57403/57404) రైలును ఉదయం 7.00 గంటలకు గుంతకల్లు నుండి బయలుదేరేలా పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు.అలాగే బెంగళూరు వెళ్లే ఉద్యోగులు, విద్యార్థులు, వ్యాపారవేత్తలకు అనుకూలంగా ఉదయం సర్వీసు, తిరుగు ప్రయాణానికి మధ్యాహ్నం బెంగళూరు నుండి సౌకర్యవంతమైన రైలు ఏర్పాటు చేయాలని కోరారు.కల్లూరు ఔ రాయలచెరువు స్టేషన్ల అభివృద్ధి.కల్లూరు స్టేషన్‌లో పలు రైళ్లకు నిలుపుదల కల్పించడం, జడ్పీ హైస్కూల్ సమీపంలో రౌండ్ గేట్ ఏర్పాటు, వర్షాకాలంలో ఇబ్బందులు కలిగిస్తున్న రైల్వే అండర్ బ్రిడ్జ్ మరమ్మతులు చేపట్టాలని కోరారు.అలాగే రాయలచెరువు రైల్వే స్టేషన్‌లో కొత్త హాల్ట్‌ల కోసం, ప్రయాణికుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని తిరుమల ఎక్స్‌ప్రెస్, చెన్నైకు వెళ్ళు రైళ్లను, ధర్మవరం-- మచిలీపట్నం ఎక్స్‌ప్రెస్ గుంతకల్లు - విశాఖ పట్నం రైళ్లతో పాటు మరికొన్ని రైళ్లకు నిలుపుదల (హాల్ట్) కల్పించాలని, రాయల చెరువు స్టేషన్‌లో గతంలో నిలిపివేసిన రైళ్లను పునరుద్ధరించడంతో పాటు మరిన్ని రైళ్లకు హాల్ట్ ఇవ్వాలని, ప్రయాణికుల కోసం రెండు బెర్తుల రిజర్వేషన్ కోటాను తిరిగి కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.అండర్‌పాస్‌లు, ఫ్లైఓవర్లు ఔ మౌలిక వసతులు గార్లదిన్నె--పెనకచర్ల, బళ్లారి గేట్, కశాపురం రోడ్డు, గుంతకల్లు పరిసర ప్రాంతాల్లో అవసరమైన ఫ్లైఓవర్లు, రైల్వే అండర్ బ్రిడ్జిలు రోడ్డు వసతుల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. బ్రిటిష్ కాలం నాటి గుంతకల్లు--కసాపురం పాత వంతెన స్థానంలో కొత్త, విశాలమైన వంతెన నిర్మించాలని విజ్ఞప్తి చేశారు.మేమురైలు కోచ్‌ల పెంపు అనంతపురం మీదుగా నడుస్తున్న మేమూ రైలు (66559/66560)లో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ప్రస్తుతం ఉన్న 12 కోచ్‌లకు అదనంగా మరో నాలుగు కోచ్‌లు జోడించాలని కోరారు.ఈ సందర్భంగా ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ వినతిని సానుకూలంగా స్వీకరించిన కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి శ్రీ సోమన్న అనంతపురం పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించిన అన్ని అంశాలను రైల్వే బోర్డు అధికారులతో సమీక్షిస్తామని తెలిపారు. ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల సమయంలోనే రైల్వే బోర్డు అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి ఎంపీ ని ఆహ్వానించి, ప్రతి అంశాన్ని పరిశీలించి సాధ్యమైన మేరకు పరిష్కార చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.అనంతపురం జిల్లాకు మెరుగైన రైల్వే సదుపాయాలు, మౌలిక వసతుల కల్పన కోసం కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేస్తూ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు నిరంతరం కృషి చేస్తానని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ తెలిపారు.

CHANGE OF NAME

I, **CHIDUGU REVATHI** (old Name), D/o KODIPYAKA CHANDRA GOUD , R/o. H.No.5-1-80, GAJULAPET, MEDIPALLI (W) Pincode: 505325, Dist. JAGTIAL, Telangana State, India, have changed my name to **FATHIMA BEGUM** W/o SHAKEER HUSSAIN Here after my name is known as **FATHIMA BEGUM** W/o SHAKEER HUSSAIN.

CHANGE OF NAME

I, **FAKHARUDDIN ALI AHMED** (old Name), S/o ABDUL AZEEZ , R/o. H.No.6-3-87/1, BENDAPALLY, Town & Mandal: KORUTLA Pincode: 505326, Dist. JAGTIAL, Telangana State, India, have changed my name to **FAKHERUDDIN** S/o ABDUL AZIZ Here after my name is known as **FAKHERUDDIN** S/o ABDUL AZIZ

CHANGE OF NAME

I, **KONDRA RAJASHEKAR** (old Name), S/o PANDARINATH KONDRA , R/o. H.No.1-5-121, URBAN COLONE, Town & Mandal: KORUTLA Pincode: 505326, Dist. JAGTIAL, Telangana State, India, have changed my name to **SHEKHAR KONDRA** Here after my name is known as **SHEKHAR KONDRA**

పార్టీ కోసం పాటుపడే వ్యక్తి ప్రజల సేవే పరమార్ధంగా భావించే వ్యక్తి మధుసూదన చారి

ప్రజావాణి శాయంపేటతెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ సమయంలో ఎన్నో నిద్రలేని రాత్రులు గడిపి 14 సంవత్సరాలు తను వ్యవస్థాపకుడిగా ఉండి కూడా ఏ పదవి ఆశించకుండా పార్టీ కోసం పనిచేసిన మచ్చలేని నాయకుడు మధుసూదనాచారి ఇటీవల కొంతమంది పదవిలేకుండా బతకలేని నాయకులు తమ వ్యాపారాల కోసం పార్టీ మారి ప్రజల ను మోసం చేసిన నాయకుడు కనీస ప్రోటోకాల్ పాటించని నాయకులు ప్రగల్భాలు పలకడం మానుకోవలని హితవు చెప్పడం సిగ్గుచేటు భూపాలపల్లి జిల్లా సృష్టి కర్త మధుసూదనాచారి ఏ గ్రామానికి వెళ్లినా మధుసూదనాచారి చేసిన అభివృద్ధిని ఇప్పటికీ ప్రజలు గుర్తుంచుకుంటున్నారు ప్రజల కష్టాలతో పనిలేకుండా పదవులు మరియు సంపాదనే ధ్యేయంగా ముందుకు సాగే కొంతమంది ప్రబుద్ధులు కావాలని బురద చల్లే ప్రయత్నం చేస్తే ప్రజలు తిప్పికొడుతరని హెచ్చరింస్తున్నాం కాంగ్రెస్ పార్టీ అధికారం కోల్పోగానే పార్టీ మారిన మీ చరిత్రను ప్రజలు గమనిస్తున్నారు మీరు రేపు పార్టీ మారను అని గ్యారంటీ ఇస్తారా మీరు కట్టిన వెంకటేశ్వర స్వామివారి గుడి మీద ప్రమాణం చేసి కాంగ్రెస్ తో మంతనాలు జరపడం లేదని చెప్పగలరా పార్టీ ని విచ్చిన్నం చేసే నాయకులు మీరు రెండు వేల ఒకటి నుండి ఇప్పటివరకు ఉద్యమకారులను విస్మరించి నీ అనుచరులకు పదవులు పంపకాలు చేసిన నాయకులు మీరు బీఆర్ఎస్ పార్టీ కోసం నిత్యం పాకులాడే మాపై విమర్శలు చేస్తే సహించేది లేదు తస్మాత్ జాగ్రత్త అని శాయంపేట మాజీ మండల పార్టీ అధ్యక్షులు గుర్రం రవిందర్ అన్నారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నిమ్మల మహేందర్ పల్లెబోయిన సారయ్య జాలిగపు అశోక్ అడుప ప్రభాకర్ పొతుగంటి మల్లయ్య కుమారస్వామి బాజి అశోక్ కోడెపాక బాబు జూపాక సారయ్య యువజన నాయకులు ఉపసర్పంచ్ కొత్తగట్టు సాయి అరికిల్ల విజయ్ తరుణ్ గొపి బూర విజయ్ కుక్కల గణేష్ బాబు శ్రీను తదితరులు పాల్గొన్నారు

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

చికిత్స కోసం రూ.1 లక్ష ఎల్ ఓ సి అందజేత

● మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చొరవతో సీఎంఆర్ఎఫ్ ద్వారా సాయం

మంథని నియోజకవర్గ ప్రతినిధి, జులై 28, ప్రజావాణి :పెద్దపల్లి జిల్లా మంథని నియోజకవర్గంలోని రామగిరి మండలం బేగంపేట గ్రామానికి చెందిన నక్క నరేష్ అనారోగ్యంతో హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వైద్య ఖర్చుల కోసం తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు దృష్టికి విషయం తీసుకెళ్లగా, ఆయన వెంటనే స్పందించి ముఖ్యమంత్రి సహాయ నిధి (సిఎంఆర్ఎఫ్) ద్వారా రూ. 1 లక్ష విలువైన ఎల్ ఓ సి మంజూరు చేయించారు. మంత్రి క్యాంపు కార్యాలయం, హైదరాబాద్‌లో మంత్రి ఆసుపత్రి సహాయకులు నక్క నరేష్ కుటుంబ సభ్యులకు ఎల్ ఓ సి అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. "దుద్దిళ్ల హస్తం -- పేదల నేస్తం" అనే నినాదాన్ని మరోసారి నిజం చేస్తూ మంత్రి పేదలకు అండగా నిలుస్తున్నారని స్థానికులు పేర్కొన్నారు.

వ్యవసాయ శాఖ కార్యాలయాన్ని మంథనిలోనే కొనసాగించాలి

మన ప్రజావాణి. మంథని ప్రతినిధి. ఈరోజు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మంతని రెవెన్యూ డివిజనల్ అధికారికి వినతిపత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ మాట్లాడుతూ మంథనిలో నిర్వహించబడుతున్న వ్యవసాయ శాఖ కార్యాలయాన్ని మంథని మండలం సూరయ్య పల్లి గ్రామంలోని రైతు వేదికలోకి మార్చడం సరికాదని అన్నారు ఇప్పటికే మంథనిలో కొన్ని ప్రభుత్వ కార్యాలయాలను జిల్లా కేంద్రానికి తరలించారని ఇప్పుడు వ్యవసాయ శాఖ కార్యాలయం శిథిలావస్థలో ఉన్నదని కారణంతో ప్రక్క గ్రామానికి తరలించడానికి తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం అని అన్నారు రైతులు పనుల నిమిత్తం మూడు కిలోమీటర్లు వెళ్లాల్సిన పరిస్థితి ఉన్నదని మండలంలో అనేక గ్రామాల నుండి వచ్చే రైతులకు తీవ్రమైన ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు మండలంలోని 35 గ్రామాల నుండి ఆఫీస్ అడ్రస్ తెలియక గందరగోళానికి గురవుతున్నారని అన్నారు రైతుల సంక్షేమాన్ని సౌకర్యాలను దృష్టిలో పెట్టుకొని ఐటీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు దృష్టి సారించి కార్యాలయాన్ని మంథనిలో కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ నాయకులు సురేష్ బాబు రవి ఉప్పు రమేష్ ప్రసాద్లు పాల్గొన్నారు

మానవత్వం చాటిన సీతలే రమేష్.

● పలువురి చొరవతో బాధితులకు 24 వేలు చేయూత.

● ఆపదలలో ఉన్నవారికి అండగా నిలుస్తున్న సీతాలే రమేష్.

కోటగిరి/ప్రజావాణి:-కోటగిరి మండల కేంద్రానికి చెందిన పాల సావిత్రి,పోశెట్టి దంపతులు జులై 19న నిజామాబాద్ నుండి కోటగిరికి బైక్ పై వస్తుండగా మోస్రా వద్ద మినీ వ్యాన్ ఢీకొట్టింది. దీంతో తీవ్రంగా గాయపడిన వారిని నిజామాబాద్ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. చికిత్సకు రూ. 2 లక్షల వరకు ఖర్చు కావడంతో ఆర్థిక ఇబ్బందులు ఏర్పడ్డాయి. ఈ విషయం తెలుసుకున్న స్వచ్ఛంద సేవకులు డాక్టర్ సీతలే రమేష్ వాట్సాప్ ద్వారా విజ్ఞప్తి చేసి రూ. 24 వేలు విరాళాలు సేకరించారు. చికిత్స పొందుతూ సావిత్రి ఈ నెల 26న మృ తి చెందడంతో సేకరించిన మొత్తాన్ని ఆమె భర్త పాల పోశెట్టి,పిల్లలకు అందజేశారు. అందుకు కుటుంబ సభ్యులు డాక్టర్ సీతలే రమేష్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పందిముక్కుల సాయిలు,దత్తు పటేల్,సున్నం రాజు,సుధాకర్ రెడ్డి,పాల పోశట్టి ఆయన కుటుంబ సభ్యులు, బంధువులు,తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రేణుక ఎల్లమ్మ తల్లి కల్యాణ మహోత్సవం.. ప్రత్యేక పూజల్లో పాల్గొన్న కాట శ్రీనివాస్ గౌడ్

● గ్రామ ప్రజల సుఖశాంతులు, ఆయురారోగ్యాల కోసం అమ్మవారిని ప్రార్థించిన కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్



పటాన్‌చెరు, జూలై 28 (ప్రజావాణి):పటాన్‌చెరు నియోజకవర్గంలోని ముత్తంగి డివిజన్ పరిధి ఘణపూర్ గ్రామంలో శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కల్యాణ మహోత్సవాన్ని గ్రామస్థులు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ హాజరై, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శించుకున్నారు. అనంతరం ఆలయ అర్చకుల ఆశీర్వాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా కాట శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, రేణుక ఎల్లమ్మ తల్లి కృపతో గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. మన సంస్కృతి, సంప్రదాయాలు సమాజంలో ఐక్యతను, ఆధ్యాత్మిక విలువలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

పురుగుల మందు తాగి నవీన్ న్నుమూత

ప్ర జా వా ణి , నె ల్లి కు దు రు: పురుగుల మందు తాగి వ్యక్తి మృతి చెందిన ఘటన మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలంలో చోటు చేసుకుంది. నెల్లికుదురు ఎస్సై చిర్ర రమేష్ బాబు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని నర్సింహుల గూడెం గ్రామానికి చెందిన సిద్దబోయిన నవీన్(30) డ్రైవర్ వృత్తితో కుటుంబంతో కలిసి జీవనం కొనసాగించేవాడు. కాగా తన భార్యతో కుటుంబ వ్యవహారాల్లో గొడవ జరిగింది. సంబంధిత గొడవ నేపథ్యంలో నవీన్ మనస్థాపానికి గురై క్షణికావేశంలో ఈనెల 26(ఆదివారం) సాయంత్రం వావిలాల గ్రామ స్టేజి సమీపంలో పురుగుల మందు తాగాడు. గమనించిన స్థానికులు కుటుంబ సభ్యులు వెంటనే జిల్లా కేంద్రం మహబూబాబాద్ లోని ధరణి హాస్పిటల్ కు నవీన్ ను తరలించారు. చికిత్స పొందుతూ ఈనెల 27న(సోమవారం) సాయంత్రం మృతి ఎస్సై వెల్లడించారు. ఈ మేరకు మృతుని తండ్రి సిద్ధబోయిన నరసయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని విచారణ చేస్తున్నట్లు ఎస్సై రమేష్ బాబు తెలిపారు.

పాఠశాలా? మందుబాబుల అడ్డానా?: పాపయ్యపేటలో సరస్వతీ దేవికి ఘోర అవమానం!



చెన్నారావుపేట జూలై 28 ప్రజావాణి పుస్తకాలు ఉండాల్సిన చోట మద్యం బాటిళ్లు.. అక్షరాలు దిద్దాల్సిన క్లాస్ రూమ్‌ల పక్కనే వ్యసనాల ఆనవాళ్లు!ఇది చెన్నారావుపేట మండలంలోని పాపయ్యపేట ప్రాథమిక ఉన్నత పాఠశాలలో నేటి దయనీయ పరిస్థితి రేపటి పౌరులను తీర్చిదిద్దే అక్షర దేవాలయాన్ని మందుబాబులు తాగుబోతుతనానికి చిరునామాగా మార్చేస్తుంటే, సంబంధిత యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.?చిన్నారుల మనస్సులు స్వచ్ఛమైనవి. అలాంటి పవిత్ర వాతావరణంలో మద్యం, బీరు సీసాలు దర్శనమివ్వడం సామాజిక నైతిక పతనానికి పరాకాష్ఠ. బాధ్యతాయుతంగా నడుచుకోవాల్సిన పెద్దలే ఇలా విద్యాసంస్థల ప్రాంగణంలో మందుకు బానిసలై పిల్లల భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టడం సిగ్గుచేటు. పాఠశాల వేళలు ముగిశాక అక్రమార్కులు, తాగుబోతులు చొరబడకుండా పోలీసులు రాత్రిపూట ప్రత్యేక పెట్రోలింగ్ నిర్వహించాలి. పాఠశాల పరిసరాల్లో మద్యం సేవిస్తూ దొరికిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలి. ప్రాంగణంలోకి అనధికార వ్యక్తులు రాకుండా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి భద్రతను కట్టుదిట్టం చేయాలి. పాఠశాలలను కాపాడుకోవడం కేవలం ఉపాధ్యాయుల బాధ్యత మాత్రమే కాదు, సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత. అధికారులు తక్షణమే స్పందించి పాపయ్యపేట పాఠశాలలో స్వచ్ఛమైన,ప్రశాంతమైన విద్యా వాతావరణాన్ని పునరుద్ధరించాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలి

- ఆరుతడి పంటల సాగును ప్రోత్సహించాలి
- విపత్తుల నిర్వహణపై అప్రమత్తంగా ఉండాలి
- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజూ
- జిల్లా కలెక్టర్లతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీ క్ష నిర్వహించిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి
- హాజరైన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

రాజన్న సిరిసిల్ల,ప్రజావాణి ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో వర్షపాతం తగ్గుతున్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు పరిస్థితులకు అనుగుణంగా పంటల మార్పిడి చేపట్టేలా అవగాహన కల్పించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ కుమార్ జాజూ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. మంగళవారం ఎల్ నినో ప్రభావం, ప్రత్యామ్నాయ, ఆరుతడి పంటల సాగు, విపత్తుల నిర్వహణ, తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజూ టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సంబంధిత అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎల్ నినో ప్రభావంతో వర్షపాతం తగ్గే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రభావాన్ని ముందుగానే అంచనా వేసి, రైతులకు ప్రత్యామ్నాయ పంటల సాగుపై సూచనలు అందించాలని తెలిపారు. తక్కువ నీటి వినియోగంతో సాగు చేయగల పంటలను ప్రోత్సహించాలని, రైతులు ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా పంటలను మార్చుకునేలా క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ఎలాంటి విపత్తులు సంభవించినా వెంటనే స్పందించేలా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విపత్తులు సంభవించినప్పుడు చేపట్టాల్సిన చర్యలు, తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు.

వెంకట్రావుపేట రైతులకు వెలుగునిచ్చిన హైమాస్ లైట్ --కాంగ్రెస్ ప్రభుత్వ రైతు సంక్షేమానికి మరో నిదర్శనం

● కోనరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ, సీనియర్ నాయకులు, కుమ్మరి దేవదాస్.

ప్రజావాణి వేములవాడ టౌన్ 28 జులై 2026కోనరావుపేట మండలంలోని వెంకట్రావుపేట గ్రామ వ్యవసాయ మార్కెట్ వద్ద కొనుగోలు కేంద్రంలో రైతుల సౌకర్యార్థం ?1.25 లక్షల వ్యయంతో నూతన హైమాస్ లైట్‌ను ఏర్పాటు చేయడం గ్రామ ప్రజలకు, రైతులకు ఎంతో ఆనందాన్ని కలిగించింది. వ్యవసాయ ఉత్పత్తులను కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే రైతులు రాత్రి వేళల్లో సరైన వెలుతురు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పాములు, తేళ్లు వంటి ప్రమాదాలతో పాటు దొంగల భయం కూడా రైతులను వెంటాడుతున్న పరిస్థితిని గుర్తించిన వేములవాడ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ శ్రీ ఆది శ్రీనివాస్ కు,ప్రత్యేక చొరవతో ఈ హైమాస్ లైట్ ఏర్పాటు కావడం అభినందనీయం. అలాగే నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ కచ్చకాయల ఎల్లయ్య , వైస్ చైర్మన్ శ్రీ తాళ్లపల్లి ప్రభాకర్ ,కృషి ఫలితంగా కోనరావుపేట మండలానికి మంజూరైన మొత్తం 8 హైమాస్ లైట్లలో ఒకదాన్ని వెంకట్రావుపేట గ్రామానికి కేటాయించడం రైతులకు ఎంతో మేలు చేసే నిర్ణయంగా నిలిచింది. ఈ అభివృద్ధి కార్యక్రమం అమలులో నిరంతరం కృషి చేసి, సంబంధిత అధికారులతో సమన్వయం చేస్తూ గ్రామానికి ఈ సౌకర్యం అందించడంలో సహకరించిన కోనరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ మానుక సత్యం కు, ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము. ఈ సందర్భంగా వెంకట్రావుపేట గ్రామ ప్రజల తరఫున, రైతుల తరఫున వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ శ్రీ ఆది శ్రీనివాస్ కు , ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము. భవిష్యత్తులో కూడా వెంకట్రావుపేట గ్రామ అభివృద్ధికి ఇలాంటి మరిన్ని ప్రజాప్రయోజన కార్యక్రమాలు చేపట్టి రైతులకు, గ్రామ ప్రజలకు అండగా నిలవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము... ఈ కార్యక్రమంలో రైతులు పాలకవర్గ సభ్యులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుమ్మరి దేవదాస్, కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే పెద్ది త్వరగా కోలుకోవాలని లింగగిరి గుట్టపై ప్రత్యేక పూజలు

● గ్రామ పార్టీ అధ్యక్షులు వన్నాల మోహన్ ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామికి పూజలు

● పెద్ది సుదర్శన్ రెడ్డి త్వరగా కోలుకోవాలని కార్యకర్తల ఆకాంక్ష

చెన్నారావుపేట జూలై 28 ప్రజావాణి నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి త్వరగా పూర్తి ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షిస్తూ చెన్నారావుపేట మండలం లింగగిరి గ్రామంలోని గుట్టపై వెలసిన శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలో మంగళవారం ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించారు. లింగగిరి గ్రామ పార్టీ అధ్యక్షుడు వన్నాల మోహన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం అత్యంత శ్రద్ధాభక్తులతో జరిగింది.?పెద్ది సుదర్శన్ రెడ్డికి ఎంతో ఆరాధ్య దైవమైన శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయం చుట్టూ నాయకులు, కార్యకర్తలు 5 ప్రదక్షిణలు చేశారు. అనంతరం ఆలయ అర్చకులు రాము తో పెద్ది పేరిట ప్రత్యేక అర్చన, పూజలు నిర్వహించి, స్వామివారికి హారతి నివేదించి కొబ్బరికాయలు కొట్టారు. పెద్ది సుదర్శన్ రెడ్డి అతి త్వరలోనే పరిపూర్ణ ఆరోగ్యంతో యథావిధిగా ప్రజలతో మమేకం కావాలని కోరుకుంటూ జై చెన్నకేశవ జై పెద్ది సుదర్శన్ రెడ్డి అంటూ కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.?ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మేడబోయిన రజిత-కుమార్, ఉపాధ్యక్షులు రాకం వేణు, వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టు విష్ణు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మాదారపు శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ పర్కాల లక్ష్మీ-రాజన్న, ప్రధాన కార్యదర్శులు అనుముల అశోక్, జంగిలి శ్రీకాంత్, కనుకుల అనిల్, మండల యూత్ కార్యదర్శి దాసరి రాము,వార్డు సభ్యులు కాగితోజు శ్రీనివాస్, కర్నాల అఖిల్, మాదారపు బాబు, బర్ల ప్రవీణ్, మంద యకాంబ్రం, సాదబోయిన రాజు, కడగండ్ల యాకయ్య, అనుముల యాకాంతం, గోనె యాకన్న,దాసరిపెద్దఅశోక్,పత్తెం జీవన్ తదితరులు పాల్గొన్నారు.

నిజమైన రక్త దాతలే ప్రాణదాతలు..!

● నేలకొండపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదాన శిబిరం

● ముఖ్యఅతిథిగా పాల్గొన్న డి సి హెచ్ ఎస్ రాజశేఖర్ గౌడ్

నేలకొండపల్లి మన ప్రజావాణి జూలై 28 ప్రాణరక్షణకు మహాదానం అనే సందేశాన్ని చాటుతూ నేలకొండపల్లి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం నిర్వహించిన స్వచ్ఛంద రక్తదాన శిబిరం సేవాభావానికి ప్రతీకగా నిలిచింది. ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ మంగళ ఆధ్వర్యంలో నిర్వహించిన శిబిరాన్ని ఖమ్మం జిల్లా డీసీహెచ్ డాక్టర్ రాజశేఖర్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అత్యవసర పరిస్థితుల్లో రక్తమే ప్రాణాధారమని, ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని పిలుపునిచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, మన రక్తం మరొకరి గుండెల్లో ఆశను నింపుతుంది. మన చిన్న సేవ ఒక కుటుంబంలో పెద్ద సంతోషాన్ని తీసుకొస్తుంది. రక్తదానం చేసిన ప్రతిఒక్కరు ఒక ప్రాణాన్ని కాపాడిన ప్రాణదాతే. యువత ముందుకొచ్చి నిరంతరం రక్తదానం చేయాలి అని పిలుపునిచ్చారు.

బుధవారం , జూలై 29, 2026
మన సమగ్ర ప్రజావాణి తెలుగు డైలీ

ప్రజాస్వామ్యంలో రాజకీయ కక్షసాధింపు సరైంది కాదు

- ప్రమాదం జరిగిందనే ఆవేదనలో మాట్లాడాను
- ఆసుపత్రి సిబ్బందిని క్షమాపణలు కోరాను
- కొందరు బూతద్దంతో రాజకీయం చేస్తున్నారు
- మీడియా ముఖంగా క్షమాపణలు కోరుతున్నాను
- చేవెళ్ల 17వ వార్డు కౌన్సిలర్ క్రిష్ణనాయక్

చేవెళ్ల//జూలై28(ప్రజావాణి)ప్రజాస్వామ్యంలో రాజకీయ కక్షసాధింపు చర్యలు సరైనవి కాదని చేవెళ్ల మున్సిపల్ 17వ వార్డు కౌన్సిలర్ మూడవత్ క్రిష్ణ నాయక్ అన్నారు. తన తప్పిదాన్ని ఒప్పుకుని ఆసుపత్రి డాక్టర్లను, సిబ్బందిని క్షమాపణలు కోరానని, అయినా కూడా ఈ తప్పిదాన్ని కొందరు బూతద్దంతో కొండంత చేసి వివాదాన్ని సృష్టిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంలో రాజకీయ కక్ష సాధించటం సరైంది కాదని అన్నారు. తాను ఒక విందు కార్యక్రమంలో ఉన్న సమయంలో ప్రమాదం జరిగిందన్న వార్త తెలియగానే ఒక ప్రాణాన్ని కాపాడాలని తన స్వంత కారులో ఆసుపత్రికి చేర్చి, తాను ఫంక్షన్ నుండి నేరుగా ఆసుపత్రికి చేరుకున్నాను తప్ప, గొడవ చెయ్యటానికి మద్యం సేవించినది కాదని తెలిపారు. ప్రమాదం జరిగిందనే ఆవేదనలో తాను నాలుగు మాటలు మాట్లాడానని ఇదీ తాను ఉద్దేశపూర్వకంగా చేసిన తప్పిదం కాదని వివరించారు తనపై రాజకీయం చెయ్యాలనుకుంటే వార్డు అభివృద్ధిపై చెయ్యాలని అన్నారు.

మహేందర్ రెడ్డి ఆసుపత్రి పేదలకు వరం...

పట్నం మహేందర్ రెడ్డి ఆసుపత్రి చేవెళ్ల ప్రజలకు ఓ వరంగా మారిందని అన్నారు. నిరుపేదలకు ఉచిత వైద్యం అందిస్తూ నిరుపేద కుటుంబాలకు నిజంగా ఒక వరంలా మారుతున్నాయన్నారు. వైద్యపరంగా పేదలకు మెరుగైన వసతులు కల్పిస్తూ, ఖరీదైన ఆపరేషన్లు, దీర్ఘకాలిక వ్యాధుల చికిత్సలు ఉచితంగా అందిస్తుందని పేర్కొన్నారు. అనంతరం చేవెళ్ల ప్రజలకు మీడియా ముఖంగా మరొక్కసారి క్షమాపణలు తెలియజేశారు.

రజకుల డోబిఘాట్ భూమి ఎక్కడ....?

- రెండెకరాల కేటాయింపు భూమిని అప్పగించాలని రజకుల డిమాండ్.

రామగిరి,మన సమగ్ర ప్రజావాణి జూలై 28 :రామగిరి మండలం సుందిల్ల గ్రామంలో రజకుల డోబిఘాట్ కోసం ప్రభుత్వం కేటాయించిన భూమిని తమకు తిరిగి అప్పగించాలని రజక సంఘం సభ్యులు డిమాండ్ చేశారు.గ్రామంలోని సర్వే నంబర్ 369లో రెండెకరాల పది గుంటల భూమిని 2001లో రజకుల జీవనోపాధి కోసం అప్పటి ప్రభుత్వం కేటాయించిందని వారు తెలిపారు.అప్పటి మంత్రి,ప్రస్తుత తెలంగాణ ఐటీ శాఖ మంత్రి మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా కేటాయింపు పత్రాన్ని అందజేసినట్లు పేర్కొన్నారు.డోబిఘాట్ అభివృద్ధి కోసం అప్పటి గ్రామ సర్పంచ్‌లు ఉట్ల గోపాల్ రెడ్డి,మర్కా స్వామి పదవీకాలంలో రజకులకు డోబిఘాట్ ద్వారా ఉపాధి కల్పించాలనే ఆలోచనతో మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే స్పందించి సుమారు 4.5 లక్షల నిధులతో డోబిఘాట్ నిర్మాణంతో పాటు బోర్‌వెల్, విద్యుత్ సౌకర్యం కూడా కల్పించినట్లు వివరించారు. అయితే ప్రస్తుతం ఆ భూమి తమ ఆధీనంలో లేకుండా పోయిందని,ఆక్రమణకు గురైందని ఆరోపించారు.డోబిఘాట్ అందుబాటులో లేకపోవడంతో సంప్రదాయ వృత్తిని కొనసాగించడం ఇబ్బందికరంగా మారిందని రజకులు ఆవేదన వ్యక్తం చేశారు.రెవెన్యూ అధికారులు,స్థానిక ప్రజా ప్రతినిధులు స్పందించి వెంటనే సర్వే నిర్వహించి, కాంగ్రెస్ ప్రభుత్వం కేటాయించిన భూమిని గుర్తించి తమకు అప్పగించాలని కోరారు.ఈ విషయంపై ఉన్నతాధికారులకు వినతిపత్రం సమర్పించి న్యాయం జరిగే వరకు తమ పోరాటాన్ని కొనసాగిస్తామని రజక సంఘం సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో జనగామ సమ్మయ్య, జనగామ మల్లేష్,జనగామ నరేష్,జనగామ సురేష్,జనగామ స్వామి లు ఉన్నారు.

అధికారుల పనితీరుపై ప్రజాప్రతినిధుల అసంతృప్తి

- ఎల్‌నినో ప్రభావంపై రైతులకు ముందస్తు అవగాహన కల్పించాలి

ప్రజావాణి,నంగునూరు, జూలై 28:మండలంలోని అధికారుల పనితీరుపై ప్రజాప్రతినిధులు అసంతృప్తి వ్యక్తం చేశారు. నంగునూరు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం మంగళవారం జరిగింది. మండల పరిషత్ అభివృద్ధి అధికారి లక్ష్మప్ప అధ్యక్షతన జరిగిన మండల పరిషత్ ప్రత్యేక సమావేశంలో వివిధ శాఖల పనితీరుపై విస్తృతంగా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి మండల ప్రత్యేక అధికారి, జిల్లా లీగల్ మెట్రాలజీ అధికారి శివరంజని, తహశీల్దార్ ప్రవీణ్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ దేవులపల్లి యాదగిరి, పీఏసీఎస్ ఛైర్మన్లు కోల రమేశ్ గౌడ్, ఎల్లంకి మహిపాల్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడే వర్షాభావ పరిస్థితులపై రైతులను ఇప్పటి నుంచే అప్రమత్తం చేయాలని ప్రజా ప్రతినిధులు సూచించారు. సమావేశంలో వ్యవసాయ, పశుసంవర్ధక, వైద్య ఆరోగ్య, పంచాయతీరాజ్, రెవెన్యూ, మహిళా శిశు సంక్షేమ, విద్యుత్, ఐకేపీ, ఉపాధి హామీ పథకం, ఆర్ అండ్ బి, హౌసింగ్, పట్టు పరిశ్రమ శాఖల అధికారులు తమ శాఖల పనితీరు, అభివృద్ధి పనులు, పెండింగ్ సమస్యలు, లక్ష్యాల అమలుపై సమగ్ర వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు లేవనెత్తిన సమస్యలను ప్రాధాన్యతగా తీసుకుని పరిష్కారానికి అవసరమైన నివేదికలను ప్రభుత్వానికి పంపిస్తామని మండల స్థాయి అధికారులు హామీ ఇచ్చారు. ఏఎంసీ చైర్మన్ దేవులపల్లి యాదగిరి మాట్లాడుతూ అధికారుల పనితీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రతి శాఖ అధికారి తమ శాఖ పనితీరు, చేపట్టిన కార్యక్రమాలు, పెండింగ్ అంశాల వివరాలను మౌఖికంగా కాకుండా లిఖితపూర్వకంగా సమర్పించాలని కోరారు. ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించడంలో నిర్లక్ష్యానికి తావులేకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని చెప్పారు. ఎల్‌నినో ప్రభావంతో రానున్న రోజుల్లో వర్షాభావ పరిస్థితులు తలెత్తే అవకాశాలు ఉన్నాయని, ఈ నేపథ్యంలో రైతులు సంప్రదాయ వరి సాగును తగ్గించి, తక్కువ నీటితో సాగయ్యే ఆరుతడి పంటల వైపు మళ్లేలా గ్రామ సర్పంచులు విస్తృత అవగాహన కల్పించాలని యాదగిరి కోరారు. ప్రతి వర్షపు నీటి చుక్కను సద్వినియోగం చేసుకునేందుకు ఫామ్ పాండ్లు, ఇంకుడు గుంతలు, బోర్‌వెల్ రీఛార్జ్ నిర్మాణాలను పెద్ద ఎత్తున ఏర్పాటు చేయాలని సూచించారు. భూగర్భ జలాలను సంరక్షించడం, భవిష్యత్‌లో నీటి కొరతను అధిగమించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టం చేశారు. మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, మండల స్థాయి అధికారులు, పలు శాఖల సిబ్బంది ఈ సమావేశంలో పాల్గొన్నారు.

కులవివక్ష నిర్మూలనే లక్ష్యం.. గ్రామస్థాయి నుంచి నూతన కమిటీల నిర్మాణం పూర్తి చేయాలి:

- చెన్నూరి శ్రీనివాస్ మాదిగ

ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, జూలై 27:కులవివక్ష, సామాజిక అసమానతలు లేని సమసమాజ నిర్మాణమే లక్ష్యంగా ఎంఆర్పీఎస్ (ఎం ఆర్ ఐ ఎస్), ఎంఎస్పీ(ఎం ఎస్ ఐ) మరియు అనుబంధ సంఘాల నూతన కమిటీల నిర్మాణాన్ని గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు వేగవంతంగా పూర్తి చేయాలని ఎంఆర్పీఎస్--ఎంఎస్పీ పెద్దపల్లి జిల్లా ఇన్‌చార్జి చెన్నూరి శ్రీనివాస్ మాదిగ పిలుపునిచ్చారు.సోమవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఎంఆర్పీఎస్--ఎంఎస్పీ మరియు అనుబంధ సంఘాల అత్యవసర జిల్లా సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధన ఉద్యమం సామాజిక న్యాయం కోసం సాగిన చారిత్రాత్మక పోరాటమని అన్నారు. ఉద్యమంలో కార్యకర్తల సంకల్పబలం, నిరంతర శ్రమ, ఐక్యత, శక్తి ప్రదర్శనల ఫలితంగానే వర్గీకరణ సాధ్యమైందని పేర్కొన్నారు.ఎస్సీ వర్గీకరణతో పాటు సమాజంలోని అన్ని పేద వర్గాల హక్కులు, సంక్షేమం కోసం కూడా ఉద్యమం ఎన్నో పోరాటాలు చేసిందని తెలిపారు. ఆర్థిక, సామాజిక, రాజకీయ సమానత్వం సాధన కోసం ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు.గ్రామ, మండల, జిల్లా స్థాయిల్లో అన్ని విభాగాలకు నూతన కమిటీలను ఏర్పాటు చేసి సంస్థను క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాలని నాయకులకు సూచించారు. సమాజంలోని వివిధ వర్గాలను ఐక్యం చేసి సామాజిక విముక్తి కోసం ఉద్యమాన్ని విస్తరించేందుకు ఈ కమిటీలు దోహదపడతాయని తెలిపారు.

ఈ సమావేశంలో జిల్లా సీనియర్ నాయకులు అంబాల రాజేందర్ మాదిగ, కన్నూరి ధర్మేందర్ మాదిగ, పల్లె బాపు మాదిగ, రాసపెల్లి రవికుమార్ మాదిగ, మడిపెల్లి దశరథం మాదిగ, అగ్గిమల్ల కొమురయ్య మాదిగ, పెర్క సాగర్ మాదిగ, తిప్పరాపు లక్ష్మణ్ మాదిగ, దాసరి కిషన్ మాదిగ, కాశిపేట రాజయ్య మాదిగ, ఎదుల్ల ప్రవీణ్ మాదిగ, కన్నూరి ఓదెలు మాదిగ, కల్వల మల్లేష్ మాదిగ, కొంకటి లింగమూర్తి మాదిగ, రాము మాదిగ, అజయ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా టెలిఫోన్ కాలనీలో అంగరంగ వైభవంగా శ్రీ.శ్రీ.శ్రీ రేణుక ఎల్లమ్మ కల్యాణోత్సవం

- శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారికి బోనం సమర్పిస్తున్న మాజీ మేయర్ సామల బుచ్చిరెడ్డి

మేడిపల్లి జులై 28 (మన ప్రజావాణి)బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని టెలిఫోన్ కాలనీలో వెలసిన శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ తొమ్మిదవ వార్షికోత్సవాలలో భాగంగా మంగళవారం శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది.ఆలయ వ్యవస్థాపక చైర్మన్,మాజీ మేయర్ సామల బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ కల్యాణోత్సవ వేడుకలు భక్తిశ్రద్ధలతో, వైభవంగా జరిగిన ఈ ఉత్సవాలలో వందలాది మంది భక్తులు అమ్మ వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ మేయర్ సామల బుచ్చిరెడ్డి కుటుంబ సభ్యులు అమ్మవారికి బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.ఈ కార్యక్రమంలో వివిధ పార్టీ సీనియర్ నాయకులు మంద సంజీవరెడ్డి,రాసాల వెంకటేశ్ యాదవ్,వాకిటి బుచ్చిరెడ్డి,కాటపల్లి రామచంద్రారెడ్డి,మోదుగ శేఖర్ రెడ్డి,పులకండ్ల వెంకటరెడ్డి,సామల జైహింద్ రెడ్డి,కాటం రాజిరెడ్డి,మోదుగ మోహన్ రెడ్డి,బోడగల్ల సదానంద్, యువనాయకులు సామల మనోహర్ రెడ్డి,జనిగె శివయాదవ్,పులకండ్ల కీర్తన్ రెడ్డి,విప్లంరెడ్డి,సామల దిలీప్ రెడ్డి, రాజు,కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఏ.ప్రభాకర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి రమేశ్ గౌడ్ లతో పాటు కాలనీకి చెందిన అనేకమంది మహిళలు తదితరులు పాల్గొన్నారు.

హెపటైటిస్ వ్యాధిపై ప్రజల్లో అవగాహన పెంపొందించాలి

- జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డా. ఏంజెలా ఆల్ఫ్రెడ్.

సిరిసిల్ల, ప్రజావాణి ప్రపంచ హెపటైటిస్ దినోత్సవం సందర్భంగా హెపటైటిస్ అనేది కాలేయాన్ని ప్రభావితం చేసే వైరల్ వ్యాధి అని, దీనిపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం ద్వారా వ్యాధిని నివారించవచ్చని జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డా. ఏంజెలా ఆల్ఫ్రెడ్ఒక ప్రకటనలో తెలిపారు.హెపటైటిస్-ఎ, బి, సి, డి, ఈ వైరస్‌ల వల్ల ఈ వ్యాధి సోకుతుందని, ముఖ్యంగా హెపటైటిస్-బి, హెపటైటిస్-సి దీర్ఘకాలిక కాలేయ వ్యాధులు, లివర్ సిరోసిస్, కాలేయ క్యాన్సర్‌కు కారణమయ్యే అవకాశం ఉందన్నారు.హెపటైటిస్-బి టీకా వేయించుకోవడం, సురక్షిత రక్త మార్పిడి, ఒకసారి మాత్రమే ఉపయోగించే శుభ్రమైన సూదులు వినియోగించడం, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం, సురక్షితమైన తాగునీరు, పరిశుభ్రమైన ఆహారం తీసుకోవడం ద్వారా హెపటైటిస్ వ్యాధిని నివారించవచ్చని తెలిపారు.అలసట, జ్వరం, ఆకలి లేకపోవడం, వికారం, వాంతులు, కళ్లలో, చర్మంలో పసుపు రంగు కనిపించడం, ముదురు రంగు మూత్రం వంటి లక్షణాలు ఉంటే వెంటనే సమీప ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించి వైద్యుల సూచన మేరకు పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆరోగ్య సంస్థల్లో హెపటైటిస్‌పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ప్రజలు వ్యాధిపై అపోహలను వీడి ముందస్తు జాగ్రత్తలు పాటించాలని, అవసరమైన వారు పరీక్షలు చేయించుకొని చికిత్స పొందాలని డా. ఏంజెలా ఆల్ఫ్రెడ్ కోరారు.

డా. యుగంధర్ పొన్నపై అసత్య ఆరోపణలు చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు

పెనుమూరు,(ప్రజావాణి ప్రతినిధి) జూలై 28:జీడీ నెల్లూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జి, ఏపీ మాల వెల్ఫేర్ కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ డా. యుగంధర్ పొన్నపై అసత్య ఆరోపణలు చేసినట్లు ఆరోపిస్తూ, పెనుమూరుకు చెందిన లోకనాదం నాయుడుపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జనసేన నాయకులు డిమాండ్ చేశారు.ఈ మేరకు మంగళవారం పెనుమూరు మండలం ఎస్ఐకి జనసేన నాయకులు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. డా. యుగంధర్ పొన్న ప్రతిష్ఠకు భంగం కలిగించే విధంగా తప్పుడు ఆరోపణలు చేయడం సమంజసం కాదని, ఇలాంటి చర్యలపై పోలీసులు తక్షణమే విచారణ చేపట్టి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో జీకే ప్రసాద్ (చిత్తూరు పార్లమెంట్ సభ్యుడు), ఎం. రేణుక (పెనుమూరు మండల మార్కెట్ డైరెక్టర్), పి. చంద్రబాబు, నాగేంద్ర (పెనుమూరు మండల కార్యదర్శి), హరి కార్తీక్, ఎం. బాబు, సురేంద్ర, బి. దయాసాగర్, మణికంఠతో పాటు పలువురు జనసేన నాయకులు పాల్గొన్నారు.

ఒక్క ఓటు మిస్ కాకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

- కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేశిని కోటి

జమ్మికుంట జులై 28 (ప్రజావాణి)జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 19, 4వ వార్డులకు చెందిన పోలింగ్ బూత్‌ల్లో ఒక్క ఓటు కూడా మిస్ కాకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేశిని కోటి బీఎల్‌ఓలు బీఎల్‌ఏలను కోరారు. ఓటరు జాబితాలో అర్హులైన ప్రతి ఒక్కరి పేరు నమోదయ్యేలా ఇంటింటి సర్వే నిర్వహించి ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు ఎంతో విలువైనదని ఓటరు జాబితా పకడ్బందీగా ఉండేలా అందరూ సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు మడిపోజు రాజేష్ ఆడెపు దేవరాజ్ శివ తదితరులు పాల్గొన్నారు

ప్రజా సమస్యలపై జోనల్ కమిషనర్‌ను కలిసిన శశిధర్ రెడ్డి

- రోడ్లు, డ్రైనేజీ తదితర పనులను వెంటనే చేపట్టాలని వినతి



అమీన్పూర్, జూలై 28 (ప్రజావాణి): సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బీరంగూడ, అమీన్పూర్ డివిజన్(270, 271)లో నెలకొన్న మౌలిక వసతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ అమీన్పూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు శశిధర్ రెడ్డి జోనల్ కమిషనర్ నారాయణ అమిత్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. వందనపురి కాలనీ, ఎస్ఎన్ఐ కాలనీ, మారుతి నగర్‌తో పాటు పలు కాలనీల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులను అత్యవసరంగా చేపట్టాల్సిన అవసరం ఉందని ఆయన వినతిపత్రంలో పేర్కొన్నారు. కాలనీల్లో సరైన రోడ్లు, డ్రైనేజీ సదుపాయాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ముఖ్యంగా వర్షాకాలంలో సమస్యలు మరింత తీవ్రరూపం దాల్చుతున్నాయని వివరించారు.ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి పనులకు తక్షణమే పరిపాలనా అనుమతులు మంజూరు చేసి, పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని జోనల్ కమిషనర్‌ను కోరారు. ప్రజా సమస్యల పరిష్కారమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని, స్థానిక ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తామని శశిధర్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు కూడా పాల్గొని తమ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న సమస్యలను అధికారులు ప్రాధాన్యతగా తీసుకుని శాశ్వత పరిష్కారం చూపాలని వారు విజ్ఞప్తి చేశారు.

ఆర్మూర్ ఆర్టీసీ బస్ డిపోలో ఎస్‌డబ్ల్యూయూ--ఐఎన్‌టీయూసీ నూతన కమిటీ ఏర్పాటు

ఆర్మూర్ టౌన్, జూలై 28(మన సమగ్ర ప్రజావాణి):నిజామాబాద్ రీజినల్ కమిటీ ఆధ్వర్యంలో ఆర్మూర్ ఆర్టీసీ బస్ డిపోలోఎస్‌డబ్ల్యూయూ--ఐఎన్‌టీయూసీ నూతన డిపో కమిటీని ఏర్పాటు చేశారు. డిపో కమిటీ అధ్యక్షుడిగా ఆనంద్, కార్యదర్శిగా రమణయ్యను జిల్లా కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకుంది.నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు అనంతరం డిపో మేనేజర్ ప్రతిమారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ సాయిబాబా గౌడ్, మున్సిపల్ చైర్‌పర్సన్ గోనే లహరి రఘు, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, కార్మిక సంఘ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఢిల్లీ వేదికగా బీసీ హక్కుల గళం.. రాజీలేని పోరాటంతోనే హక్కుల సాధన:

- ఆర్. కృష్ణయ్య

ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి జులై 28 బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు, కుల గణన చేపట్టాలని కేంద్రానికి డిమాండ్ బీసీల హక్కుల సాధన కోసం రాజీలేని పోరాటం కొనసాగిస్తామని, చట్టసభల్లో బీసీలకు సముచిత రిజర్వేషన్లు అమలయ్యే వరకు దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉద్ధృతం చేస్తామని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య అన్నారు.సోమవారం న్యూఢిల్లీలోని అంబేద్కర్ భవన్‌లో నిర్వహించిన బీసీ హక్కుల సాధన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, కేంద్ర మంత్రివర్గంలో ఓబీసీల కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తున్నట్లు తెలిపారు. దేశ జనాభాలో అధిక శాతం ఉన్న ఓబీసీలకు ప్రత్యేక శాఖ లేకపోవడం వల్ల వారి సమస్యలు సమర్థవంతంగా పరిష్కారం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.పార్లమెంట్ వేదికగా బీసీల హక్కుల సాధన కోసం ఉద్యమాలు కొనసాగాలని, బలమైన ప్రజా ఉద్యమాల ముందు ప్రభుత్వాలు తలవంచాల్సిందేనని అన్నారు. దేశ జనగణనలో ఓబీసీల కుల గణన చేపట్టాలన్న తమ డిమాండ్‌కు ప్రధాని నరేంద్ర మోదీ సానుకూలంగా స్పందించారని పేర్కొన్నారు. ఓబీసీల జనాభా వివరాలు వెలుగులోకి వచ్చినప్పుడే వారి అభివృద్ధికి అవసరమైన విధానాలు రూపొందించే అవకాశం ఉంటుందని చెప్పారు.ఈ సమావేశం అనంతరం నిర్వహించిన ధర్నాలో పెద్దపల్లి జిల్లా నుంచి జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీమన్నారాయణతో పాటు సంపత్, రమేష్, అశోక్, సతీష్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.సమావేశంలో బీసీల రాజ్యాంగ హక్కుల పరిరక్షణ, రాజకీయ ప్రాతినిధ్యం, సామాజిక న్యాయం కోసం దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయాలని తీర్మానించారు.

భూపాలపల్లిలో బిఆర్ఎస్ అంతర్గత పోరు

- రాజకీయాలు హీటెక్కిన వేళ
- మధుసూదనా చారి పై విమర్శలు ఆపాలి
- లేకుంటే రాజకీయంగా బలపరుస్తాం బి ఆర్ ఎస్ ఉద్యమకారులు

జయశంకర్ భూపాలపల్లి జిల్లా జూలై28 మన ప్రజావాణి:- మాజీ శాసనసభాపతి టిఆర్ఎస్ సీనియర్ నేత సిరికొండ మధుసూదనా చారి పై వ్యక్తిగత విమర్శలు మానుకోవాలని లేకుంటే రాజకీయంగా తగిన సమాధానం ఇస్తామని టిఆర్ఎస్ ఉద్యమకారులు నాయకులు హెచ్చరించారు భూపాలపల్లి నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి వర్గాన్ని లక్ష్యంగా చేసుకొని వారు తీవ్ర విమర్శలు చేశారు మధుసూదనా చారిఉద్యమ నాయకుడని ఆయన రాజకీయ భవిష్యత్ పై పార్టీ అధిష్టానం కేసీఆర్ కేటీఆర్ నిర్ణయం మే తుది నిర్ణయం అని స్పష్టం చేశారు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఏర్పాటు లో ఆయన రాజకీయ పాత్ర పోషించారు అలాంటి నాయకుడిపై అనుసరించి వ్యాఖ్యలు చేయడం ఉద్యమ చరిత్ర అవమానించడమే అన్నారు భూపాలపల్లి అభివృద్ధి టిఆర్ఎస్ ప్రభుత్వమే కోట్ల వేల కోట్ల రూపాయలు నిధులు కేటాయించిందని మధుసూదనా చారి ప్రజల కోరిక మేరకే రాజకీయాల్లో చురువుగా ఉన్నారని పేర్కొన్నారు గండ్ర వర్గం అభయ ద్ర తాభావంతోనే విమర్శలు దిగుతుందని ఆరోపిస్తూ అవసరమైతే ప్రజా క్షేత్రంలోనే తగిన బదలు ఇస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో లెంకల రాజిరెడ్డి,సూర నర్సింగరావు, ఈర్ల సదానంద, గోపు బిక్షపతి,కందకట్ల రాజు, బింగి బిక్షపతి,యాప్ చెట్టు సాంబయ్య, బూర్గుల ప్రభాకర్, రావుల తిరుపతి తదితరులు పాల్గొనడం జరిగింది

జోగిపేట 14వ వార్డులో గోడ కూలి మురికి కాలువ మూసుకుపోవడంతో ప్రజల ఇబ్బందులు





మన సమగ్ర ప్రజావాణి జులై 28 (జోగిపేట) సంగారెడ్డి జిల్లా ప్రతినిధి : ఆందోల్ మండలం జోగిపేట పట్టణంలోని 14వ వార్డులో మురికి కాలువ పక్కన ఉన్న గోడ ఇటీవల కూలిపోవడంతో ఇటుకలు, మట్టి కాలువలో పడిపోయాయి. దీంతో మురుగు నీటి ప్రవాహానికి ఆటంకం ఏర్పడి చెత్తాచెదారం పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతోంది.కాలువ మూసుకుపోవడంతో మురుగు నీరు నిల్వ ఉండి దోమలు, ఈగలు అధికంగా పెరిగే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్షాలు కురిస్తే పరిస్థితి మరింత విషమించి మురుగు నీరు ఇళ్లలోకి చేరే ప్రమాదం ఉందని వారు పేర్కొన్నారు.సంబంధిత మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి కూలిపోయిన గోడను తొలగించి, మురికి కాలువను శుభ్రం చేసి, ప్రజల ఆరోగ్యం దృష్ట్యా ఈ సమస్యను అత్యవసరంగా పరిష్కరించాలని వారు విజ్ఞప్తి చేశారు. అలాగే మోరీలు కూడా వెంట వెంటనే శుభ్రపరచలని వార్డు సభ్యులు కోరారు అలాగే వేయిస్తానన్నటువంటి అండర్ గ్రౌండ్ పైపులు పనులు వెంటనే మొదలు పెట్టాలని కాలనీ సభ్యులు కోరారు.

కష్టపడిన ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా

- పెనుకొండ అభివృద్ధికి మరో రూ.1,000 కోట్లతో పనులు
- అభివృద్ధి, సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం:
- స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి: పార్టీ శ్రేణులకు మంత్రి సవిత పిలుపు
- ఉనికి కోసమే వైసీపీ చిల్లర రాజకీయాలు:
- రాయలసీమ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది మంత్రి సవిత

అనంత పురం బ్యూరో జూలై 28 ప్రజా వాణి కష్టపడిన ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామని ,అభివృద్ధి, సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం మని మంత్రి సవిత తెలిపారు..రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా పెనుకొండ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశం లో మంత్రి సవిత తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి ఆమె మాట్లాడారు.తాను మంత్రి స్థాయికి చేరుకోవడానికి ప్రతి కార్యకర్త చేసిన కృషే కారణమని పేర్కొన్న మంత్రి సవిత, కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. కార్యకర్తలకు న్యాయం జరిగేలా కృషి చేస్తానని స్పష్టం చేశారు.2014--19 మధ్య ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనించిందని, అయితే ఒక్క అవకాశం పేరుతో గత ఐదేళ్లలో రాష్ట్ర అభివృద్ధి దాదాపు 20 సంవత్సరాలు వెనక్కి వెళ్లిందని విమర్శించారు. ప్రస్తుతం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో మళ్లీ రాష్ట్రం అభివృద్ధి దిశగా దూసుకుపోతోందని అన్నారు. ఒకవైపు అభివృద్ధి, మరోవైపు సంక్షేమాన్ని సమన్వయం చేస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. సూపర్ సిక్స్ పథకాల ద్వారా ప్రతి అర్హుడికి లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వం లో నాలుగు లక్షల మంది పెన్షన్లు తొలగించారని ఆరోపిస్తూ, త్వరలో కొత్త పెన్షన్లు మంజూరు చేయనున్నట్లు వెల్లడించారు.తల్లికి వందనం" పథకాన్ని కుటుంబంలో ఉన్న ప్రతి అర్హ విద్యార్థికి వర్తించేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. పెనుకొండ నియోజకవర్గంలో ఒక కుటుంబంలో ఎనిమిది మంది పిల్లలు ఉన్నా అందరికి ఇచ్చామన్నారు..పెనుకొండ నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి సవిత పేర్కొన్నారు. త్వరలో నాలుగు సబ్‌స్టేషన్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రూ.12 కోట్లతో ఎంఓయూ ఐటీఐ కళాశాల నిర్మాణం, రూ.6 కోట్లతో రొద్దం ఆసుపత్రి నిర్మాణం, మరో రూ.25 కోట్లతో రహదారి నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఇప్పటికే నియోజకవర్గంలో సుమారు రూ.2,300 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని, త్వరలో మరో రూ.1,000 కోట్లతో కొత్త అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నామని తెలిపారు.ప్రతి నాయకుడు ప్రజలకు అందుబాటులో ఉండాలని, ప్రతి మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో గ్రీవెన్స్ వ్యవస్థ ఏర్పాటు చేయాలని నాయకులకు ఆదేశించారు. పంచాయతీ స్థాయిలో పరిష్కరించగల చిన్న సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించాలని సూచించారు. కూటమి భాగస్వామ్య పార్టీల నాయకులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.సీఎంఆర్ఎఫ్ నిధులను గతంలో ఎన్నడూ లేనంతగా అందించామని మంత్రి తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని సూచించారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఇంటింటికీ తీసుకెళ్లి ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా వైసీపీపై మంత్రి సవిత తీవ్ర విమర్శలు చేశారు. ఉనికి కోసమే వైసీపీ నాయకులు చిల్లర రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. 151 మంది ఎమ్మెల్యేల బలం ఉన్నప్పటికీ రాయల సీమ అభివృద్ధికి తగిన చర్యలు తీసుకోలేదని విమర్శించారు. రాయలసీమ గురించి మాట్లాడే నైతిక హక్కు వైసీపీకి లేదని అన్నారు. సాగునీరు, తాగునీటి ప్రాజెక్టులకు చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొన్నారు. వైసీపీ పోరాటాలు ప్రజా ప్రయోజనాల కోసం కాకుండా రాజకీయ ఉనికి కోసమేనని విమర్శించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలో ని క్లస్టర్ ,యూనిట్, బూత్ నియోజకవర్గ టీడీపీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు...

ఇంటింటికీ తెలుగుదేశంలో ప్రతిఒక్కరూ పాల్గొనాలి

నేటినుంచి ప్రారంభమైన ఇంటింటికీ తెలుగుదేశం (డోర్ టు డోర్) కార్యక్రమం ద్వారా పార్టీ ఇచ్చిన కార్యక్రమాలను పట్టుదల, క్రమశిక్షణతో అమలుచేయాలని కోరుతున్నా. గత రెండేళ్లలో కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, గొడ్డలి పార్టీ విధ్వంసం, ఫేక్ ప్రచారాలను ప్రజలకు వివరించాలి. టిడిపి, బిజెపి, జనసేన కార్యకర్తల మధ్య ఐక్యత చాలా అవసరం. నాయకులు, కార్యకర్తలంతా రాష్ట్రంలోని ప్రతి గడప తొక్కాలి.. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్నిస్థానాల్లో తిరిగి కూటమి గెలిచేలా కష్టపడాలి. ఆర్థిక ఇబ్బందులున్నా 4వేల పెన్షన్, స్త్రీశక్తి, తల్లికి వందనం, చేనేతలకు ఉచిత విద్యుత్, అన్నక్యాంటీన్లు, దీపం-2 పథకం కింద ఉచిత గ్యాస్ సిలెండర్లు వంటి సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలుచేస్తున్నాం. యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు పెద్దఎత్తున పరిశ్రమలు వస్తున్నాయని మంత్రి సవిత తెలిపారు..

జులై 30, 31 వ, తేదీలలో కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయండి

- సిఐటియు జిల్లా కార్యదర్శి, ఎ.కమల... పిలుపు....

పెనుగంచిప్రోలు, జు లై 28 మన ప్రజావాణి :జులై 30వ తేదీన షెడ్యూల్ రంగాల కార్మికులైన పంచాయితీ, మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులు, జులై 31వ తేదీన స్కీం వర్కర్లు అయినఅంగన్వాడి ,ఆశ ,మధ్యాహ్నం భోజనం, కార్మికులు కనీస వేతనం 26,000 ఇవ్వాలని, గ్రాట్యుటీ,పెన్షన్, పిఎఫ్ ఈఎస్ఐ వంటి చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించాలని, లేబర్ కోడ్ లను రద్దు చేయాలన కోరుతూ పెద్ద ఎత్తున కార్మిక వర్గం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టరేట్ల వద్ద నిరసన తెలియజేయడానికి సిద్ధమవుతున్నారని ఆమె అన్నారు. ఈ సందర్భంగా సిఐటియు ఆధ్వర్యంలో పెనుగంచిప్రోలు డౌన్ సెంటర్ నుండి పోలీస్ స్టేషన్ సెంటర్ వరకు నినాదాలు చేస్తు పాదయాత్ర నిర్వహించారు.

ఈ సందర్భంగా కమలా మాట్లాడుతూ , పెట్రోల్, డీజిల్, గ్యాస్ నిత్యవసర సరుకులు ధరలు పెరిగాయని, దీనికి అనుగుణంగా కార్మికుల వేతనాలు కూడా పెంచాలని ఆమె డిమాండ్ చేశారు. వేతనాలు పెంచి ఏడు సంవత్సరాలు అవుతున్నా ప్రభుత్వాలు కార్మికుల వేతనాలు పెంచేందుకు ఎలాంటి చర్యలు చేపట్టడం లేదని ఆరోపించారు. అంతేకాకుండా అనేక సంవత్సరాలుగా కార్మికుల పోరాడి సాధించుకున్న 29 చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ గా మార్చిందని, వీటిని మన రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించి అమలకు పూనుకోవడం దుర్మార్గం అని ఆమె అన్నారు. లేబర్ కోడ్ లను అమలు చేయడం కార్మికుల వేతనాలపైన సామాజిక భద్రతపైన దాడి జరుగుతుందని సంగం పెట్టుకునే హక్కు సమ్మె చేసే హక్కు లేకుండా చేయటం పిఎఫ్ ఈఎస్ఐ పెన్షన్ వంటి సంక్షేమ పథకాలకు ఎగనామం పెట్టడం వంటివి జరుగుతాయి అన్నారు. కార్మికుల హక్కులను హరిస్తున్న, ఈ నాలుగు లేబర్ కోడ్లను ప్రభుత్వాలు రద్దు చేయాలంటే కార్మికులందరూ ఐక్యంగా ప్రకటించాలని ఆమె పిలుపునిచ్చారు. అంతేకాకుండా పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం 26,000 అమలు చేయకుండా, కార్మికుల యొక్క శ్రమను దోచుకుంటున్నారని, కార్మికులు సమస్యల పట్ల ప్రభుత్వాలు చిత్తశుద్ధి లేదని ప్రభుత్వాలు మారుతున్నా కానీ పాలకుల విధానాలను మాత్రం మారడం లేదని ఆమె ఆరోపించారు.ఈ ప్రమాదాన్ని కార్మికులు అర్థం చేసుకోకపోతే నష్టపోతారని, ఈ నేపథ్యంలో కనీస వేతనాలు పెంపు లేబర్ కోట్ల రద్దు కై అందరూ కలిసి జూలై 30, 31 తేదీల్లో విజయవాడ కలెక్టరేట్ వద్ద సిఐటియు ఆధ్వర్యంలో జరిగే ధర్నా కార్యక్రమంలో కార్మికులు అందరూ పెద్ద ఎత్తు పాల్గొని జయప్రదం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెనుగంచిప్రోలు సిఐటియు మండల కన్వీనర్ ధారా నాగేశ్వరరావు, పంచాయతీ వర్కస్ యూనియన్ నాయకులు పంద్ర కోల . రాంబాబు, గుజర్ల పూడి గోపి, దుంపల .గోపాలరావు , బొడ్డు నాగరాజు, తుమ్మల గోపి రైతు సంఘం నాయకులు వై. రామారావు, కౌలు రైతు సంఘం నాయకులు వి. గురవయ్య ,ఆశా వర్కర్లు మధ్యాహ్న భోజన వంట వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

దళిత బందు రెండో విడుత నిధులు విడుదల చెయ్యాలి ఎమ్మెల్యేజిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం

- హుజూరాబాద్ నియోజకవర్గ సమస్యలపై జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ

జమ్మికుంట జులై 28 (ప్రజావాణి) హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కరీంనగర్ జిల్లా కలెక్టర్‌ను కలిసి హుజూరాబాద్ నియోజకవర్గానికి సంబంధించిన పలు ప్రజా సమస్యలపై వినతిపత్రం అందజేశారుఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దళితులు ఆర్థికంగా స్వావలంబన సాధించి సమాజంలో గౌరవంగా జీవించాలనే మహోన్నత లక్ష్యంతో మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు ప్రవేశపెట్టిన గొప్ప సంక్షేమ పథకం దళిత బంధు అని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో వేలాది దళిత కుటుంబాలు ఈ పథకం ద్వారా ఆర్థికంగా నిలదొక్కుకుని స్వయం ఉపాధి అవకాశాలు పొందాయనిగుర్తుచేశారుఅయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దళిత బంధు రెండో విడతను పూర్తిగా నిలిపివేసి అర్హులైన వేలాది మంది లబ్ధిదారులను తీవ్ర నిరాశకు గురి చేసిందని విమర్శించారు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తోందని ఆరోపించారు. వెంటనే దళిత బంధు రెండో విడతను విడుదల చేసి అర్హులైన ప్రతి దళిత కుటుంబానికి ఈ పథకం ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినట్లు తెలిపారుఅలాగే సాగునీటి కోసం ఎదురుచూస్తున్న రైతుల ప్రయోజనాల దృష్ట్యాకాళేశ్వరం ప్రాజెక్టు నుండి నీటిని కన్నెపల్లి పంపుల ద్వారా అన్నారంసుందిళ్ల ఎల్లంపల్లి,నందిమేడారం,మిడ్ మానేరు ద్వారా తక్షణమే నీటిని విడుదల చేసి పంటలను కాపాడాలని కోరారు. రైతులకు సాగునీటి సమస్యలు తలెత్తకుండా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు కాల్వల ప్రాజెక్టు మరమ్మతులు చేసి రైతులకు నీళ్లుఅందించాలిఅనికోరారుఇసుక క్యారీల రాకపోకల కారణంగా హుజురాబాద్ నియోజకవర్గం లోని ఐదు మండలాలు హుజురాబాద్ జమ్మికుంట వీణవంక ఇల్లంతకుంట కమలాపూర్ మండలలో ప్రధాన రహదారులు పూర్తిగా దెబ్బతిని గుంతలమయంగా మారాయని దీంతో ప్రజలు విద్యార్థులు రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు వెంటనే ఆయా మండలాల రహదారులను మరమ్మతు చేసి ప్రజలకు సురక్షితమైన రవాణా సౌకర్యం కల్పించాలని కలెక్టర్‌ను కోరారుఅలాగే హుజూరాబాద్ నియోజకవర్గంలోని ఇతర అభివృద్ధి, ప్రజా సమస్యలను కూడా జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి సంబంధిత శాఖలతో సమన్వయం చేసి త్వరితగతిన పరిష్కార చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారుప్రజా సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని హుజూరాబాద్ నియోజకవర్గ ప్రజల తరపున ప్రభుత్వంపై నిరంతరం ఒత్తిడి తీసుకువస్తూ వారి హక్కుల సాధన కోసం నిరంతరం పోరాటం కొనసాగిస్తానని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పేర్కొన్నారు

క్రికెట్ టోర్నమెంట్ పోస్టర్ ను ఆవిష్కరించిన బల్లా పల్లవి

అనంత పురం బ్యూరో జూలై 28 ప్రజా వాణి :డాగురే ఫోటో ఁ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్, అనంతపురం ఆధ్వర్యంలో నిర్వహించనున్న క్రికెట్ టోర్నమెంట్ పోస్టర్‌ను అనంతపురం మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ బల్లా పల్లవి ఆవిష్కరించి, టోర్నమెంట్‌కు ముఖ్య అతిథిగా విచ్చేయవలసిందిగా అసోసియేషన్ సభ్యులు ఆహ్వానించడం జరిగింది. టోర్నమెంట్ విజయవంతం కావాలని ఆకాంక్షిస్తున్నాను. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులకు మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ బల్లాపల్లవి ధన్యవాదాలు తెలియజేశారు.

ఉద్యమాలు సాగుతున్నా.... ఉద్దానపు జీడి పంటకు మద్దతు ధర ఏది?

- తూతూ మంత్ర పు చర్యలతో తప్పుకు తిరుగుతున్న పాలకులు..
- ఉద్దానము లో జీడీ పంటకు మద్దతు ధర కోసము ఉద్యమాలు జరుగుతున్న ఫలితము లేదు..
- ప్రస్తుతం జీడి వ్యాపారులు అర్ధము లేని బంద్ చేస్తున్నారు
- జీడి కార్మికులు రోడ్డు ను పడ్డారు.
- జీడి పరిశ్రమలు బంద్ సరికాదు వామపక్ష పార్టీలు

పలాస ప్రజావాణి ప్రతినిధి ఉద్దాన ప్రాంత ప్రజలకు ప్రధాన జీవనాధారమైన జీడి పంటకు తగిన మద్దత్తు ధర కోసం రెండు దశాబ్దాలుగా ఉద్యమాలు చేస్తున్నప్పటికీ పాలకులు తూతూ మాత్రం చర్యలతో తప్పించుకుంటున్నారని రైతు సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. 1986లో పీపుల్స్ వార్ పార్టీ నాయకత్వంలో ఉద్దానం అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో జీడి గిట్టుబాటు ఉద్యమం పెద్ద ఎత్తున జరిగింది. భారీ నిరసన కార్యక్రమాలకు స్పందించి అప్పటి ప్రభుత్వం గిట్టుబాటు ధరతో పాటు అక్కుపల్లి, రట్టి, బహడ పల్లి గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది.. ఆపోరాట ఫలితం ఏడాది కే పరిమితం అయ్యిందని ఆనాటి ఉద్యమకారులు తెలిపారు.అలాగే 1996 లో అదే పీపుల్స్ వార్ పార్టీ నేతృత్వంలో టెక్కలి డివిజన్ రైతాంగ కమిటీ ఆధ్వర్యంలో జీడి పిక్కల మద్దతు ధరపై పెద్ద ఉద్యమం జరిగింది.ఆ పోరాటంలో భాగంగా కొందరు వ్యాపారస్థులు కాశీబుగ్గలోని రైస్ మిల్లు, సినిమాహల్ లు నిరసనలో భాగంగా ధ్వంసం చేసిన సందర్భాలూ ఉన్నాయి . అయినా అటు ప్రభుత్వం గాని ఇటు జీడి వర్తకుల సంఘం గాని మద్దత్తు ధరపై న్యాయం చేయకపోవడంతో పలాస లోనే ఐదుగురు వ్యాపారస్తులను పీపుల్స్ వార్ పార్టీ కిడ్నాప్ చేసి మద్దతు ధరను సాధించుకున్నారని అప్పటి పోరాటంలో పాల్గొన్న రైతులు తెలిపారు. ఈ పోరాటంలో భాగంగా పలాస కాజ్యు అసోసియేషన్ హాల్లో జీడి వ్యాపారస్తులతో టెక్కలి డివిజన్ సంఘ నాయకులు గిట్టుబాటు ధరపై చర్చలు జరిపారు. ఈ సందర్భంలోనే 53 మంది రైతులను అప్పటి ప్రభుత్వము అదుపులోకి తీసుకుంది. ఆ సంఘములో పీపుల్స్ వార్ కు చెందిన కొందరు ఉన్నారన్న అనుమానంతో అరెస్టు చేశారని ఆనాటి ఉద్యమలో పాల్గొన్న వారు తెలిపారు. అయితే ఆ పోరాట ఫలితం ఏడాది కే పరిమితం అయ్యిందని చెప్పక తప్పదు ఇలా 25 ఏళ్ళుగా గిట్టుబాటు ధర ఉద్యామాలు జరుగుతునే ఉన్నాయి. ప్రస్తుతం మరో గిట్టుబాటు బాటు ఉద్యమనికి ఇక్కడ రైతులు సిద్ధం అవుతున్నారు.శ్రీకాకుళం జిల్లాలో దాదాపు 60 వేల ఎకరాల్లో జీడి సాగు జరుగుతుండగా, అందులో ఉద్దాన ప్రాంతమైన వజ్రపుకొత్తూరు, పలాస, మందస, కవిటి, కంచిలి, సోంపేట, ఇచ్ఛాపురం మండలాల్లోనే 45 వేల ఎకరాల్లో జీడి తోటలున్నాయని జిల్లా ఉద్యానవనశాఖ లెక్కలు తెలుపుతున్నాయి.ఎకరాకు కనిష్ఠంగా 250.. గరిష్ఠంగా 400 కిలోల పిక్కల దిగుబడి ఉంటుందని అంచనా.జీడి పంటపై ఆధారపడి కనీసం లక్ష కుటుంబాలు జీవిస్తున్నాయి.జీడి పంట చేతికి రావాలంటే నవంబర్ నుంచి మే నెల వరకు కష్టపడాలి. తోట వేసింది మొదలు ఎరువులు, క్రిమి సంహారక మందులు, ప్రోనింగ్ (కొమ్మలు కత్తిరించడం), పిక్క ఏరడం వంటి పనులు చేయాలి. వాటన్నింటికి కూలీలు అవసరమవుతారు. వీటన్నింటికి లెక్కలేస్తే ఎకరాకు రూ. 30 వేలకు పైగానే పెట్టుబడి అవుతుందని రైతులు తెలిపారు.. అన్ని సవ్యంగా జరిగితే ఎకరాకు మూడు నుంచి నాలుగు బస్తాల జీడిపిక్క చేతికొస్తుందిని చెప్పారు..ఆరుగాలము ఇంటిళ్ల పాది శ్రమ పడిన శ్రమకు తగిన ఫలితం లేకుండా పోతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.80 కేజిల జీడి పిక్కల బస్తా 16 వేలు రూపాయలకు కొనుగోలు చేయాలని అలాగే ఇక్కడ జీడి బోర్డు ఏర్పాటు చేసి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని రైతు సంఘాలు కోరుతున్నాయి.ఇప్పటికైనా జీడి పంటకు మద్దత్తు ధర లభిస్తుందో లేదో వేచి చూడాల్సి ఉంది...కానీ ఇప్పుడు జీడీ పరిశ్రమలు ఏకపక్షంగా బంద్ చేస్తున్నారని కార్మిక వర్గాలు ఆరోపిస్తున్నారు. బందుకు ముందుకు ముందస్తుగా కార్మిక వర్గాలతో చర్చించకుండా హఠాత్తుగా పరిశ్రమలు బంద్ చేసి కార్మికులకు రోడ్డుపాలు చేశారని కార్మిక సంఘాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడ ప్రభుత్వ స్పందించి ఇదివరకులతో చర్చలు జరిపి కార్మికులకు న్యాయం చేయాలని కార్మిక విప్లవ సంఘాలు కోరుతున్నాయి..

మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉరి వేసుకున్న ఇద్దరు మహిళలు

- ఇద్దర మహిళలు మృతి
- మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈరోజు రెండు కేసులు నమోదయినాయి



శేరిలింగంపల్లి,జూలై 28(మన సమగ్ర ప్రజావాణి):-మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఖానామెట్, అపర్ణ ఆర్చిడ్స్ విల్లా నెం.33లో నివాసం ఉంటూ హౌస్‌కీపింగ్ పనులు చేస్తున్న సునీలతా దాస్ (20), స్వస్థలం జాజ్‌పూర్ జిల్లా,ఒడిశా రాష్ట్రం, తన గదిలో సీలింగ్ ఫ్యాన్‌కు చున్నీతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన జరిగింది.సమాచారం అందుకున్న మాదాపూర్ పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.మృతురాలి అక్క ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కుటుంబ సభ్యుల ప్రకారం మృతురాలి మరణంపై ఎలాంటి అనుమానాలు లేవని,వ్యక్తిగత కారణాల వల్ల ఆత్మహత్యకు పాల్పడి ఉండవచ్చుని తెలిపారు.కేసుకు సంబంధించిన అన్ని కోణాల్లో పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.అలానే రెండో ఘటన కూడా జరిగింది,మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శ్రీ లక్ష్మీ ఉమెన్స్ హాస్టల్,పత్రికానగర్,ఇమేజ్ హాస్పిటల్ వెనుక ఉన్న హాస్టల్‌లో నివాసం ఉంటూ సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా పనిచేస్తున్న రమినేని మంజూష (24) తన గదిలో సీలింగ్ ఫ్యాన్‌కు చున్నీతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన జరిగింది.సమాచారం అందుకున్న మాదాపూర్ పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.మృతురాలి బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.కుటుంబ సభ్యులు మృతురాలి మరణంపై ఎలాంటి అనుమానాలు లేవని తెలిపారు.అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగుతోంది.

బీఎల్ఏలకు రూ.14 లక్షల ప్రోత్సాహక నగదు అందజేసిన మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు

మన ప్రజావాణి మెదక్ ప్రతినిధి జూలై 28 :కాంగ్రెస్ శ్రేణుల కృషితో మెదక్ అసెంబ్లీ నియోజకవర్గంలో 99% ఎస్ఐఆర్ పూర్తి ఎస్ఐఆర్ పురోగతిపై సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే డా. రోహిత్ రావు – – ఉత్తమ బీఎల్ఏలకు సన్మానం మెదక్‌లోని మంజీరా గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా ఎస్ఐఆర్ సమీక్ష సమావేశం మెదక్ పట్టణంలోని మంజీరా గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ రావు అధ్యక్షతన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంపై సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ బీఎల్ఏలు, మండల అధ్యక్షులు, మున్సిపల్ కౌన్సిలర్లు, పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. రోహిత్ రావు మాట్లాడుతూ, మెదక్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఎస్ఐఆర్ ప్రక్రియ 99 శాతం పూర్తయిందని తెలిపారు. ఈ ఘనత కాంగ్రెస్ పార్టీ బీఎల్ఏలు, గ్రామస్థాయి కార్యకర్తలు, స్థానిక నాయకత్వం నిరంతర కృషి ఫలితమని ఆయన పేర్కొన్నారు. ఎస్ఐఆర్ కార్యక్రమం ప్రారంభమైన వెంటనే పార్టీ యంత్రాంగం పూర్తిస్థాయిలో రంగంలోకి దిగి విజయవంతంగా అమలు చేసిందన్నారు.ఇంకా ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తి చేయని అర్హులైన ప్రతి ఓటరు వెంటనే తమ వివరాలను పూర్తి చేసుకోవాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. ప్రజలకు అవసరమైన సహాయం, మార్గదర్శకత్వం అందించేందుకు కాంగ్రెస్ పార్టీ బీఎల్ఏలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని తెలిపారు.ఎస్ఐఆర్ కార్యక్రమంలో విశేషంగా శ్రమించిన పార్టీ కార్యకర్తలను ప్రోత్సహిస్తూ 278 మంది బీఎల్ఏలకు ఒక్కొక్కరికి రూ.5,000 చొప్పున మొత్తం రూ.14 లక్షల నగదు ప్రోత్సాహకాన్ని ప్రకటించి అందజేశారు. ఇది వారి సేవలకు గుర్తింపుగా అందిస్తున్న చిన్న కానుక మాత్రమేనని ఎమ్మెల్యే పేర్కొన్నారు.అదేవిధంగా తమ తమ మండలాల్లో 100 శాతం ఎస్ఐఆర్ పూర్తి చేసిన ఇద్దరు బీఎల్ఏలను ప్రత్యేకంగా సన్మానించి, వారి అంకితభావాన్ని అభినందించారు.జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు అంజనేయులు గౌడ్ మాట్లాడుతూ, ఎమ్మెల్యే డా. రోహిత్ రావు స్వయంగా ప్రారంభం నుంచి ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తూ బీఎల్ఏలు, మండల అధ్యక్షులు, మున్సిపల్ కౌన్సిలర్లు, పార్టీ నాయకులతో నిరంతర సమన్వయం కొనసాగించడంతోనే ఈ విజయాన్ని సాధించగలిగామని అన్నారు.ఈ సమావేశంలో స్థానిక కాంగ్రెస్ అధ్యక్షుడు ఎం. గంగాధర్, పార్టీ ప్రజాప్రతినిధులు, బీఎల్ఏలు, మున్సిపల్ కౌన్సిలర్లు, మండల అధ్యక్షులు, పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. నియోజకవర్గంలో మిగిలిన ఎస్ఐఆర్ ప్రక్రియను కూడా త్వరితగతిన పూర్తి చేసేందుకు అనుసరించాల్సిన కార్యాచరణపై సమావేశంలో చర్చించారు.

పోలీస్ స్టేషన్‌లో ఏసీపీ వార్షిక తనిఖీ మొక్కల నాటకం సీసీ కెమెరాల ప్రారంభోత్సవం

- పోలీస్ స్టేషన్‌లోని నేరాల రికార్డులు కేసుల దర్యాప్తు పురోగతి స్టేషన్ రికార్డులు పరిశీలించిన
- హుజురాబాద్ ఏసీపీమాధవి
- రూరల్ సీఐ పులి వెంకటి వీణవంక పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ ఆవుల తిరుపతి

జమ్మికుంట జులై 28 (ప్రజావాణి) వీణవంక పోలీస్ స్టేషన్‌లో సహాయ పోలీస్ కమిషనర్ ఏ సి పి వి.మాధవి వార్షిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని నేరాల రికార్డులు కేసుల దర్యాప్తు పురోగతి స్టేషన్ రికార్డులు మాల్ఖానా శాంతిభద్రతల పరిస్థితి ప్రజలకు అందిస్తున్న సేవలు తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారుతనిఖీ అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని మొక్కలు నాటి వాటిని సంరక్షించడం ద్వారా భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించవచ్చని ఏసీపీపేర్కొన్నారుఅనంతరం వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి గ్రామంలో గ్రామ భద్రతను మరింత బలోపేతం చేసే లక్ష్యంతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఏసీపీ పాల్గొని సీసీ కెమెరాలను ప్రారంభించారుఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూనేరాల నియంత్రణ నేరస్తుల గుర్తింపు ప్రజల భద్రత ట్రాఫిక్ పర్యవేక్షణ అత్యవసర పరిస్థితుల్లో సీసీ కెమెరాలు అత్యంత కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ప్రతి గ్రామంలో ప్రజల సహకారంతో సీసీ కెమెరాల ఏర్పాటు జరగాలని పిలుపునిచ్చారు పోలీసులకు ప్రజలు సహకరిస్తే శాంతిభద్రతల పరిరక్షణ మరింత సమర్ధవంతంగా ఉంటుందని అన్నారుఈ కార్యక్రమాల్లో జమ్మికుంట రూరల్ సీఐ పులి వెంకటి వీణవంక పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ ఆవుల తిరుపతి పోలీసు అధికారులు సిబ్బంది గ్రామ ప్రజాప్రతినిధులు గ్రామ పెద్దలు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

అప్పుల బాధతో మద్యానికి గురై రైతు ఆత్మహత్య

రాయపోల్: జూలై 29(ప్రజావాణి)రాయపోల్ మండలం లింగారెడ్డి పల్లి గ్రామానికి చెందిన కుశాంబి సంతోష్ వయసు 42 సంవత్సరాలు తండ్రి కొండయ్య,వృత్తి వ్యవసాయం ,గత కొద్ది రోజుల నుండి అదే గ్రామంలో కొంత మంది దగ్గర అప్పులు చేసినట్లు తెలియగా నిన్న సోమవారం ఉదయం అతని భార్య అనిత మందలించడంతో మధ్యాహ్నం 2:00 గంటల ప్రాంతంలో పొలం వద్దకు వెళ్లి గడ్డి మందు తాగి ఎదావిధిగా ఇంటికి వచ్చి కూలడంతో వంతులు చేసుకోవడం గమనించిన అతని తండ్రి కొండయ్య మృతుని భార్య అనితకు చెప్పగా తనతో సంతోష్ మందు తగినట్లు తెలిపాడు వెంటనే ఆసుపత్రికి తరలించడంతో గజ్వేల్ ఏరియా డాక్టర్ గాంధీకి తరలించమనడంతో గాంధీ ఆస్పత్రికి వెళ్లారు కాగా ఈ రోజు మంగళవారం ఉదయం 4:23 నిముషాలకు మరణించడం జరిగింది కాగా అతని భార్య అనిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రాయపోల్ ఎస్ ఐ మానస తెలిపారు.

మెగా డీఎస్సీ పై బహిరంగ చర్చకు సిద్ధమా..?

- వైసిపి నాయకులకు ఎమ్మెల్యే దగ్గుపాటి సవాల్
- వైసిపి నిరసనలపై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేసిన దగ్గుపాటి
- ఆరోపణలు నిరూపిస్తారు కేసులు ఎదుర్కొంటాలో తేల్చుకోవాలని సూచన

అనంత పురం బ్యూరో జూలై 28 ప్రజా వాణి మెగా డీఎస్సీపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్న వైసీపీ నాయకులు బహిరంగ చర్చకు సిద్ధమా అని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సవాల్ విసిరారు. అనంతపురంలో మంగళవారం రోజు మెగా డీఎస్సీ పై వైసీపీ నాయకులు చేపట్టిన నిరసన కార్యక్రమాల మీద ఆయన తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. తన క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ కేవలం 150 రోజుల్లో అత్యంత పారదర్శకంగా మెగా డీఎస్సీ పూర్తి చేశారని.. 16347 పోస్టులు భర్తీ చేశారని ఎమ్మెల్యే అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన హామీ మేరకు మెగా డీఎస్సీ పై తొలి సంతకం చేసి రికార్డు టైంలో దీనిని పూర్తి చేశామన్నారు. అయితే నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తుంటే ఓర్వలేని వైసిపి ఇప్పుడు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తోందన్నారు. కూటమి ప్రభుత్వం రెండేళ్లలో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను తాము ఇంటింటికి వెళ్లి వివరిస్తుంటే ప్రజలను డైవర్ట్ చేయడానికి ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్నారన్నారు. ప్రజలను స్పందనను చూసి వైసిపి నాయకులు ఓర్వలేకపోతున్నారని ఎమ్మెల్యే విమర్శలు చేశారు. మెగా డీఎస్సీ పై బహిరంగ చర్చకు సిద్ధమని ఇప్పటికే విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చెప్పారని.. అయితే ఇప్పటివరకు వైసీపీ నాయకులు చర్చకు రాకుండా రాజీనామా చేయాలని డిమాండ్ చేయడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మీకు చేతనైతే ఆరోపణలు నిరూపించాలని లేకపోతే కేసులు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు హయాంలో ఇప్పటివరకు నాలుగు మెగా డీఎస్సీలు నిర్వహించారని ఒక్కచోట కూడా అవినీతి ఆరోపణ లేకుండా పూర్తి చేశారన్నారు. అదే బాటలోని మంత్రి నారా లోకేష్ కూడా అత్యంత పారదర్శకంగా మెగా డీఎస్సీ నిర్వహించారని దగ్గుపాటి అన్నారు. డీఎస్సీ ని ఆపటానికి 238 కేసులు వైసిపి నాయకులు వేసినప్పటికీ వాటిని సమర్ధవంతంగా మంత్రి నారా లోకేష్ ఎదుర్కొన్నారన్నారు. పేపర్ లీకేజీ అయిందని స్పోర్ట్స్ కోటాలో అక్రమాలు జరిగాయని ఇలా ఇష్టం వచ్చినట్లు ఆరోపణలు చేస్తున్నారన్నారు. వాటిలో ఏ ఒక్క దానికి కూడా వైసిపి నాయకుల వద్ద ఆధారాలు లేవన్నారు. అలాంటి ఆధారాలు ఉంటే బహిరంగ చర్చకు రావాలని దగ్గుబాటి సూచించారు. వైసిపి హయాంలో గ్రూప్ 2 పోస్టులు భర్తీ చేస్తే అందులో 150 మంది నేటికీ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. వైయస్ హయాంలో డీఎస్సీ నిర్వహిస్తే ఆరోజు కాంగ్రెస్ నేతల పిల్లలకి ఉద్యోగాలు వచ్చాయన్నారు. వైసిపి హయాంలో జరిగిన సచివాలయ ఉద్యోగాల నియామకాల్లో కూడా అనేక అక్రమాలు జరిగాయన్నారు. కనీసం ఐదేళ్లలో ఒక ప్రభుత్వ ఉద్యోగం కూడా ఇవ్వలేదని... ప్రైవేట్ కంపెనీలు రాలేదు ఉద్యోగాలు ఉద్యోగాలు రాలేదని అన్నారు. ఈరోజు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ కృషితో 25 లక్షల కోట్ల పెట్టుబడులు, 25 లక్షల ఉద్యోగాలు వచ్చాయన్నారు. ప్రత్యేకించి విద్యాశాఖలో అనేక మార్పులు వచ్చాయన్నారు. ఆరోజు ఉపాధ్యాయులను వైన్ షాపుల వద్ద, టాయిలెట్ల వద్ద నిలబెట్టి అవమానించారన్నారు. ఈరోజు అదే ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులకు తగిన గౌరవం కల్పించిన నాయకుడు మంత్రి నారా లోకేష్ అన్నారు. ప్రైవేట్ విద్యాసంస్థల నుంచి ప్రభుత్వ బడుల్లోకి విద్యార్థులు చేరుతున్నారన్నారు.ఒక్క అనంతపురం అర్బన్ నియోజకవర్గంలోనే 4,000 మంది విద్యార్థులు ప్రైవేట్ విద్యా సంస్థల నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో చేరారని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు. ఫ్యాక్షన్ నేపథ్యంతో వచ్చిన గొడ్డలి పార్టీ నాయకులు నిత్యం ఏదో ఒక వివాదం సృష్టించాలని ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. తన సొంత బాబాయిని హత్య చేసిన వారి మాటలను నమ్మే పరిస్థితుల్లో ప్రజలు లేరన్నారు. గత ఎన్నికల్లో వారిని 11 స్థానాలకు పరిమితం చేశారని వచ్చే ఎన్నికల్లో అవి కూడా రావన్నారు. ఇప్పటికైనా వైసీపీ నాయకులు బుద్ధి తెచ్చుకోవాలని.. లేకపోతే కేసులు ఎదుర్కోక తప్పదని ఎమ్మెల్యే దగ్గుపాటి హెచ్చరించారు.

ఎమ్మెల్యే దొంతిని కలిసిన సొసైటీ చైర్మన్లు

చెన్నారావుపేట జూలై 28 ప్రజావాణి :నర్సంపేట నియోజకవర్గంలోని మరియు చెన్నారావుపేట మండలంలోని నూతన సొసైటీ చైర్మన్లు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. తమకు చైర్మన్లుగా అవకాశం కల్పించినందుకు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపి ఆశీస్సులు అందుకున్నారు. ఎమ్మెల్యే నూతన చైర్మన్లకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తోకల శ్రీనివాసరెడ్డి, భూక్య గోపాల్ నాయక్, చెన్నూరి కిరణ్ రెడ్డి, మొగిలి వెంకట్ రెడ్డి, రాజేశ్వరరావు, బొబ్బాల రమణారెడ్డి, వెలదే శ్రీనివాస్, రఘుపతిరావు, శ్రీపాల్ రెడ్డి, మాధటి శ్రీను, ఆవుల శ్రీను, కుమారస్వామి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి అర్జీలకు గండి..

అక్రమ మైనింగ్‌కు రహదారి !

- రెండు నెలల 20 రోజులుగా అటకెక్కిన బాధితుల ఫిర్యాదులు.
- గూడూరు, కేసముద్రం మండలాల్లో హర్షిత గ్రానైట్స్, సద్గురు క్రషర్ల ఇల్లీగల్ దందా.
- నామమాత్రపు సర్వేతో సరిపెట్టిన ఏడీ వెంకటరమణ.. చర్యలు శూన్యం.
- ఎక్కడేసిన గొంగడి అక్కడే.. కలెక్టర్ గారూ స్పందించండి!

మహబూబాబాద్ జిల్లా (కేసముద్రం) జూలై 27,ప్రజావాణి : ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రతి సోమవారం ప్రజాస్వామ్య యుతంగా నిర్వహించే 'ప్రజావాణి' కార్యక్రమం కొందరు అధికారుల నిర్లక్ష్యంతో పక్కదారి పడుతోంది. ఉన్నతాధికారుల ఆదేశాలను సైతం బుట్టదాఖలు చేస్తూ, బాధితుల గోడును అక్రమార్కుల కాళ్ల వద్ద తాకట్టు పెడుతున్న వైనం మహబూబాబాద్ జిల్లా మైనింగ్ శాఖలో వెలుగుచూసింది. గూడూరు, కేసముద్రం మండలాల పరిధిలో జరుగుతున్న అక్రమ మైనింగ్ దందాపై ఆధారాలతో సహా ఫిర్యాదు చేసినా, అధికారులు మాత్రం చూసీచూడనట్లు వ్యవహరిస్తుండడంపై స్థానిక ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఆధారాలు ఇచ్చినా కదలని మైనింగ్ శాఖ!

గూడూరు మండలం తీగలవేణి గ్రామ పరిధిలోని ఆర్కే బీట్ (హర్షిత గ్రానైట్), అలాగే కేసముద్రం మండలం అర్పణ పల్లి గ్రామంలోని సద్గురు క్రషర్ మిల్లులు యథేచ్ఛగా అక్రమ మైనింగ్ దందా సాగిస్తున్నాయి. నిబంధనలను తుంగలో తొక్కి, పర్యావరణాన్ని గుల్ల చేస్తూ, పేద ప్రజల భూములకు, ఆరోగ్యానికి నష్టం చేకూరుస్తున్న ఈ మైనింగ్ మాఫియాపై స్థానిక బాధితులు గతంలో పూర్తి ఆధారాలతో కలెక్టరేట్ ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు.

అర్జీని పరిశీలించిన జిల్లా కలెక్టర్, దీనిపై తక్షణ విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని మైనింగ్ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ వెంకటరమణకు బదిలీ చేశారు.

సర్వే నామమాత్రం..
అక్రమార్కులకు అండగా అధికారి?

కలెక్టర్ ఆదేశాలతో క్షేత్రస్థాయికి వెళ్లిన మైనింగ్ ఏడీ వెంకటరమణ, అక్కడ అక్రమాలను అడ్డుకోవాల్సింది పోయి నామమాత్రంగా ఒక సర్వే నిర్వహించి చేతులు దులుపుకున్నారు. ప్రజావాణిలో అర్జీ ఇచ్చి నేటికి సరిగ్గా రెండు నెలల 20 రోజులు గడుస్తున్నా.. సదరు మైనింగ్, క్రషర్ నిర్వాహకులపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. "ఎక్కడేసిన గొంగడి అక్కడే" అన్న చందంగా మైనింగ్ శాఖ వ్యవహరిస్తుండడంతో, అధికారుల అండ చూసుకునే అక్రమార్కులు మరింత రెచ్చిపోతున్నారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు.

పదే పదే అర్జీలు పెట్టలేక.. పేద ప్రజల ఇబ్బందులు.

మైనింగ్ మాఫియా ధాటికి తట్టుకోలేక, అధికారుల చుట్టూ తిరగలేక పేద ప్రజలు అల్లాడిపోతున్నారు. ప్రతి సోమవారం కూలీ పనులు మానుకొని కలెక్టరేట్ చుట్టూ తిరగడం తమ వల్ల కావడం లేదని, ఒక్కో అర్జీ ఇచ్చి నెలలు గడుస్తున్నా స్పందన కరువైందని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కలెక్టర్ ఆదేశాలకే విలువ లేకపోతే, ఇక సామాన్యుడికి న్యాయం ఎక్కడ జరుగుతుందని ప్రశ్నిస్తున్నారు.

ప్రజావాణి అర్జీలపై 'ప్రత్యేక కమిటీ' అవసరం!

అధికారుల నిర్లక్ష్యానికి పరాకాష్టగా మారిన ఈ వ్యవహారంపై జిల్లా కలెక్టర్ గారు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ప్రజలు కోరుతున్నారు. క్షేత్రస్థాయిలో అక్రమాలను కప్పిపుచ్చుతూ, కాలయాపన చేస్తున్న మైనింగ్ అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలి. అదేవిధంగా, ప్రజావాణిలో వచ్చే ప్రతి అర్జీ ఏ అధికారి వద్ద, ఎన్ని రోజులుగా పెండింగ్‌లో ఉందో ఎప్పటికప్పుడు సమీక్షించడానికి ఒక ఉన్నత స్థాయి పర్యవేక్షణ కమిటీని ఏర్పాటు చేయాలని, అప్పుడే పేద ప్రజలకు నిజమైన న్యాయం జరుగుతుందని సామాజిక విశ్లేషకులు మరియు జిల్లా ప్రజలు ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నారు.



బద్ధకాన్ని తగ్గించుకోవాలంటున్నారా?

ఉదయం అలారం మోగినప్పుడు నిద్రలేవకుండా 'ఇంకొక్క 5 నిమిషాలు' అని స్నూజ్ నొక్కడం లేదా పరీక్షలు దగ్గరపడుతున్న 'రేపు చదవచ్చులే' అని పుస్తకాన్ని పక్కన పెట్టడం లాంటివి మనలో చాలామంది చేస్తుంటారు. ఈ వాయిదా వేసే అలవాటు వల్ల సమయం వృథా అవ్వడమే కాకుండా, చివరకు మానసిక ఒత్తిడి పెరుగుతుందంటున్నారు నిపుణులు. ఇవన్నీ బద్ధకం లక్షణాలే అని చెబుతున్నారు. దీన్ని తగ్గించుకోకపోతే మనం వ్యక్తిగత జీవితం, పర్సనల్ లైఫ్ రెండూ కూడా ఇబ్బందుల్లో పడతాయని హెచ్చరిస్తున్నారు. ఈ క్రమంలో బద్ధకం తగ్గించుకోవడానికి ఏం చేయాలనో ఇప్పుడు తెలుసుకుందాం!

5 సెకన్ల రూల్ : ఒక పని చేయడానికి ఇంట్రెస్ట్ లేనప్పుడు, వాయిదా వేయాలని అనిపిస్తుంది. ఇలాంటప్పుడు 5 సెకన్ల రూల్ ఫాలో అవ్వామంటున్నారు నిపుణులు. ఇందులో భాగంగా మనసులో 5 అంకెలు లెక్కపెట్టమని చెబుతున్నారు. దీనివల్ల పనిచేయాలనే ఆసక్తి వస్తుందని వివరిస్తున్నారు.

కొద్దికొద్దిగా పనులు చేయడం : ఈ పద్ధతిని కైజెన్ అంటారు. ఇది జపనీస్ జీవన విధానం. ఎలాగంటే, మీకు ఏదైనా పని చేయడం చాలా బద్ధకంగా ఉంటే.. ఆ పనిని ప్రతిరోజూ కచ్చితంగా ఒకే సమయానికి కేవలం ఒక్క నిమిషం పాటు మాత్రమే చేయాలట. 'ఒక్క నిమిషమే కదా' అని మన మెదడు చాలా సులభంగా ఒప్పుకుంటుందని నిపుణులు చెబుతున్నారు. తద్వారా బద్ధకాన్ని తగ్గించుకోవచ్చంటున్నారు.

తెల్ల జుట్టుతో ఇబ్బంది పడుతున్నారా? – ఈ "ఇన్‌స్టంట్ హెయిర్ కేర్"తో సమస్య సాల్వ్?!

2 నిమిషాల రూల్ : ఏదైనా ఒక పని 2 నిమిషాల కంటే తక్కువ సేపులో పూర్తి అయితే ఆ పనిని వెంటనే చేయమంటున్నారు నిపుణులు. అటువంటి పనిని వాయిదా వేయవద్దట. దీనివల్ల బద్ధకం తగ్గుతుందని తెలియజేస్తున్నారు. 10 నిమిషాల టైమర్ : మీకు ఇష్టం లేని పని చేయాల్సి వచ్చినప్పుడు మీ మనసులో ఈ పనిని కేవలం 10 నిమిషాలు మాత్రమే చేస్తాను అని అనుకొని మొదలు పెట్టమని నిపుణులు సూచిస్తున్నారు. తర్వాత ఆటోమేటిక్?గా పని కంటిన్యూ అవుతుందని తెలియజేస్తున్నారు. ఇలా కూడా బద్ధకం తగ్గించుకోవచ్చుట :స్ట్రెచింగ్స్ : రోజులో అప్పుడప్పుడు స్ట్రెచింగ్ వ్యాయామాలు చేయాలని సూచిస్తున్నారు. దీనివల్ల రక్త ప్రసరణ మెరుగుపడుతుందని, తద్వారా బద్ధకం తగ్గుతుందంటున్నారు. నిద్రలేచిన వెంటనే : ఉదయం నిద్రలేచిన వెంటనే పడకగదిని సర్దుకోమంటున్నారు నిపుణులు. దుప్పట్లు మడతపెట్టడం లాంటివి చేయాలని సూచిస్తున్నారు. దీనివల్ల బద్ధకం అదుపులోకి వస్తుందని సలహా ఇస్తున్నారు.

గదిని క్లీన్ చేసుకోవడం : మీ గదిని నిత్యం క్లీన్?గా ఉంచుకోవాలంటున్నారు నిపుణులు. కేవలం మూడు నుంచి ఐదు నిమిషాల్లో గదిని క్లీన్ చేయాలని మీకు మీరే టార్గెట్ పెట్టుకోమని చెబుతున్నారు. దీనివల్ల బద్ధకం తగ్గుతుందని పేర్కొంటున్నారు. గడువు పెట్టుకోవడం : ప్రతి పనికి ఒక డెడ్?లైన్ పెట్టుకోవాలని నిపుణులు చెబుతున్నారు. ఆఫీస్ వర్క్ లేదా ఇంటి పని ఫలానా టైం లోపల పూర్తి చేయాలని అనుకోవాలని సూచిస్తున్నారు. దీనివల్ల నిర్దేశించిన గడువులోపే పనిని పూర్తి చేయడం అలవాటు అవుతుందని, ఫలితంగా బద్ధకం ఎగిరిపోతుందని చెబుతున్నారు. గ్లాసు నీరు : ఉదయం నిద్రలేవగానే ఒక గ్లాసు నీరు తాగడం ఆరోగ్యానికి మంచిదని అందరికి తెలిసిందే. దీనివల్ల బద్ధకం కూడా తగ్గుతుందని

టీనేజర్ల ఆలోచనలను పేరెంట్స్ - తల్లిదండ్రుల ప్రేమను పిల్లలు అర్థం చేసుకుంటే అన్నీ హ్యాపీడేసే!

గురువుకు కృతజ్ఞతలు తెలిపే పర్వదినం- గురుపూర్ణిమ రోజున వ్యాస మహర్షిని ఎందుకు పూజిస్తారు?



భారతీయ సనాతన సంప్రదాయం తల్లి తండ్రి తరువాతి స్థానం గురువుకు ఇచ్చింది. తల్లిదండ్రులు సహజంగానే కన్న మమకారంతో ప్రేమాభిమానాలు చూపిస్తారు. వారికి తెలిసిన విలువలను తమ పిల్లలలకు నేర్పిస్తారు. కానీ మనతో ఏ అనుబంధం లేకపోయినా మనల్ని ప్రేమిస్తూ, తన జ్ఞానాన్ని మనకి పంచి పెట్టి, మన అభ్యున్నతిని కోరుకునే వాడు గురువు ఒక్కడే! మంచి చెడు, కష్ట సుఖాల మధ్య ఉన్న సన్నని గీతను సమయస్ఫూర్తిగా నేర్పేవాడే గురువు. అలాంటి గురువుకు కృతజ్ఞతలు తెలపడానికి గురుపూర్ణిమ ఒక అద్భుతమైన అవకాశం. జులై 29, బుధవారం గురుపూర్ణిమ సందర్భంగా గురుపూర్ణిమ విశిష్టత గురించి ఈ కథనంలో తెలుసుకుందాం.

గురు పూర్ణిమ ఎప్పుడు?

తెలుగు పంచాంగం ప్రకారం ఆషాఢ శుద్ధ పౌర్ణమిని గురుపూర్ణిమగా జరుపుకుంటాం. ఈ ఏడాది జులై 29, బుధవారం ఆషాఢ శుద్ధ పౌర్ణమి సందర్భంగా ఈ రోజునే గురుపూర్ణిమ పంచాంగకర్తలు సూచిస్తున్నారు.

సాక్షాత్తు విష్ణు స్వరూపం

"వ్యాసాయ విష్ణు రూపాయ వ్యాసరూపాయ విష్ణవే! నమో వై బ్రహ్మ నిధయే వాశిష్ఠాయ నమో నమః" సాక్షాత్తు విష్ణు స్వరూపుడు, జ్ఞాననిధి, వశిష్ట వంశోద్భవుడైన వేదవ్యాసుని జన్మదినాన్ని పురస్కరించుకుని ఈ గురుపూర్ణిమ పర్వదినాన్ని జరుపుకుంటాం. లోకానికి అష్టాదశ పురాణాలు అందించిన వ్యాస మహర్షి జన్మదినాన్ని గురుపూర్ణిమగా జరుగుం ుకుంటాం. గురుపూర్ణిమను వ్యాసపూర్ణిమ అని కూడా అంటారు.

గురుపూర్ణిమ విశిష్టత

మన సంప్రదాయంలో గురుపూర్ణిమ చాలా విశిష్టమైన రోజు." గురుర్బ్రహ్మా గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః ।గురుస్సాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీ గురవే నమః" అంటూ ప్రతి రోజూ మనం గురువుకు నమస్కరిస్తూనే ఉంటాం. ఒక్క గురువును పూజిస్తే త్రిమూర్తులను పూజించిన ఫలం దక్కుతుందని విశ్వాసం. 'గు' అంటే అంధకారం 'రు' అంటే తొలగించేవాడు అని అర్థం. అజ్ఞానమనే అంధకారాన్ని పోగొట్టేవాడు గురువు కాబట్టి గురువును సాక్షాత్ బ్రహ్మ అన డంలో ం లేదని వేదశాస్త్రాలు చెబుతున్నాయి.

గురుకుల విద్యాభ్యాసం

పూర్వం గురుకుల విద్యా విధానం అమలులో ఉన్న రోజుల్లో పురాణ పురుషులైన శ్రీకృష్ణుడు సాందీపుని వద్ద, శ్రీరాముడు వశిష్టుని వద్ద విద్యాభ్యాసం చేసిన సంగతి తెలిసిందే! అలాగే చక్రవర్తులు, మహారాజులు కూడా తమ పిల్లలను విద్యాభ్యాసం కోసం గురుకులానికి పంపేవారు. ఆ గురువులు కూడా తమ శిష్యులను సొంత పిల్లల కన్నా అధికంగా ప్రేమించి విద్యాబుద్ధులు నేర్పించేవారు. అంతటి గురువులను స్మరించుకోవడానికి వ్యాసమహర్షి జన్మదినమైన గురుపూర్ణిమ రోజు శ్రేష్టమైనది. ఈ రోజు గురువులను పూజించడం వలన త్రిమూర్తులను పూజించిన ఫలం దక్కుతుందని శాస్త్రాలు చెబుతున్నాయి.

గురుపూర్ణిమ ఎందుకు జరుపుకుంటాం?

ఆదియోగి, ఆది గురువైన మహాశివుడు ఆషాఢ పౌర్ణమి రోజు సప్తర్షులకు జ్ఞానబోధ చేసాడని శివ మహాపురాణంలో వివరించి ఉంది. అలాగే దత్తాత్రేయ స్వామి ఈ ఆషాఢ పౌర్ణమి రోజే తన శిష్యులకు జ్ఞానబోధ చేసినట్లుగా దత్త చరిత్ర చెబుతోంది. అంతేకాక గురువుకే గురువైన వ్యాస మహర్షి జన్మదినం కూడా ఈ రోజే! వ్యాస మహర్షి వేదాలను నాలుగు భాగాలుగా విభజించిన రోజు కూడా గురుపూర్ణిమ రోజునే! ఇక గురువులను ఆరాధించుకోవడానికి ఇంతకంటే మంచిరోజు మరొకటి ఉంటుందా! ఇన్ని పుణ్య విశేషాలు ఉన్నాయి కాబట్టే ఆషాఢ శుద్ధ పౌర్ణమి రోజును గురుపూర్ణిమగా జరుపుకునే సంప్రదాయం వచ్చింది.

గురు పూర్ణిమ ఎలా జరుపుకోవాలి?

గురు పూర్ణిమ రోజు వ్యాస మహర్షిని పూజించడం వలన జ్ఞానమనే ఐశ్వర్యం లభిస్తుందని విశ్వాసం. పీఠాధిపతులు, మఠాధిపతులు ఈ రోజు నుంచి చాతుర్మాస దీక్షను స్వీకరిస్తారు. ఈ నాలుగు మాసాలు వారు ఎక్కడకు వెళ్లకుండా ఒకే ప్రాంతానికే పరిమితమవుతారు. దీక్షలతో, తపస్సులతో కాలాన్ని గడుపుతారు. గురుపూర్ణిమ రోజు సూర్యోదయం తోనే స్నానం చేసి జ్ఞానప్రదాత, విద్యాబుద్ధులు నేర్పిన గురువు వద్దకు వెళ్లి ఆయనకు పాదపూజ చేసి నమస్కరించుకోవాలి. గురువు పాదాలు కడిగి ఆ నీటిని శిరస్సున చల్లుకోవాలి. గురువుకు నూతన వస్త్రాలు, దక్షిణ తాంబూలాలు సమర్పించి నమస్కరించి ఆశీర్వాదం తీసుకోవాలి.

గురుపూర్ణిమ రోజు ఇవి ఆచరించడం శ్రేష్టం లక్ష్మీనారాయణముల గుడికి వెళ్లి తులసి మాల సమర్పించాలి. దత్తాత్రేయ స్వామి, దక్షిణామూర్తిని ఆలయాలను దర్శించాలి. సమర్పించి సంతృప్తి పరచాలి.

సాయిబాబా ఆలయంలో పసుపురంగు పూలు, పసుపురంగు ప్రసాదాలు సమర్పించాలి. గురువులను స్మరిస్తూ పేదలక అన్నదానం చేయాలి. ఈ విధంగా గురుపూర్ణిమ రోజు గురువులను పూజించడం వల్ల గురువుల అష్టైశ్వర్యాలు సొంతమవుతాయి. ఓం శ్రీ గురుభ్యోనమఃముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.

వర్షాకాలంలో ఈ ఒక్కటైనా దూరం పెట్టండి! – కామెర్లు, ఇన్?ఫెక్షన్లు తప్పవంటున్న నిపుణులు!

వర్షం పడుతుంటే వాతావరణం ఎంతో ఆహ్లాదకరంగా మారుతుంది. అలాంటి సమయంలో కొందరి మనసు వేడివేడి పకోడీలు, బజ్జీలపైకి లాగుతుంటుంది. ఇంకొందరేమో ఈ చల్లని వాతావరణాన్ని ఆస్వాదిస్తూ ఐస్‌క్రీమ్స్ లేదా చల్లచల్లని జ్యూస్‌లు తాగడానికి ఇష్టపడుతుంటారు. అయితే, నోటికి రుచిగా అనిపించే ఈ పదార్థాలను మరీ ఎక్కువగా తినడం, ముఖ్యంగా బయట దొరికే ఆహారానికి ప్రాధాన్యమివ్వడం వల్ల అజీర్తి, కడుపుబ్బరం వంటి జీర్ణ సంబంధిత సమస్యలు తలెత్తుతాయి. వర్షాకాలంలో మన శరీరంలో జీర్ణక్రియ సహజంగానే కాస్త మందగిస్తుంది. దీనికి తోడు కలుషితమైన ఆహారం తోడైతే అనారోగ్యం బారిన పడతాం. ఈ క్రమంలో వర్షాకాలంలో ఫుడ్? విషయంలో ఎలాంటి జాగ్రత్తలు పాటించాలో ఇప్పుడు తెలుసుకుందాం!ఆకుకూరలు : వర్షాకాలంలో ఆకుకూరలు తినడం మంచిది కాదని చాలామంది అనుకుంటారు. ఎందుకంటే, ఆకుకూరలు తినడం వల్ల జీర్ణ సంబంధిత సమస్యలు ఎక్కువగా వస్తాయట. ఈ క్రమంలో "మిగిలిన కూరగాయలతో పోలిస్తే ఆకుకూరలు భూమికి దగ్గరగా పెరుగుతాయి. ఈ కాలంలో కురిసే జల్లుల వల్ల సూక్ష్మజీవులు, ఫంగస్ సులభంగా వృద్ధి చెందుతాయి. అంతేకాదు, ఆకుకూరలపై మట్టి, కీటకాలు లేదా వాటి గుడ్లు ఉండే అవకాశం ఉంటుంది. కాబట్టి, వీటన్నింటిని కారణాలుగా పేర్కొంటూ ఆకుకూరలు తింటే ఆరోగ్య సమస్యలు వస్తాయి' అని భావిస్తుంటారని పోషకాహార నిపుణులు డా. జానకీ శ్రీనాథ్ పేర్కొంటున్నారు.

వర్షాకాలంలో పిల్లల ఆరోగ్యం! – నిపుణుల సలహాలు, సూచనలు ఇవే!

పానీపూరి : చల్లటి వాతావరణంలో అందరూ ఎంతో ఇష్టంగా, ఘాటుగా తినాలనిపించే చిరుతిండి పానీపూరి. అయితే, ఈ సీజన్‌లో రోడ్లపై మురుగు చేరడం వల్ల పానీపూరి రసం తయారీకి ఉపయోగించే నీరు కలుషితమయ్యే అవకాశం చాలా ఎక్కువగా ఉంటుంది. ఎడతెరిపి లేని వర్షాలు, గాలిలోని అధిక తేమ వల్ల ఆరుబయట తెరిచి ఉంచే ఈ నీటిలో హానికరమైన బ్యాక్టీరియా, వైరస్‌లు చాలా వేగంగా వృద్ధి చెందుతాయి. అలాగే పూరీలు కూడా వాతావరణంలోని తేమకు మెత్తబడి, వాటిపై సులభంగా క్రిములు చేరుతాయి. వీటి వల్ల తీవ్రమైన కడుపు నొప్పి, డయేరియా, కలరా, టైఫాయిడ్ వంటి ప్రమాదకరమైన ఇన్ఫెక్షన్లు వస్తాయంటున్నారు నిపుణులు. కాబట్టి, వర్షాకాలంలో రోడ్డు పక్కన పానీపూరి తినకుండా ఉండటమే మంచిదట. ఒకవేళ తినాలనిపిస్తే, ఇంట్లోనే కాచి చల్లార్చిన నీటితో శుభ్రంగా తయారు చేసుకోవడం అత్యంత సురక్షితమని చెబుతున్నారు.

ఐస్?క్రీమ్ : వర్షాకాలంలో వాతావరణం చల్లగా ఉన్నప్పటికీ, పిల్లలు, పెద్దలు బండ్ల మీద అమ్మే కొన్ని రకాల కుల్ఫీలు, ఐస్‌క్రీమ్‌లను ఇష్టంగా తింటుంటారు. అయితే, ఈ సీజన్‌లో వచ్చే పవర్ కట్‌ల వల్ల వీటిని సరైన ఉష్ణోగ్రతలో ఉంచడం కష్టమవుతుంది. ఇలా పదేపదే కరగడం, మళ్లీ గడ్డకట్టుతుంది. దీంతో గాలిలోని అధిక తేమ కారణంగా వాటిలో ప్రమాదకరమైన బ్యాక్టీరియా, ఫంగస్ వంటి చేరుతాయంటున్నారు. వర్షాకాలంలో రోగనిరోధక శక్తి తక్కువగా ఉండటం వల్ల వీటిని తింటే గొంతు ఇన్‌ఫెక్షన్, తీవ్రమైన విరేచనాలు, టైఫాయిడ్ వంటి వ్యాధులు సులభంగా సోకుతాయని హెచ్చరిస్తున్నారు. ఈ క్రమంలో వర్షాకాలంలో ఐస్‌క్రీమ్‌లకు వీలైనంత దూరంగా ఉండటం మంచిదట. ఒకవేళ తినాలనుకుంటే, నాణ్యతా ప్రమాణాలు పాటించే గుర్తింపు పొందిన బ్రాండ్లు, సరిగ్గా ప్యాక్ చేసిన ఐస్‌క్రీమ్‌లను మాత్రమే చాలా అరుదుగా తీసుకోవడం మంచిది.

ముందే కోసి ఉంచిన పండ్లు : వర్షాకాలంలో వచ్చే రోగాల బారిన పడకుండా ఉండటానికి రోడ్డు పక్కన అమ్మే పండ్ల ముక్కలను అస్సలు కొనకూడదు. ముందే కోసి బహిరంగంగా ఉంచే ఈ పండ్లపై గాలిలోని అధిక తేమ కారణంగా బ్యాక్టీరియా, ఫంగస్ చాలా వేగంగా పెరుగుతాయి. అలాగే ఈగలు, దోమలు వీటిపై వాలుతాయి. వర్షపు నీరు, మురుగు నిల్వ ఉండటం వల్ల వచ్చే కలుషిత వాతావరణానికి ఇవి త్వరగా పాడైపోతాయి. ఇలాంటి పదార్థాలు తింటే కలరా, టైఫాయిడ్, తీవ్రమైన కడుపునొప్పి, వాంతులు, విరేచనాలు వంటి సమస్యలు వస్తాయంటున్నారు నిపుణులు.

రోడ్డు పక్కన లభించే జ్యూస్‌లు, షేక్‌లు : వర్షాకాలంలో వచ్చే చల్లటి వాతావరణం లేదా ఇన్ఫెక్షన్ల వల్ల గొంతు ఎండిపోయినప్పుడు వేడి టీ, కాఫీలకు బదులు ఫ్రూట్ జ్యూస్ తాగాలనిపించవచ్చు. అయితే, వీటిలో వాడే ఐస్ గడ్డలను కలుషితమైన వర్షపు నీరు లేదా అపరిశుభ్రమైన నీటితో తయారు చేసే ప్రమాదం ఉంది. అలాగే రసం తీసే యంత్రాలు, గ్లాసులపై ఈగలు వాలుతుంటారు. అంతేకాదు, వర్షాకాలపు తేమ వల్ల బ్యాక్టీరియా వేగంగా చేరుతుంది. వీటివల్ల టైఫాయిడ్, కలరా, కామెర్లు, గొంతు ఇన్‌ఫెక్షన్, తీవ్రమైన విరేచనాలు తలెత్తుతాయంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో ఐస్ లేని, అప్పటికప్పుడు తీసిన తాజా రసాలను మాత్రమే ఎంచుకోండి. లేకపోతే ఇంట్లోనే కాచి చల్లార్చిన నీటితో నిమ్మరసం, గోరువెచ్చని సూప్‌లు, హెర్బల్ టీ వంటివి ప్రిపేర్ చేసుకోవడం సురక్షితం

సముద్రపు చేపలు : వర్షాకాలంలో సముద్రపు చేపలు తినడం మంచిది కాదందంటున్నారు నిపుణులు. వర్షాకాలంలో సముద్రపు చేపలు కలుషితం అయ్యే ప్రమాదం ఉందట. వీటిని తింటే పలు అనారోగ్య సమస్యలు వస్తాయని చెబుతున్నారు. ఉప్పు వద్దు : వర్షాలు కురుస్తున్న సమయంలో ఉప్పు ఎక్కువగా ఉన్న ఆహారాలు తినకూడదు. ఉప్పు ఎక్కువగా ఉన్న ఆహారాలు తింటే శరీరంలో నీటి నిల్వ పెరుగుతుందంటున్నారు నిపుణులు. దీంతో బీపీ పెరిగే ప్రమాదం ఉందటఫ్రైడ్ ఫుడ్స్ : వర్షాకాలంలో ఫ్రైడ్?ఫుడ్స్ తినడం కూడా మంచిది కాదు. ముఖ్యంగా, ఫ్రైడ్ రైస్, న్యూడిల్స్ వంటివి తింటే జీర్ణ సమస్యలు వస్తాయంటున్నారు నిపుణులు. స్పైడీ ఫుడ్స్ : స్పైసీ ఫుడ్ ఎక్కువగా తింటే జీర్ణ సమస్యలు

జడేజా, సారాంశ్‌కు జట్టులో చోటు

శ్రీలంకతో టెస్టు సిరీస్‌కు భారత జట్టు ప్రకటన

శ్రీలంకతో జరిగే రెండు టెస్టుల సిరీస్‌కు భారత జట్టును బీసీసీఐ ప్రకటించింది. రవీంద్ర జడేజా జట్టులోకి తిరిగి రాగా, యువ ఆల్‌రౌండర్ సారాంశ్ జైన్‌కు తొలిసారి జాతీయ జట్టులో చోటు దక్కింది. ఈ సిరీస్‌కి శుబ్‌మన్ గిల్ కెప్టెన్ కాగా, కె.ఎల్. రాహుల్ వైస్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నట్లు సెలక్టర్లు ప్రకటించారు. గాయాలతో బాధపడుతున్న స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా, టాప్-ఆర్డర్ బ్యాటర్ బి. సాయి సుదర్శన్ జట్టులో ఎంపికైనప్పటికీ బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ నుంచి ఫిట్‌నెస్ క్లియరెన్స్ వస్తేనే వీరు బరిలోకి దిగనున్నారు. స్టార్ ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్ ప్రస్తుతం తొడ కండరాల గాయంతో బాధపడుతున్నారు. బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ లో ఆయన రీహాబిలిటేషన్ లో ఉన్నారు. శ్రీలంకతో జరిగే తొలి టెస్టు సమయానికి ఆయన పూర్తిగా కోలుకునే అవకాశాలు కనిపంచడం లేదు. ఈ నేపథ్యంలో తుది జట్టులో ముందే ఊహించినట్లుగానే సెలెక్టర్లు సారాంశ్ జైన్ వైపు మొగ్గు చూపారు. శ్రీలంక పర్యటనలో భాగంగా భారత జట్టు రెండు టెస్టులు ఆడనుంది. టెస్టు సిరీస్ ప్రారంభానికి ముందు, శ్రీలంక పరిస్థితులకు అలవాటుపడేందుకు ఆగస్టు 7 నుంచి భారత్ నాలుగు రోజుల వార్మప్ మ్యాచ్ ఆడుతుంది. ఆగస్టు 15 నుంచి 19 వరకు గాలే వేదికగా జరగనుంది. ఆగస్టు 23 నుండి 27 వరకు రెండో టెస్టు కొలంబో వేదికగా జరగనుంది. మధ్యప్రదేశ్ జట్టు రంజీ ట్రోఫీ విజేతగా నిలవడంలో సారాంశ్ జైన్ అత్యంత కీలక పాత్ర పోషించాడు. కోచ్ చంద్రకాంత్ పండిత్ మార్గదర్శకత్వంలో రూపుదిద్దుకున్న పొడవైన ఆఫ్‌స్పిన్నర్, పక్కా ప్రణాళికలతో ప్రత్యర్థి బ్యాటర్లను మెయిడిన్ ఓవర్లు, కచ్చితమైన లైన్ అండ్ లెంగ్త్‌తో కట్టడి చేయడంలో దిట్ట. ఇటీవల ఇండియా 'ఎ' శ్రీలంక పర్యటనలో సారాంశ్ బౌలింగ్?లో ప్రతిభ కనబర్చాడు. శ్రీలంక 'ఎ' జట్టుతో జరిగిన రెండు మ్యాచ్‌లలో 6 వికెట్లు పడగొట్టి ప్రత్యర్థి బ్యాటింగ్ ఆర్డర్‌ను దెబ్బతీశాడు. బౌలింగ్‌లోనే కాకుండా, కింది వరుస బ్యాటింగ్‌లో అత్యంత కీలకమైన సమయంలో ఒత్తిడిని జయించి 70 పరుగులు (నాటౌట్) చేసి సత్తాచాటాడు. సారాంశ్ దేశవాళీ క్రికెట్‌లోనూ అద్భుతమైన రికార్డును కలిగి ఉన్నాడు. 54 ఫస్ట్‌క్లాస్ మ్యాచ్‌ల్లో 188 వికెట్లు పడగొట్టడంతో పాటు 2,223 పరుగులు చేశాడు. ఇందులో రెండు సెంచరీలు, 14 హాఫ్? సెంచరీలు ఉన్నాయి. దులీప్ ట్రోఫీలో రెండు మ్యాచ్‌ల్లోనే 16 వికెట్లు తీసి, 136 పరుగులు చేసి సెంట్రల్ జోన్ టైటిల్ గెలవడంలో కీలక పాత్ర పోషించాడు. అలాగే 2025-26 రంజీ ట్రోఫీ సీజన్‌లో

518 పరుగులు, 30 వికెట్లు సాధించి మరోసారి తన సత్తా చాటాడు. ఈ ప్రదర్శనలే అతడికి భారత టెస్టు జట్టులో చోటు కల్పించాయి. గతేడాది స్వదేశంలో దక్షిణాఫ్రికా చేతిలో 0-2తో సిరీస్ కోల్పోవడం, గుహవాటి టెస్టులో 408 పరుగుల భారీ తేడాతో ఓటమి పాలవడం భారత జట్టుకు ఎదురుదెబ్బగా నిలిచింది. ప్రస్తుతం డబ్ల్యూటీసీ పట్టికలో ఐదో స్థానంలో ఉన్న భారత్ ఈ సైకిల్‌లో ఇప్పటివరకు ఆడిన తొమ్మిది టెస్టుల్లో నాలుగింటిలో మాత్రమే విజయం సాధించింది. దీంతో శ్రీలంక సిరీస్ భారత జట్టుకు కీలకంగా మారింది. టీమ్‌ఇండియా జట్టు ఇదే శుబ్‌మన్ గిల్ (కెప్టెన్), కె.ఎల్. రాహుల్ (వైస్ కెప్టెన్), యశస్వి జైస్వాల్, రిషభ్ పంత్ (వికెట్ కీపర్), ధ్రువ్ జురెల్ (వికెట్ కీపర్), బి. సాయి సుదర్శన్, రవీంద్ర జడేజా, కుల్దీప్ యాదవ్, మానవ్ సుతార్, జస్‌ప్రీత్ బుమ్రా, మహమ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ, గుర్నూర్ బ్రార్, దేవ్‌దత్ పడిక్కల్, సారాంశ్ జైన్.

భారత అథ్లెట్లు అద్భుత ప్రదర్శన

- భారత్‌కు దక్కిన తొలి స్వర్ణ పతకం
- ఒకే రోజు ఆరు పతకాలు కైవశం

గ్లాస్గో కామన్వెల్త్ క్రీడల్లో భారత అథ్లెట్లు అద్భుత ప్రదర్శనతో పతకాల వేట కొనసాగిస్తున్నారు. ట్రాక్ అండ్ ఫీల్డ్, వెయిట్‌లిఫ్టింగ్, బాక్సింగ్ విభాగాల్లో భారత క్రీడాకారులు సత్తా చాటుతూ దేశానికి వరుస విజయాలు అందిస్తున్నారు. పారా అథ్లెటిక్స్‌లో షర్మిలా ధన్‌ఖడ్ చారిత్రక స్వర్ణ పతకం సాధించగా, హైజంప్‌లో సర్వేష్ కుషారే రజతంతో చరిత్ర సృష్టించాడు. వెయిట్‌లిఫ్టింగ్‌లో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన అజయ్ బాబు ఒక్క కిలో తేడాతో స్వర్ణం చేజార్చుకుని రజతంతో సరిపెట్టుకున్నాడు. పారా అథ్లెటిక్స్ మహిళల షాట్‌పుట్ ఎఫ్-57 విభాగంలో 40 ఏళ్ల షర్మిలా ధన్‌ఖడ్ అసాధారణ ప్రదర్శన కనబర్చింది. ఆమె 9.81 మీటర్ల దూరం షాట్‌పుట్ విసిరి ఈ సీజన్‌లో తన అత్యుత్తమ ప్రదర్శన నమోదు చేసింది. దీంతో కామన్వెల్త్ పారా అథ్లెటిక్స్ చరిత్రలో భారత్‌కు తొలి స్వర్ణ పతకాన్ని అందించిన అథ్లెట్‌గా నిలిచింది. షర్మిల విజయం భారత బృందంలో ఆనందాన్ని నింపింది. అదే విభాగంలో పోటీ పడిన మరో భారత అథ్లెట్ శిల్పా శైలకు నాటకీయ పరిణామాల మధ్య కాంస్య పతకం దక్కింది. శిల్పా 7.26 మీటర్ల దూరం విసిరి తన వ్యక్తిగత అత్యుత్తమ ప్రదర్శన నమోదు చేసినప్పటికీ తొలుత నాలుగో స్థానంలో నిలిచింది. అయితే మూడో స్థానంలో నిలిచిన నైజీరియా అథ్లెట్ యుచారియా ఇయాజీ త్రోపై భారత బృందం అభ్యంతరం వ్యక్తం చేసింది. అధికారులు వీడియో పరిశీలించిన తర్వాత ఆ త్రోను ఫౌల్‌గా ప్రకటించారు. దీంతో నాలుగో స్థానంలో ఉన్న శిల్పాకు కాంస్య పతకం వరించింది. పురుషుల హైజంప్‌లో భారత అథ్లెట్ సర్వేష్ కుషారే మరో అరుదైన ఘనత సాధించాడు. 2.25 మీటర్ల ఎత్తు దూకి రజత పతకం గెలుచుకున్న సర్వేష్, కామన్వెల్త్ క్రీడల్లో హైజంప్ విభాగంలో రజతం సాధించిన తొలి భారతీయుడిగా చరిత్ర సృష్టించాడు. జమైకాకు చెందిన రొమైన్ బెక్‌ఫోర్డ్ కూడా 2.25 మీటర్లు దూకినా, కౌంట్‌బ్యాక్ నిబంధన ప్రకారం స్వర్ణ పతకం అతడిని వరించింది. అయినప్పటికీ సర్వేశ్? ప్రదర్శన భారత అథ్లెటిక్స్‌కు మరో గర్వకారణంగా నిలిచింది. వెయిట్‌లిఫ్టింగ్‌లో తెలుగు కుర్రాడు వల్లూరి అజయ్ బాబు అద్భుత పోరాటంతో రజత పతకం గెలుచుకున్నాడు. పురుషుల 79 కిలోల విభాగంలో పోటీ పడిన 21 ఏళ్ల అజయ్ స్నాచ్‌లో 149 కిలోలు, క్లీన్ అండ్ జెర్క్‌లో 181 కిలోలు ఎత్తి మొత్తం 330 కిలోలతో రెండో స్థానంలో నిలిచాడు. మలేషియాకు చెందిన ఎర్రీ హిదాయత్ మొత్తం 331 కిలోలు ఎత్తి స్వర్ణ పతకం సాధించగా, అజయ్ ఒక్క కిలో తేడాతో పసిడి అవకాశాన్ని కోల్పోయాడు. అయినప్పటికీ అతడి ప్రదర్శనపై క్రీడా అభిమానులు ప్రశంసలు కురి పిస్తున్నారు. మహిళల వెయిట్‌లిఫ్టింగ్‌లో కూడా భారత అథ్లెట్లు సత్తా చాటారు. 53 కిలోల విభాగంలో జ్ఞానేశ్వరి యాదవ్ రజత పతకం సాధించింది. స్నాచ్‌లో 88 కిలోలు, క్లీన్ అండ్ జెర్క్‌లో 111 కిలోలు ఎత్తిన ఆమె మొత్తం 199 కిలోలతో రెండో స్థానంలో నిలిచింది. నైజీరియాకు చెందిన ఒనోమే ఒమోలోలా స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకుంది. మహిళల 58 కిలోల వెయిట్‌లిఫ్టింగ్ విభాగంలో వింద్యారాణి దేవి కాంస్య పతకం సాధించింది. మొత్తం 199 కిలోల బరువు ఎత్తి మూడో స్థానంలో నిలిచిన ఆమె భారత ఖాతాలో మరో పతకాన్ని చేర్చింది. ఈ విభాగంలో నైజీరియాకు చెందిన రఫియాత్ ఫోలాషాడే లావల్ 229 కిలోలతో స్వర్ణం సాధించగా, కెనడాకు చెందిన ఆన్ సోఫీ టాషెరో రజత పతకం దక్కించుకుంది. అటు బాక్సింగ్ రింగ్‌లోనూ భారత బాక్సర్లు విజయాల పరంపర కొనసాగిస్తున్నారు. సోమవారం జరిగిన వేర్వేరు బౌట్లలో సచిన్ సివాచ్, అంకుశ్, సాక్షి చౌదరి తమ ప్రత్యర్థులను ఓడించి క్వార్టర్ ఫైనల్స్‌కు అర్హత సాధించారు. ముగ్గురు బాక్సర్ల ప్రదర్శనతో భారత జట్టుకు మరో పతకాల ఆశలు పెరిగాయి.

మొత్తంగా కామన్వెల్త్ క్రీడల్లో భారత్ అన్ని విభాగాల్లో సమిష్టి ప్రదర్శన కనబరుస్తోంది. పారా అథ్లెటిక్స్‌లో చారిత్రక స్వర్ణం, అథ్లెటిక్స్‌లో రికార్డు రజతం, వెయిట్‌లిఫ్టింగ్‌లో వరుస పతకాలు, బాక్సింగ్‌లో విజయాలతో భారత బృందం ఉత్సాహంగా ముందుకు సాగుతోంది. ప్రస్తుతం భారత్ రెండు స్వర్ణాలు, ఐదు రజతాలు, మూడు కాంస్య పతకాలతో మొత్తం 10 పతకాలు సాధించి పతకాల పట్టికలో ఎనిమిదో స్థానంలో కొనసా గుతోంది. రానున్న రోజుల్లో మరిన్ని ఈవెంట్లు మిగిలి ఉండటంతో భారత పతకాల సంఖ్య మరింత పెరిగే అవకాశాలు కనిపిస్తు న్నాయి.

విండీస్ ఆల్‌రౌండర్ జస్టిన్ గ్రీవ్స్ సరికొత్త చరిత్ర

టెస్టు క్రికెట్ చరిత్రలో ఎన్నడూ చూడని ఒక అపూర్వ ఘట్టానికి ట్రినిడాడ్ మైదానం వేదికైంది. పాకిస్థాన్‌తో జరుగుతున్న మొదటి టెస్టు మ్యాచ్ మూడో రోజు ఆటలో వెస్టిండీస్ స్టార్ ఆల్‌రౌండర్ జస్టిన్ గ్రీవ్స్ సంచలన బౌలింగ్ ప్రదర్శనతో అదరగొట్టాడు. వరుసగా ఐదు ఓవర్లలో ఒక్క పరుగు కూడా ఇవ్వకుండా ఐదు వికెట్లు తీశాడు. దీంతో అంతర్జాతీయ టెస్టు క్రికెట్ 148 ఏళ్ల సుదీర్ఘ చరిత్రలో ఈ ఘనత సాధించిన ఏకైక బౌలర్‌గా గ్రీవ్స్ రికార్డులకెక్కాడు. బలమైన స్థితిలో ఉన్న పాకిస్థాన్ ఇన్నింగ్స్‌ను గ్రీవ్స్ తన అద్భుతమైన స్వింగ్ బౌలింగ్‌తో కకావికలం చేశాడు. కేవలం 27 పరుగులు మాత్రమే ఇచ్చి 5 వికెట్లు పడగొట్టడం ద్వారా తన కెరీర్ బెస్ట్ బౌలింగ్ గణాంకాలను నమోదు చేశాడు. గతంలో ఇంగ్లాండ్ దిగ్గజ పేసర్ స్టువర్ట్ బ్రాడ్ 2016లో జోహ్యాన్నెస్‌బర్గ్ వేదికగా దక్షిణాఫ్రికాపై వరుసగా 4 వికెట్ మెయిడెన్ ఓవర్లు వేసి నమోదు చేసిన ఆల్ టైమ్ రికార్డును గ్రీవ్స్ బద్దలు కొట్టాడు. గ్రీవ్స్ ధాటికి పాకిస్థాన్ 282 పరుగులకే కుప్పకూలింది. దీంతో విండీస్ జట్టుకు తొలి ఇన్నింగ్స్‌లో 29 పరుగుల స్వల్ప ఆధిక్యం లభించింది. ఈ అద్భుత రికార్డుతో జస్టిన్

గ్రీవ్స్.. ప్రపంచ క్రికెట్‌లో మరోసారి చర్చనీయాంశంగా మారాడు. 2025 డిసెంబర్‌లో న్యూజిలాండ్‌పై నాలుగో ఇన్నింగ్స్‌లో 202 పరుగులతో అజేయంగా నిలిచి, ప్రపంచ దృష్టిని ఆకర్షించిన అతడు, గతేడాది శ్రీలంకపై 180 పరుగులు చేసి బ్యాటర్‌గా తన సత్తా చాటాడు. ఇప్పుడు బౌలింగ్‌లోనూ ప్రపంచ రికార్డు సృష్టించి, వెస్టిండీస్‌లో కీలక ఆల్‌రౌండర్‌గా తన స్థానాన్ని స్థిరపరుచుకున్నాడు. గ్రీవ్స్ సంచలన బౌలింగ్ చేసినప్పటికీ, మ్యాచ్‌లో పాకిస్థాన్ విజయావకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన వెస్టిండీస్ మూడో రోజు ఆట ముగిసే సమయానికి 126 పరుగులకే 7 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ప్రస్తుతం విండీస్ ఓవరాల్‌గా 155 పరుగుల ఆధిక్యంలో ఉంది. ఒకవేళ విండీస్ టెయిలెండర్లు పట్టుదలతో బ్యాటింగ్ చేసి.. 250కి పైగా లక్ష్యాన్ని పాక్‌కు నిర్దేశిస్తే మ్యాచ్ ఆసక్తికరంగా మారనుంది. అపుడు ఇరు జట్లకూ సమాన విజయావకాశాలు ఉంటాయి.

అభిషేక్ బలహీనత ప్రత్యర్థులకు తెలిసిపోయింది

- అభిషేక్ శర్మపై కృష్ణమాచారి శ్రీకాంత్ వ్యాఖ్యలు

అభిషేక్ శర్మ .. ఐపీఎల్‌లో సన్ రైజర్స్ హైదరాబాద్ తరఫున మెరుపులు మెరిపించి, ఆపై భారత్ తరపున కూడా సత్తాచాటిన ఈ ప్లేయర్ ప్రస్తుతం ఫామ్‌లేమితో ఇబ్బంది పడుతున్నాడు. యూకే టూర్ సహా.. ఇటీవల జింబాబ్వే పర్యటనలోనూ అతడు ఆశించిన మేర రాణించలేకపోయాడు. దీంతో అతడిపై తీవ్రస్థాయిలో విమర్శలు వస్తున్నాయి. 2-3 మ్యాచ్‌లలో సరిగ్గా ఆడలేదనే కారణంతా టీ20 ప్రపంచకప్ 2026 హీరో సంజూ శాంసన్‌ను జట్టు నుంచి తప్పించినప్పుడు.. అభిషేక్‌కు ఎందుకు మినహాయింపు ఇస్తున్నారనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో ఇదే విషయంపై టీమిండియా మాజీ చీఫ్ సెలక్టర్ కృష్ణ మాచారి శ్రీకాంత్ స్పందించారు. అభిషేక్ విషయంలో కఠిన నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉందని క్రిస్ శ్రీకాంత్ వ్యాఖ్యానించారు. "టీ20 ప్రపంచ కప్ 2026 నుంచే ప్రత్యర్థులు అభిషేక్ శర్మ ఆట తీరును పసిగట్టేశారు. అతడి బలహీనతను గుర్తించి, ఎలా కట్టడి చేయాలో తెలుసుకున్నారు. పరుగులు చేయడంలో ఇబ్బంది పడుతున్న అభిషేక్ విషయంలో సెలక్టర్లు కఠినమైన నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని నాకు అనిపిస్తోంది. సంజూ శాంసన్‌కు మళ్లీ అవకాశం లభిస్తుందని భావిస్తున్నా" అని శ్రీకాంత్ పేర్కొన్నారు. ఇదే సమయంలో మయాంక్ యాదవ్‌పై ఆయన ప్రశంసలు కురిపించారు. "మయాంక్ యాదవ్ 3 మ్యాచ్‌లు ఆడటం బాగుంది. అతడి గురించి నాకు చాలా సంతోషంగా ఉంది. ఈ కుర్రాడు నిలకడగా రాణిస్తాడనే నమ్మకం ఉంది. అతనికి భారత క్రికెట్‌లో ఉజ్వల భవిష్యత్ ఉంది. అశోక్ శర్మ కూడా రాణిస్తున్నాడు. ప్రతిభావంతులైన యువ ఆటగాళ్లకు భారత టీమ్ మేనేజ్‌మెంట్ అండగా ఉండాలి" అని క్రిస్ శ్రీకాంత్ వివరించారు. కాగా ఇటీవల జింబాబ్వేతో ముగిసిన టీ20 సిరీస్‌లో అభిషేక్ దారుణ ప్రదర్శ చేశాడు. 3 ఇన్నింగ్స్‌ల్లో కలిపి కేవలం 11 రన్స్ మాత్రమే చేశాడు. ఈ మూడు మ్యాచ్‌లల్లో బ్లెస్సింగ్ ముజరబాని బౌలింగ్‌లోనే అతడు ఔట్ అయ్యాడు. అంతకుముందు ఐర్లాండ్, ఇంగ్లాండ్‌లతో జరిగిన సిరీస్‌ల్లో అభిషేక్ పెద్దగా ప్రభావం చూపలేకపోయాడు. మొత్తంగా అతడు గత 10 ఇన్నింగ్స్‌ల్లో 191 పరుగులు మాత్రమే చేశాడు.

తెలుగు తేజం సిల్వర్ షో

వెయిట్‌లిఫ్టింగ్‌లో అజయ బాబుకు రజతం

గ్లాస్గో 2026 కామన్‌వెల్త్ క్రీడలు

గ్లాస్గో (స్కాట్లాండ్): గ్లాస్గో కామన్‌వెల్త్ క్రీడల్లో తెలుగు వెలుగు. తెలుగు తేజం, విజయనగరం జిల్లాకు చెందిన వల్లూరి అజయ బాబు వెయిట్‌లిఫ్టింగ్‌లో రజత పతకం సాధించాడు. సోమవారం అర్ధరాత్రి దాటాక జరిగిన పురుషుల 79 కేజీల వెయిట్‌లిఫ్టింగ్‌లో వల్లూరి అజయ బాబు పతక ప్రదర్శన కనబరిచాడు.

స్నాచ్‌లో 149 కేజీలు, క్లీన్ అండ్ జెర్క్‌లో 181 కేజీలు ఎత్తిన అజయ బాబు.. ఓవరాల్‌గా 330 కేజీలు ఎత్తిపడేశాడు. 331 కేజీలతో మలేషియా వెయిట్‌లిఫ్టర్ మహ్మద్ హిదయత్ పసిడి పతకం సాధించాడు. స్నాచ్‌లో 149 కేజీలతో అజయ బాబు ముందంజలో నిలువగా.. 147 కేజీలతో హిదయత్ తర్వాతి స్థానంలో ఉన్నాడు. కానీ క్లీన్ అండ్ జెర్క్‌లో

హిదయత్ 184 కేజీలు అవలీలగా ఎత్తాడు. దీంతో స్నాచ్‌లో లోటును అధిగమించి అజయ బాబును వెనక్కి నెట్టాడు. ఇంగ్లాండ్ వెయిట్‌లిఫ్టర్ క్రిస్ ముర్రే 325 కేజీలతో కాంస్య పతకం సొంతం చేసుకున్నాడు. ?ఇక పురుషుల హై జంప్‌లో సర్వేశ్ అనిల్ కుశారె సైతం రజత పతకం సాధించాడు. ఫైనల్లో 2.25 మీటర్ల జంప్‌తో సర్వేశ్ రెండో స్థానంలో నిలిచాడు. జమైకా అథ్లెట్ 2.25 మీటర్లతో పసిడి పతకం సాధించాడు. సర్వేశ్, జమైకా అథ్లెట్ సమవుజ్జీలుగా నిలిచినా.. తక్కువ ఫెయిల్యూర్స్ (కౌంట్‌బ్యాక్ రూల్) ప్రాతిపదికన జమైకా అథ్లెట్‌కు పసిడి పతకం అందించారు.

బుధవారం ,
జూలై 29, 2026

మన సమగ్ర ప్రజావాణి తెలుగు డైలీ

సీనియర్ సినీ నటి పావలా శ్యామల కన్నుమూత

ప్రముఖ సినీ నటి, క్యారెక్టర్ ఆర్టిస్ట్ పావలా శ్యామల కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె, హైదరాబాద్‌లోని ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. అర్ధరాత్రి దాటాక తీవ్రమైన గుండెపోటు రావడంతో మరణించినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ప్రస్తుతం ఆమె భౌతికకాయాన్ని ఉస్మానియా ఆసుపత్రి మార్చురీలో భద్రపరిచారు. దాదాపు నాలుగు దశాబ్దాల పాటు సాగిన తన సినీ ప్రయాణంలో పావలా శ్యామల 250కి పైగా చిత్రాలలో నటించారు. 1985లో వచ్చిన 'బాబాయ్ అబ్బాయ్' చిత్రంతో వెండితెరకు పరిచయమైనప్పటికీ, కె. విశ్వనాథ్ దర్శకత్వంలోని 'స్వర్ణకమలం' సినిమాతో ఆమెకు మంచి గుర్తింపు లభించింది. ఆ తర్వాత 'ఖడ్గం', 'ఆంధ్రావాలా', 'అతడు', 'గోలీమార్' వంటి అనేక విజయవంతమైన చిత్రాల్లో తనదైన సహజ నటనతో, కామెడీ టైమింగ్‌తో ప్రేక్షకులను అలరించారు.

ఏపీలోని గుంటూరు జిల్లా అమరావతిలో 1951లో జన్మించిన శ్యామల అసలు పేరు నేతి శ్యామల. నటనపై ఆసక్తితో తొలుత రంగస్థల నటిగా, రేడియో ఆర్టిస్ట్‌గా ప్రస్థానం ప్రారంభించారు. ఆమె నటించిన 'పావలా' అనే నాటకం విశేష ప్రజాదరణ పొందడంతో అదే ఆమె ఇంటిపేరుగా స్థిరపడిపోయింది. తన అమాయకత్వంతో కూడిన నటనతో తెలుగు ప్రేక్షకుల్లో చెరగని ముద్ర వేశారు. ఆమె మరణవార్తతో తెలుగు సినీ పరిశ్రమలో

రామ్ చరణ్ కి సర్జరీ సక్సెస్..

వైద్య బృందంతో ఆకట్టుకుంటున్న స్పెషల్ ఫోటో!

ప్రముఖ డైరెక్టర్ బుచ్చిబాబు సనా దర్శకత్వంలో రామ్ చరణ్ ఇటీవల నటించిన రూరల్ స్పోర్ట్స్ బ్యాక్ డ్రాప్ మూవీ పెద్ది. బాలీవుడ్ బ్యూటీ జాన్వి కపూర్ హీరోయిన్ గా నటించింది. జూన్ 4న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సినిమా రూ.400 కోట్ల క్లబ్లో చేరి సంచలన విజయం అందుకున్న విషయం తెలిసిందే. అయితే ఈ సినిమా షూటింగ్ సమయంలో ఆయన చేతి మణికట్టు వద్ద గాయమైంది. అయితే ఆ గాయం కారణంగా సినిమా షూటింగ్ నిలిపివేయకుండా ప్రమోషన్స్ లో కూడా పాల్గొని సినిమా పట్ల తనకున్న నిబద్ధతను నిరూపించుకున్నారు. ప్రస్తుతం విరామం దొరకడంతో తన భార్య ఉపాసన , తల్లిదండ్రులు మెగాస్టార్ చిరంజీవి, సురేఖ కొణిదెలతో కలిసి కోయంబత్తూర్ కి బయలుదేరిన రామ్ చరణ్ గంగా హాస్పిటల్ లో ప్రముఖ వైద్య బృందం సమక్షంలో సర్జరీ చేయించుకున్నారు. కొత్తసినిమాలు ఈ మేరకు సర్జరీ విజయవంతం అయింది. ఈ విషయాన్ని పెద్ది మూవీ మేకర్స్ అధికారికంగా దిగ్గజ వైద్య నిపుణులతో రామ్ చరణ్ కలిసి దిగిన ఫోటోని ప్రత్యేకంగా పంచుకుంటూ సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు. "పెద్ది సినిమా షూటింగ్ సమయంలో రాంచరణ్ గాయపడినప్పటికీ నొప్పిని భరిస్తూ కీలకమైన సన్నివేశాల షూటింగ్ ను పూర్తి చేశారు. ఆయన వృత్తిపట్ల చూపిన అంకితభావం ఎంతో స్ఫూర్తిదాయకం" అని వృద్ధి సినిమాస్ కూడా పేర్కొంది. త్వరగా కోలుకొని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని చిత్ర బృందం ఆకాంక్షించింది. ఈ మేరకు పంచుకున్న ఫోటోలో రామ్ చరణ్ తో పాటు చేతి మణికట్టు వైద్య నిపుణులు అందరి దృష్టిని ఆకట్టుకుంటున్నారు. ప్రముఖ ఆర్తోపెడిక్ సర్జన్ డాక్టర్ ఎస్ రాజశేఖరన్, అంతర్జాతీయంగా పేరుపొందిన యూఎస్ మియామీకి చెందిన మణికట్టు స్పెషలిస్ట్ డాక్టర్ అలెంజాడ్రో బాడియా, డాక్టర్ ప్రవీణ్ భరద్వాజ్ లు.. సర్జరీ అనంతరం బెడ్ పై ఉన్న రామ్ చరణ్ తో కలిసి దిగిన ఫోటో ఇప్పుడు అందరి దృష్టిని ఆకట్టుకుంటుంది. నిపుణుల సమక్షంలో ఆయనకు సర్జరీ దిగ్విజయంగా పూర్తయిన సందర్భంగా అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తూ.. వైద్యులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. ఇటు రాంచరణ్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిసున్నారు.

స్టన్నింగ్ మేకోవర్ : అగ్గి రాజేసిన రాశీ ఖన్నా లేటెస్ట్ ఫోటోషూట్

టాలీవుడ్, బాలీవుడ్‌లలో తనదైన నటన – గ్లామర్‌తో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న కథానాయిక రాశీ ఖన్నా. సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్‌గా ఉండే ఈ అందాల భామ... తన లేటెస్ట్ ఫోటోషూట్‌లతో అభిమానులను అలరిస్తుంటుంది. తాజాగా రాశీ తన ఇన్‌స్టాగ్రామ్ లో షేర్ చేసిన బ్లాక్ అండ్ బోల్డ్ లుక్ ఫోటోలు ప్రస్తుతం ఇంటర్నెట్‌ను షేక్ చేస్తున్నాయి. నలుపు రంగు దుస్తుల్లో రాశీ ఖన్నా ఒలికించిన సొగసులు అభిమానులను, నెటిజన్లను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. ఈ ప్రత్యేకమైన ఫోటోషూట్ కోసం ఈ దిల్లీ బ్యూటీ ధరించిన అవుట్‌ఫిట్... మేకప్ తన అందాన్ని మరింత రెట్టింపు చేశాయి. ఫర్ యువర్ రిఫరెన్స్! అనే క్యాప్షన్‌తో పాటు తన స్టైలిస్ట్ శీఫా జె గిలానీ, మేకప్, హెయిర్ అండ్ ఫోటోగ్రఫీ టీమ్‌కి కృతజ్ఞతలు తెలుపుతూ –టేక్స్ ఏ విలేజ్–అని పోస్ట్ చేశారు. బ్లాక్ డ్రెస్‌లో రాజసం ఉట్టిపడేలా రాశీ ఇచ్చిన ఫోజులు, స్టైలింగ్ న భూతో నభవిష్యతి అన్నట్లుగా ఉన్నాయని అభిమానులు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. ఈ ఫోటోలు పోస్ట్ చేసిన కొద్ది నిమిషాల్లోనే సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. అందాల రాశీఖన్నా అభిమానులు, నెటిజన్లు వేల సంఖ్యలో లైకులు, కామెంట్లతో రీ–పోస్ట్‌లు చేస్తున్నారు. –నలుపు రంగు ఇంత అందంగా ఎప్పుడూ లేదు–, –బాలీవుడ్, టాలీవుడ్‌లలో ఒక కొత్త సంచలనం–,–10 అవుట్ ఆఫ్ 10– అంటూ నెటిజన్లు కామెంట్ల సెక్షన్‌లో హార్ట్, ఫైర్ ఎమోజీలతో రాశీ గ్లామర్‌ను ఆకాశానికెత్తేస్తున్నారు. గత కొన్ని రోజులుగా విభిన్నమైన పాత్రలను ఎంచుకుంటూ తన యాక్టింగ్ స్కిల్స్‌తో మెప్పిస్తున్న రాశీ ఖన్నా, ఇలాంటి ఫ్యాషన్ షూట్స్‌తో తన గ్లామర్ కోణాన్ని కూడా ఆవిష్కరిస్తోంది. ట్రెండ్‌కు తగ్గట్లుగా పర్ఫెక్ట్ ఫ్యాషన్ సెన్స్‌తో కనిపిస్తూ కుర్రకారు హృదయాలను కొల్లగొడుతోంది. ముఖ్యంగా యువతలోఈ బ్యూటీకి ఉన్న క్రేజ్ ఈ ఫోటోలకు వస్తున్న రెస్పాన్స్ చూస్తే స్పష్టంగా అర్థమవుతోంది.

'అబ్జెక్షన్ మై లార్డ్'ను చిరంజీవి మెచ్చుకున్నారు... చాలా హ్యాపీ!: శ్రీకాంత్

"మా 'అబ్జెక్షన్ మై లార్డ్' సిరీస్‌ను చూసి మెగాస్టార్ చిరంజీవిగారు చాలా బాగుందని మెచ్చుకోవడం ఎంతో సంతోషాన్ని ఇచ్చింది" అని ప్రముఖ నటుడు శ్రీకాంత్ అన్నారు. జీ5 ఓటీటీ వేదికగా రానున్న ఈ ఒరిజినల్ సిరీస్ ప్రివ్యూ ఈవెంట్‌లో ఆయన మాట్లాడుతూ ఈ విషయాన్ని పంచుకున్నారు. శ్రీకాంత్, అనన్య శర్మ, ముఖేష్ రిషి, స్నేహాల్, సమీర్ ప్రధాన పాత్రలలో నటించిన ఈ సిరీస్‌కు 'నోటరీ పరశురాం' అనేది ట్యాగ్‌లైన్. 7 ఎపిసోడ్ల ఎమోషనల్ కోర్ట్ రూమ్ డ్రామాగా రూపొందిన ఈ సిరీస్ జూలై 31 నుంచి జీ5లో స్ట్రీమింగ్ కానుంది. డ్రీమ్ హౌస్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రాజ్‌కుమార్ ఆకెళ్ల నిర్మించగా, సంతోష్ అయ్యప్పన్ దర్శకత్వం వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ, "జీ5తో నాకు మంచి అనుబంధం ఉంది. వారితో ఇది నా మూడో వెబ్ సిరీస్. సినిమాల కన్నా సిరీస్‌లకు ఎక్కువ కష్టపడాలి, కానీ చాలా ఎంజాయ్ చేస్తూ పనిచేశాను. ఇందులో నాకు మంచి పాత్ర దొరికింది. దర్శకుడు సంతోష్ చాలా క్లారిటీతో ఈ సిరీస్‌ను అద్భుతంగా తీర్చిదిద్దారు. నిర్మాత రాజ్ కుమార్ ఎక్కడా రాజీ పడకుండా సపోర్ట్ చేశారు. సిరీస్ అవుట్‌పుట్ చూశాక మేమంతా ఫిదా అయ్యాం. ముఖేష్ రిషి గారు కేవలం నటుడే కాదు, స్వచ్ఛమైన మనసున్న వ్యక్తి. ఈ సిరీస్ కోసం అందరూ ఎంతో కష్టపడ్డారు. చిరంజీవి గారు కూడా చూసి బాగుందని చెప్పడంతో మా కష్టానికి తగ్గ ప్రతిఫలం దక్కినట్లయింది" అని తన ఆనందాన్ని వ్యక్తం చేశారు.నటుడు ముఖేష్ రిషి మాట్లాడుతూ, "ఈ సిరీస్ కోసం శ్రీకాంత్ గారు రోజుకు 18 గంటలు పనిచేశారు. ఆయన డెడికేషన్ అమోఘం. జూలై 31న కుటుంబంతో కలిసి ఈ సిరీస్‌ను చూడండి" అని కోరారు. మరో నటుడు సమీర్ మాట్లాడుతూ, "ఇది వెబ్ సిరీస్ కాదు, ఒక వెబ్ ఫిలిం. శ్రీకాంత్ లాంటి ప్రొడ్యూసర్స్ హీరో లేకపోతే ఇది పూర్తయ్యేది కాదు. ఆయన ఒక డైరెక్టర్స్ యాక్టర్. జూలై 31న ప్రేక్షకులు ఒక విజువల్ ఫీస్ట్ చూడబోతున్నారు" అని అన్నారు.దర్శకుడు సంతోష్ అయ్యప్పన్ మాట్లాడుతూ, "ఈ సిరీస్ షూటింగ్‌ను కేవలం 19 రోజుల్లో పూర్తి చేశాం. శ్రీకాంత్ గారు, ముఖేష్ రిషి గారు, ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల సహకారం వల్లే ఇది సాధ్యమైంది. నిర్మాత రాజ్ కుమార్, జీ5 టీమ్ ఇచ్చిన స్వేచ్ఛతోనే ఇంత వేగంగా, నాణ్యంగా సిరీస్‌ను పూర్తి చేయగలిగాం" అని తెలిపారు.

ఓటీటీలోకి వస్తున్న సత్యదేవ్ 'రావు బహదూర్'..

టాలీవుడ్ హీరో సత్యదేవ్ ప్రధాన పాత్రలో, ప్రశాంత్ కుమార్ డి దర్శకత్వంలో తెరకెక్కిన పీరియడ్ సోషల్ డ్రామా 'రావు బహదూర్' డిజిటల్ విడుదల తేదీ ఖరారైంది. సినీ అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్న ఈ చిత్రం ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ నెట్‌ఫ్లిక్స్‌లో జులై 31 నుంచి ప్రపంచవ్యాప్తంగా అందుబాటులోకి రానుంది. తెలుగు, తమిళ్, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో స్ట్రీమింగ్ కాబోతోంది. సూపర్ స్టార్ మహేశ్ బాబుకు చెందిన జీఎంబీ ఎంటర్‌టైన్‌మెంట్స్ సమర్పణలో ఈ చిత్రం తెరకెక్కింది.

థియేటర్లలో విడుదలైన సమయంలో ఈ సినిమా వైవిధ్యమైన కథాంశం, సత్యదేవ్ బలమైన నటన, సాంకేతిక ప్రమాణాలతో ప్రేక్షకులు, విమర్శకుల నుంచి మంచి స్పందనను సొంతం చేసుకుంది. సత్యదేవ్ ప్రదర్శించిన నటన, దర్శకుడు మలిచిన ఉత్కంఠభరితమైన కథనం ఈ చిత్రానికి ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. ఇప్పుడు నెట్‌ఫ్లిక్స్ ద్వారా ఓటీటీలోకి వస్తుండటంతో ఈ సినిమా మరింత ఎక్కువ మంది ప్రేక్షకులకు చేరువ కోబోతోంది.

'ఆదర్శ కుటుంబం'లో నివేదా పేతురాజ్.. స్పెషల్ గ్లింప్స్‌తో సర్‌ప్రైజ్ ఇచ్చిన మేకర్స్

విక్టరీ వెంకటేష్, దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న 'ఆదర్శ కుటుంబం' సినిమాపై అంచనాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. తాజాగా ఈ చిత్రంలో హీరోయిన్ నివేదా పేతురాజ్ కూడా కీలక పాత్రలో నటిస్తున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ విషయాన్ని వెల్లడిస్తూ విడుదల చేసిన ప్రత్యేక గ్లింప్స్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరలవుతోంది.

మొదట నివేదా పేతురాజ్ ఈ సినిమాలో స్పెషల్ సాంగ్‌లో కనిపిస్తారనే ప్రచారం జరిగింది. అయితే ఆ వార్తలకు చెక్ పెడుతూ మేకర్స్ విడుదల చేసిన గ్లింప్స్‌లో ఆమె కీలక పాత్ర పోషిస్తున్నట్లు స్పష్టం చేశారు. వీడియోలో వెంకటేశ్ సరదా డైలాగ్‌లతో ఆకట్టుకోగా, నివేదా చిరునవ్వుతో ఎంట్రీ ఇచ్చి ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించారు.గ్లింప్స్‌లో వెంకటేశ్ ఇంటి నుంచి కోపంగా బయటకు వచ్చి, నేటి మహిళలపై సరదాగా వ్యాఖ్యలు చేస్తారు. అదే సమయంలో ఎదురుగా నివేదా పేతురాజ్ నవ్వుతూ కనిపించడంతో, "ఆడది అంటే ఇలా నవ్వాలి" అంటూ తన భార్య గురించి వెంకటేశ్ చెప్పే కామెడీ డైలాగ్ నవ్వులు పూయిస్తుంది. చివర్లో కమెడియన్ సత్య వచ్చి "ఊరుకో నాయనా.. ఇది మన ఆదర్శ కుటుంబం" అని చెప్పడంతో వీడియో ముగుస్తుంది. ఈ చిత్రంలో శ్రీనిధి స్వర్ణ కీలక పాత్రలో నటిస్తున్నారు. గ్లింప్స్‌ను బట్టి చూస్తే నివేదా పేతురాజ్ పాత్రకు కూడా కథలో ప్రత్యేక ప్రాధాన్యం ఉన్నట్లు తెలుస్తోంది. వెంకటేశ్ కెరీర్‌లో ఇది 77వ చిత్రం కాగా, నారా రోహిత్ మరో ముఖ్యమైన పాత్రలో నటిస్తున్నారు. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి తమన్ సంగీతం అందిస్తున్నారు. అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా సినిమాను ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నారు.

అభిమానులతో ప్రత్యేకంగా సమావేశమైన అల్లు అర్జున్.. ఫ్యాన్స్ కు కీలక సూచన!

నెట్టింట సాగే దుష్ప్రచారాలకు దూరంగా ఉండాలని అభిమానులకు బన్నీ హితవు

పాన్ ఇండియా ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హైదరాబాద్‌లో తన అభిమానులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. యూసుఫ్‌గూడలోని శౌర్య భవన్‌లో 'అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్'ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం అత్యంత ఉత్సాహభరితంగా కొనసాగింది. రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన సుమారు 600 మందికి పైగా అభిమానులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడిన బన్నీ... సోషల్ మీడియాలో వ్యక్తమయ్యే అనవసరపు ట్రోల్స్, నెగెటివిటీపై పరోక్షంగా స్పందించారు. నెట్టింట సాగే దుష్ప్రచారాలను, వివాదాలను అస్సలు పట్టించుకోవద్దని అభిమానులకు హితవు పలికారు. సానుకూల ధోరణితో ముందుకెళుతూ, తమ సమయాన్ని, శక్తిని మంచి కార్యాలకే వినియోగించాలని పిలుపునిచ్చారు.అభిమానులు చూపుతున్న అమితమైన ఆప్యాయతకు బన్నీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం వారితో కలిసి గ్రూప్ ఫొటోలు దిగుతూ ఎంతో ఉత్సాహంగా గడిపారు. నెగెటివిటీకి దూరంగా ఉండాలని అల్లు అర్జున్ ఇచ్చిన సందేశానికి సోషల్ మీడియాలోనూ ప్రశంసలు దక్కుతున్నాయి. ఈ సమావేశంతో అభిమానులకు, ఐకాన్ స్టార్‌కు మధ్య ఉన్న అనుబంధం మరింత బలపడింది.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com